RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 329, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 04 - మార్చి - 2026, వెల రూ.5/-

# రాజ్యసభ అభ్యర్థులపై ఉత్కంఠ..

**బుధవారం ఢిల్లీకి సీఎం రేవంత్**

- తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులపై నేడు స్పష్టత
- ప్రతిపాదనలతో ఢిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్, మహేష్ గౌడ్
- ఢిల్లీ రావాలని సీఎంకు రాహుల్ గాంధీ సూచన
- ఒక స్థానంలో సింఘ్వీ పేరు దాదాపు ఖరారైనట్లు ప్రచారం
- రెండో సీటు ఎవరికి దక్కుతుందనే దానిపై కొనసాగుతున్న ఉత్కంఠ



హైదరాబాద్: తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎవరిని పంపాలనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. అభ్యర్థులను ఖరారు చేసేందుకు మిగతా..2లో



## లిక్కర్ కేసులో ఊరట.. కాలినడకన తిరుమల శ్రీవారి దర్శనానికి కవిత

- 5న అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన కొండపైకి
- 6న తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కుల చెల్లింపు
- తిరుమల పర్యటన తర్వాత రాజకీయ భవిష్యత్‌పై ప్రకటన చేసే అవకాశం
- రెండు నెలల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేస్తానని ఇప్పటికే ప్రకటన




- ఖమేనీ మృతికి అధికారికంగా సంతాపం తెలపని భారత ప్రభుత్వం
- గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్‌తో సంబంధాలే కారణమన్న విశ్లేషకులు
- కేంద్రం తీరుపై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల విమర్శలు

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన మిగతా..2లో

## కేంద్రం మౌనం తటస్థత కాదు.. బాధ్యతారాహిత్యం



ఢిల్లీ: ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యపై కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రంగా విమర్శించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ మౌనంగా ఉండటం తటస్థత అనిపించుకోదని, అది నైతిక బాధ్యత నుంచి మిగతా..2లో

## 3 కోట్ల సబ్‌స్క్రైబర్లతో ప్రపంచ రికార్డు

**యూట్యూబ్‌లోనూ ప్రధాని మోదీ హవా..**




**ప్రపంచ నేతల్లో అత్యధిక యూట్యూబ్ సబ్‌స్క్రైబర్లు కలిగిన వ్యక్తిగా రికార్డు**

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకున్నారు. వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్‌లో ఆయన చానెల్ 3 కోట్ల (30 మిలియన్ల) సబ్‌స్క్రైబర్ల మైలురాయిని మిగతా..2లో

## హిందూ శరణార్థులెవరూ పౌరసత్వాన్ని కోల్పోరు

- రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే 45 రోజుల్లో ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేస్తాం
- బీజేపీ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది
- ఒక్క హిందూ శరణార్థి కూడా పౌరసత్వాన్ని కోల్పోకుండా చేస్తాం'
- 'పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ చొరబాటుదారులను లేకుండా చేస్తాం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బంపరాఫర్ ప్రకటించారు. రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే 45 రోజుల్లో ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేస్తామని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో దక్షిణ 24 పరగణాల జిల్లాలోరి మిగతా..2లో

## తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి



- ★ బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది
- ★ తెలంగాణకు రూ.10,000 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను కేంద్రం అందించింది

ఢిల్లీ: తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి లేఖ రాశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బడ్జెట్ సమావేశాల కంటే ముందే పూర్తిస్థాయి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత 12 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 12 లక్షల కోట్ల నిధులు కేటాయించిందని వెల్లడించిన కిషన్‌రెడ్డి.. రాష్ట్రంలో జీతాలు, రైతు భరోసా, సంక్షేమ పథకాల అమలు.. ఇలా ఏ పని చేయాలన్నా మిగతా..2లో

## రియాద్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ల దాడి.. దద్దరిల్లిన సౌదీ

- సౌదీ రాజధాని రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై దాడి
- రెండు డ్రోన్లతో దాడి జరిగినట్లు ధ్రువీకరించిన సౌదీ ప్రభుత్వం
- దాడిలో స్వల్ప అగ్నిప్రమాదం, భవనానికి పాక్షిక నష్టం
- సౌదీలోని తమ పౌరులకు అమెరికా 'షెల్టర్ ఇన్ ప్లేస్' హెచ్చరిక జారీ



ఢిల్లీ: సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో తీవ్ర కలకలం రేగింది. ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయంపై రెండు డ్రోన్లతో దాడి జరిగింది. ఈ దాడిని సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. సౌదీ రక్షణ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం రెండు డ్రోన్ల మిగతా..2లో

## భారత్ లో పెట్రోల్, డీజిల్ ఆంక్షలు తప్పవా..?

- హార్మూజ్ జలసంధి మూసివేత.. నిలిచిన చమురు నౌకలు




ఢిల్లీ: పశ్చిమాసియాను కమ్ముకున్న యుద్ధ మేఘాలు సామాన్య భారతీయుడి జేబుపై, వంటింటిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు దాదాపుగా స్తంభించిపోవడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా రోజుకు 19.8 మిలియన్ బారెళ్ల చమురు ఈ మార్గం ద్వారా రవాణా కావాల్సి ఉండగా ఈ నెల 1 నాటికి అది ఏకంగా మిగతా..2లో



## మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్ దంపతులు

- స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన లోకేశ్
- శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక ఆశీస్సులు పొందిన మంత్రి దంపతులు
- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు, స్థానిక నాయకులు

2లో




మంగళగిరి: రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామని చెప్పారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం ఏపీ ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టును చేపట్టింది. మంగళగిరిలో ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా పవన్ మాట్లాడారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగని తెలిపారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు.



### సీఎం చంద్రబాబును కలిసిన పవన్

సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. 'హనుమాన్' కార్యక్రమం ముగియగానే నేరుగా సీఎం ఇంటికి ఆయన వెళ్లారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీశాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై చర్చ జరిగింది. అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'హనుమాన్' ప్రాజెక్ట్ వివరాలను సీఎంకు పవన్ వివరించారు

## కృత్రిమ మేధ వినియోగించి.. పాలనలో సమర్థత పెంచాలి



2లో

- ఉన్నతాధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి

## నేపాల్ ఎన్నికల ఎఫెక్ట్..
# భారత్ సరిహద్దు 72 గంటల పాటు మూసివేత

ఢిల్లీ: నేపాల్‌లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా భారత్-నేపాల్ సరిహద్దును 72 గంటల పాటు మూసివేశారు. సోమవారం అర్ధరాత్రి నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయని, గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని నేపాల్ అధికారులు వెల్లడించారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ శక్తులు దేశంలోకి ప్రవేశించకుండా నిరోధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత్ లేదా నేపాల్‌లో ఎన్నికలు జరిగినప్పుడు సరిహద్దు పాయింట్లను మూసివేయడం ఇరు దేశాల మధ్య ఒక సంప్రదాయంగా వస్తోంది. ఈసారి కూడా 'ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ ప్లాన్ 2025'లో భాగంగా సరిహద్దును మూసివేయాలని నిర్ణయించినట్లు నేపాల్ సాయుధ పోలీసు దళం (ఏపీఎఫ్) అధికార ప్రతినిధి, డీఐజీ విష్ణు ప్రసాద్ భట్ట తెలిపారు. నిత్యావసర వస్తువుల రవాణా, సరిహద్దు ప్రాంతాల్లో చిక్కుకున్న విదేశీయులకు మాత్రం మినహాయింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నేపాల్ పార్లమెంటులోని 275 స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం 'జెన్ జడ్' ఉద్యమం కారణంగా కూలిపోయింది. అనంతరం ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో సుశీల కార్కి నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో విదేశీ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలపై కూడా నిషేధం విధించారు. అనుమానిత వ్యక్తులు, గ్రూపులు దేశంలోకి చొరబడకుండా నిరోధించేందుకు భారత సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)తో కలిసి సమన్వయం చేసుకుంటున్నామని డీఐజీ విష్ణు ప్రసాద్ భట్ట వివరించారు. 'జెన్ జడ్' ఉద్యమ సమయంలో లూటీకి గురైన ఆయుధాలు ఇంకా లభ్యం కాకపోవడంతో మరింత అప్రమత్తంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

## చేతులెత్తేసిన ట్రంప్ ప్రభుత్వం...
# ఇజ్రాయెల్ లోని అమెరికన్లకు షాక్..!

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో, జెరూసలేంలోని అమెరికా రాయబార కార్యాలయం కీలక ఆదేశాలు జారీ చేసింది. అమెరికా ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తదుపరి నోటీసు ఇచ్చే వరకు తమ నివాసాల్లోనే లేదా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించింది. "ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికన్లను ఇజ్రాయెల్ నుంచి ఖాళీ చేయించే స్థితిలో లేదా నేరుగా వారికి సహాయం చేసే స్థితిలో రాయబార కార్యాలయం లేదు" అని జెరూసలేంలోని అమెరికా ఎంబసీ ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసిన భద్రతా హెచ్చరికలో స్పష్టం చేసింది.

తరలింపు ప్రక్రియ ఇలా..

ఇజ్రాయెల్ పర్యాటక మంత్రిత్వ శాఖ నిన్నటి నుండి 'తాబా' సరిహద్దు దాటడానికి షటిల్ సర్వీసులను నడపడం ప్రారంభించిందని ఎంబసీ తెలిపింది. ఈ షటిల్ సర్వీసులో ప్రయాణించాలనుకునే పౌరులు పర్యాటక మంత్రిత్వ శాఖ యొక్క ఎవాక్యుయేషన్ ఫామ్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించింది. ఈజిప్టుకు వెళ్లే తాబా భూ సరిహద్దు ప్రస్తుతం అందుబాటులో ఉందని, ఇది రోజుకు 24 గంటలు పనిచేస్తుందని పేర్కొంది.

ఎంబసీ కీలక సూచన..

"పర్యాటక మంత్రిత్వ శాఖ నడుపుతున్న ఈ షటిల్ సర్వీసుల విషయంలో అమెరికా రాయబార కార్యాలయం ఎటువంటి సిఫార్సు చేయడం లేదు. ఒకవేళ మీరు ఈ మార్గం ద్వారా వెళ్లాలని నిర్ణయించుకుంటే, మీ భద్రతకు అమెరికా ప్రభుత్వం ఎటువంటి గ్యారెంటీ ఇవ్వదు. ఇజ్రాయెల్ వదిలి వెళ్లాలనుకునే వారికి కేవలం సమాచార సేకరణ కోసం మాత్రమే ఈ వివరాలు అందిస్తున్నాము" అని ఎంబసీ స్పష్టం చేసింది. అలాగే, జోర్డాన్ వెళ్లాలనుకునే వారు ఎయిలాట్ వరకు షటిల్‌లో వెళ్లి, అక్కడి నుండి స్వతంత్రంగా 'యిత్జాక్ రాబిన్' సరిహద్దుకు చేరుకోవచ్చని అమెరికా రాయబార కార్యాలయం వివరించింది.

## మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు చాలా కృషి

అమరావతి: 'మహిళలను అందరూ గౌరవించాలి. ఈ సంస్కృతి మన ఇళ్ల నుంచే ప్రారంభం కావాలి. ప్రస్తుత సమాజంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. స్త్రీల భద్రత, రక్షణపైనే సమాజ భద్రత ఆధారపడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో స్త్రీలపై నేరాలు 4.4 శాతం తగ్గాయి. మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు చాలా కృషి చేస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే.. వాటిని నేర్పుగా పరిష్కరించుకునే సామర్థ్యాలను ఆడపిల్లలకు తల్లిదండ్రులు అలవర్చాలి. అదే వారికి ఇచ్చే పెద్ద ఆస్తి' అని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. 'రాష్ట్రంలో పోక్సో, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులు జైలు నుంచి బయటకు వచ్చినా వారిపై నిఘా కొనసాగుతుంది. తిరిగి వచ్చిన తర్వాత బాధితులను బెదిరిస్తే సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరుస్తాం' అని అనిత హెచ్చరించారు. మహిళా సాధికారత, భద్రత విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ పోలీసుకు సంబంధించిన మహిళా, శిశు భద్రతా విభాగం లోగోను, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలో 'డ్రగ్స్‌పై దండయాత్ర' కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించిన మహిళా పోలీసులు కడలి రేవతి, హైమావతి, శైలజ, ఉషారాణిని హోంమంత్రి అనిత సన్మానించారు.

# రాజ్యసభ అభ్యర్థులపై ఉత్కంఠ..
## బుధవారం ఢిల్లీకి సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎవరిని పంపాలనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. అభ్యర్థులను ఖరారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్టీ అధిష్ఠానంతో చర్చించి రెండు స్థానాలకు పేర్లను ఖరారు చేయనున్నారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ప్రతిపాదనలతో ఢిల్లీకి రావాలని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. సోమవారం శంషాబాద్ విమానాశ్రయం లాంజ్‌లో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్, కేసీ వేణుగోపాల్, మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య ఈ విషయంపై ప్రాథమికంగా చర్చ జరిగింది. రాష్ట్రం నుంచి రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్‌కు దక్కనుండగా, అందులో ఒక సీటును సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీకే తిరిగి కేటాయించాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో రెండో స్థానం ఎవరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై బుధవారం జరిగే సమావేశంలో పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కృత్రిమ మేధ వినియోగించి..
# పాలనలో సమర్థత పెంచాలి

అమరావతి: ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగించడం ద్వారా పాలనలో సమర్థత పెంచుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలు.. పనితీరు మెరుగుపరచుకునేందుకు ఉన్నతాధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ రెస్పాన్స్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'డ్రోన్‌లు, సీసీ టీవీ కెమెరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి వినియోగించుకునేలా ఒక విధానాన్ని తీసుకురావాలి. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై తమిళనాడులోని శివకాశి వెళ్లి అధ్యయనం చేయాలి. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్‌స్టేషన్లలో ప్రయాణికులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి. పింఛన్ల పంపిణీలో లోటుపాట్లకు అవకాశం ఉండకూడదు. అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా.. అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి. ఒకే సమాచారం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు' అని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కు పెంచినట్లు వారు తెలిపారు.

## భారత్ లో పెట్రోల్, డీజిల్
# ఆంక్షలు తప్పవా..?

ఈ నెల 1 నాటికి అది ఏకంగా 86 శాతం పడిపోయి కేవలం 2.8 మిలియన్ బారెళ్లకు చేరుకుంది. చమురు సరఫరాలో అంతరాయం ఇలాగే కొనసాగితే, దేశీయ అవసరాల దృష్ట్యా భారత్ కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఎల్పీజీ రేషనింగ్:

భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో 80-85 శాతాన్ని గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుత నిల్వలు కేవలం రెండు వారాలకు మాత్రమే సరిపోతాయని అంచనా. ఈ నేపథ్యంలో గృహ అవసరాలకు సిలిండర్ల సరఫరాపై ప్రభుత్వం 'రేషనింగ్' (పరిమిత సరఫరా) విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై కోత:

భారత్ తను ఉత్పత్తి చేసే పెట్రోల్‌లో మూడో వంతు, డీజిల్‌లో నాలుగో వంతు విదేశాలకు ఎగుమతి చేస్తుంది. దేశీయంగా కొరత రాకుండా ఉండటం కోసం ఈ ఎగుమతులను నిలిపివేసి, ఆ నిల్వలను స్థానిక వినియోగానికే మళ్లించాలని ప్రభుత్వం భావిస్తోంది.

చమురు నిల్వల పరిస్థితి ఏంటి..

కేంద్ర చమురు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి సరఫరా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. భారత్ వద్ద ప్రస్తుతం ఉన్న వ్యూహాత్మక నిల్వలు, రిఫైనరీలు మరియు ఓడరేవుల్లోని నిల్వలు కలిపి సుమారు 74 రోజుల అవసరాలకు సరిపోతాయని ఆయన తెలిపారు. ముడి చమురు నిల్వలు: 17-18 రోజుల వరకు, శుద్ధి చేసిన ఇంధనాలు: 20-21 రోజుల వరకు, ఎల్ఎన్జీ నిల్వలు: 10-12 రోజుల వరకు సరిపోతాయి.

ప్రత్యామ్నాయ మార్గాల వేట..

గల్ఫ్ నుంచి సరఫరా నిలిచిపోవడంతో భారత్ ఇప్పుడు రష్యా నుంచి ముడిచమురు దిగుమతులను మరింత పెంచుకోవాలని చూస్తోంది. అలాగే అమెరికా, పశ్చిమ ఆఫ్రికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి చమురు సేకరణకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధం "రోజుల పాటు కాదు, వారాల పాటు" సాగే అవకాశం ఉందని హెచ్చరించడం భారత్‌ను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలకు ఇంధన లభ్యతలో ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చమురు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి

మొదటి పేజి తరువాయి

ఇలా ఏ పని చేయాలన్నా అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని విమర్శలు గుప్పించారు. సాస్కి పథకం కింద తెలంగాణకు రూ.10,000 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను కేంద్రం అందించిందని కిషన్‌రెడ్డి వివరించారు. ఎన్నికల వేళ ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా, ఖజానా ఖాళీ అని నెపం నెట్టడంపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని లేఖలో ఆయన స్పష్టీకరించారు. "2023లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టో ద్వారా 6 ప్రధాన గ్యారంటీలతో పాటుగా 420 హామీలను తెలంగాణ ప్రజలకు ఇచ్చింది. ఈ హామీలను నమ్మిన తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్‌కి అధికారాన్ని కట్టబెట్టింది. అనంతరం ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మీరు, ఇచ్చిన హామీలను అమలు చేయమంటే రాష్ట్ర ఖజానాలో లంకెబిందెలకు బదులు ఖాళీ మట్టి కుండలు ఉన్నాయంటూ వ్యంగ్యంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీల అమలునుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ..రాష్ట్ర ఖజానా గురించి ఇలా మాట్లాడిన మీరే, ఇటీవల ఒక సభలో మాట్లాడుతూ సోనియా గాంధీ-రాహుల్ గాంధీ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ. 1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మీరు మాట్లాడిన తీరును చూస్తుంటే, రాష్ట్ర ఖజానా నిల్ - కాంగ్రెస్ నాయకుల జేబులు ఫుల్ అన్న విషయం అర్థమవుతోంది. 2014 లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అనేక రకాలుగా సహాయ, సహకారాలను అందిస్తూ వస్తోంది. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, మరెన్నో మూలధన పెట్టుబడులు మొదలైనవాటి రూపంలో గత 12 సంవత్సరాల కాలంలో దాదాపు రూ. 12 లక్షల కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ..అందులో రూ.2.5 లక్షల కోట్ల పన్నుల వాటా నిధులు, రూ.1.85 లక్షల కోట్ల విలువైన రహదారుల నిర్మాణం, దాదాపు రూ.36,000 కోట్లకు పైగా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మరో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే పనులు, దాదాపు రూ.40,000 కోట్ల ఉపాధి హామీ నిధులు, రూ.50,000 కోట్ల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు వివిధ ఆర్థిక సంఘాల సిఫారసుల ద్వారా అందిస్తున్న రూ.40,000 కోట్లకు పైగా నిధులు, రూ.12,000 కోట్లకు పైగా విలువైన విద్యుత్ ప్రాజెక్టులు, రూ.14,000 కోట్లకు పైగా పీఎం కిసాన్ నిధులు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లకు పైగా నిధులు, విద్య & క్రీడలకు రూ.21,000 కోట్లకు పైగా నిధులు, దాదాపు రూ.9,000 కోట్ల ఆరోగ్య సంరక్షణ నిధులు మొదలైనవి ఉన్నాయి. అంతే కాకుండా, కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల కనీస మద్దతు ధరను చెల్లించి, తెలంగాణ రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించింది. మరో రూ.60,000 కోట్ల కనీస మద్దతు ధరను చెల్లించి, తెలంగాణ రైతుల నుంచి పత్తిని సేకరించింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను ఇవ్వడమే కాకుండా, వివిధ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థల ద్వారా దాదాపు రూ. 10 లక్షల కోట్ల ఋణాలను కూడా తెలంగాణ రాష్ట్రానికి అందించింది.

వీటికి అదనంగా రాష్ట్రాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన మూలధన పెట్టుబడి నిధుల కోసం రాష్ట్రాలకు 50 సంవత్సరాల కాలపరిమితితో కూడిన వడ్డీ రహిత ఋణాలను అందించి ఆయా రాష్ట్రాల అభివృద్ధికి అదనపు సహకారాన్ని అందించాలనే ప్రధానమంత్రి మోదీ గారి సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం "స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్(ూాూజ×)" పేరిట ఒక నూతన పథకాన్ని 2020-21 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందించిన ఈ సౌలభ్యాన్ని సానుకూలంగా అందిపుచ్చుకున్న రాష్ట్రాలు 2020-21 నుండి నేటి వరకూ మూలధన పెట్టుబడితో కూడిన అనేక ప్రాజెక్టులకు అవసరమైన నిధులను ఈ ఋణాల ద్వారా సమకూర్చుకున్నాయి. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి కూడా పెద్ద ఎత్తున లబ్ధి చేకూరింది. ూాూజ× పథకం కింద 2020-21 నుంచి 2025-26 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ. 10,000 కోట్లకు పైగా వడ్డీ రహిత ఋణాలను అందించడం జరిగింది. ఈ ఋణాలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూలధన పెట్టుబడితో కూడిన కొన్ని వందల ప్రాజెక్టులు అమలుకు నోచుకున్నాయి. ..మురుగునీటి నాళాలు, రోడ్ల విస్తరణ, రైల్వే లైన్ల విస్తరణ, బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, ఆసుపత్రులు, మెడికల్ & నర్సింగ్ కాలేజీలు, సంక్షేమ, మైనారిటీ పాఠశాలలు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, హాస్టళ్ల నిర్మాణం, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ORR & RRRమధ్యన రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి-మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్ లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులు ఖర్చు చేశారు.

..ముఖ్యంగా వీమీూ ఫేజ్ - ×× కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ. 114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ. 315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ORR & RRR మధ్యన రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ. 200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ. 300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రాష్ట్రాలలాగే తెలంగాణ రాష్ట్రం కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రహిత ఋణాల మీద ఆధారపడటం చూస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఎలాంటి దుస్థితిలో ఉందో తెలుస్తోంది. ఇవి మాత్రమే కాదు, రాష్ట్ర ప్రభుత్వం గతంలో తీసుకున్న ఋణాలకు వడ్డీలు చెల్లించడానికి ఋణాలు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి ఋణాలు, రైతు భరోసా నిధులకు ఋణాలు, సంక్షేమ పథకాల అమలుకు ఋణాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఋణాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేని పరిస్థితి నేడు తెలంగాణలో ఉంది. ..2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోంది. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పెరుగుతున్న రాష్ట్ర తలసరి అప్పు కూడా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తోంది. ..ఇలాంటి పరిస్థితులలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వాస్తవాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కాబట్టి, మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి ఒక పూర్తిస్థాయి శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని తెలంగాణ ప్రజల తరపున మిమ్మల్ని కోరుతున్నాను" అంటూ కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## కేంద్రం మౌనం తటస్థత కాదు..
# బాధ్యతారాహిత్యం

మొదటి పేజి తరువాయి

అది నైతిక బాధ్యత నుంచి తప్పుకోవడమేనని ఆమె ధ్వజమెత్తారు. ఆమె విడుదల చేసిన ఒక ప్రకటనలో సార్వభౌమ దేశాధినేతను లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. "ఒకప్పుడు శాంతి, న్యాయం కోసం గొంతు విప్పిన భారత్, ఇప్పుడు తన చిరకాల మిత్రుడైన ఇరాన్ సంక్షోభంలో ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మన దౌత్య విలువలకే విఘాతం" అని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ దేశాలపై దాడులను ఖండించిన ప్రధాని ఇరాన్‌పై జరిగిన దాడిని ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగించుకుని వచ్చిన 48 గంటల్లోనే ఈ దాడి జరగడం కేవలం యాదృచ్ఛికం కాదని సోనియా గాంధీ అనుమానం వ్యక్తం చేశారు. భారత విదేశాంగ విధానం ఒక వ్యక్తి 'వ్యక్తిగత' దౌత్య కేంద్రంగా మారిపోయిందని ఆమె విమర్శించారు. రష్యా, చైనా వంటి బ్రిక్స్ దేశాలు ఈ దాడిని ఖండిస్తుంటే, భారత్ మౌనంగా ఉండటం 'నిశ్శబ్ద ఆమోదం' తెలిపినట్టుగా ఉందని, ఇది గ్లోబల్ సౌత్ దేశాల్లో మన పరపతిని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించాలని 'ఇండియా' కూటమి నిర్ణయించినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలోని లక్షలాది మంది భారతీయుల భద్రతను విస్మరించి, కేవలం అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకే కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఖమేనీ మృతికి సంతాపం కూడా తెలపకపోవడం చారిత్రక మిత్రుడికి ద్రోహం చేయడమేనని సోనియా అభివర్ణించారు.

# 3 కోట్ల సబ్‌స్క్రైబర్లతో ప్రపంచ రికార్డు

మొదటి పేజి తరువాయి

3 కోట్ల (30 మిలియన్ల) సబ్‌స్క్రైబర్ల మైలురాయిని దాటింది. దీంతో ప్రపంచంలోని ప్రస్తుత, మాజీ దేశాధినేతల్లో యూట్యూబ్‌లో అత్యధిక సబ్‌స్క్రైబర్లు కలిగిన నేతగా ఆయన తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ఈ ఘనతతో డిజిటల్ కమ్యూనికేషన్‌లో మోదీకి ఉన్న పట్టు స్పష్టమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇతర నేతలతో పోలిస్తే మోదీ భారీ ఆధిక్యంలో ఉన్నారు. ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు కేవలం 66 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు మాత్రమే ఉన్నారు. ఇది మోదీ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో దాదాపు నాలుగో వంతు మాత్రమే. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పోలిస్తే ప్రధాని మోదీకి ఏకంగా ఏడు రెట్లు ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉండటం గమనార్హం. దేశీయంగా చూస్తే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యూట్యూబ్ చానెల్ కన్నా మోదీ చానెల్‌కు సుమారు మూడు రెట్లు ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీల అధికారిక చానెళ్ల కన్నా కూడా మోదీ వ్యక్తిగత చానెల్ సబ్‌స్క్రైబర్లు నాలుగు రెట్లు అధికంగా ఉన్నారు. కొన్ని రోజుల క్రితమే (ఫిబ్రవరి 26న) ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల (100 మిలియన్ల) ఫాలోవర్ల మార్క్‌ను అధిగమించారు. ఈ ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన రికార్డు సృష్టించారు. 2014లో ఇన్‌స్టాగ్రామ్‌లో చేరిన మోదీ, గత దశాబ్ద కాలంలో ప్రపంచ నేతల్లో అత్యంత చురుకైన, విస్తృతమైన ఫాలోయింగ్ ఉన్న ఖాతాను నిర్మించుకున్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో రెండో స్థానంలో ఉన్న డొనాల్డ్ ట్రంప్‌కు 43.2 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, మోదీకి ఆయన కన్నా రెట్టింపు ఫాలోవర్లు ఉన్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో (15 మిలియన్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా (14.4 మిలియన్లు), టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ (11.6 మిలియన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇతర సోషల్ మీడియా వేదికలైన 'ఎక్స్' (ట్విట్టర్) లో ప్రధాని మోదీకి 10.63 కోట్ల మంది, ఫేస్‌బుక్‌లో 5.4 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఈ గణాంకాలు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా యువతలో ప్రధాని మోదీకి ఉన్న విస్తృతమైన ఆదరణను, బలమైన సంబంధాలను తెలియజేస్తున్నాయి.

## హిందూ శరణార్థులెవరూ
# పౌరసత్వాన్ని కోల్పోరు



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బంపరాఫర్ ప్రకటించారు. రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే 45 రోజుల్లో ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేస్తామని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో దక్షిణ 24 పరగణాల జిల్లాలోరి మథురాపుర్‌లో బీజేపీ పరివర్తన్ యాత్రను అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఎం మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలును వ్యతిరేకించకపోతే.. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ప్రతి హిందూ శరణార్థి ఇప్పటికే పౌరసత్వాన్ని పొందేవాడు. అయినప్పటికీ హిందూ శరణార్థులెవరూ బాధపడాల్సిన అవసరం లేదు. బీజేపీ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఒక్క హిందూ శరణార్థి కూడా పౌరసత్వాన్ని కోల్పోకుండా చేస్తాం' అని హామీ ఇచ్చారు. 'పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ చొరబాటుదారులను లేకుండా చేస్తాం. చొరబాటుదారుల పేర్లను ప్రస్తుతం ఓటర్ల జాబితా నుంచి మాత్రమే తొలగిస్తున్నాం. దీనిపై మమతా దీదీ ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్కసారి అధికారంలోకి వచ్చిందంటే చొరబాటుదారులను పూర్తిగా ఇక్కడి నుంచి పంపించేస్తాం ప్రజల కోసం దీదీ చేసిందేమీ లేదు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను మాత్రం ఆమె బుజ్జగిస్తున్నారు. మేమే రామ మందిరాన్ని, కాశి విశ్వనాథ్, మహాకాల్ కారిడార్‌ను కట్టించాం. మమతా బెనర్జీ ప్రజల్ని విస్మరించి వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని సీఎం చేయాలని కంకణం కట్టుకున్నారు. ఇదే వారి పద్ధతి. దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఏడో వేతన సంఘం సిఫారసుల మేరకు జీతాలు అందుకుంటున్నారు. బెంగాల్ ఉద్యోగులు మాత్రమే ఇప్పటికీ ఆరో వేతన సంఘం సిఫారసుల మేరకు జీతాలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే 45 రోజుల్లో ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేస్తాం' అని అమిత్ షా పునరుద్ఘాటించారు.

## లిక్కర్ కేసులో ఊరట.. కాలినడకన
# తిరుమల శ్రీవారి దర్శనానికి కవిత

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో ఊరట లభించిన నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ కేసు నుంచి విముక్తి లభించడంతో స్వామివారికి మొక్కు చెల్లించుకోవాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా కాలినడకన అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమల కొండకు చేరుకోవాలని సంకల్పించారు. ఆమె పర్యటన వివరాలను సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 5వ తేదీన కవిత తిరుపతికి చేరుకుంటారు. అదే రోజు సాయంత్రం అలిపిరి నుంచి కాలినడకన కొండపైకి వెళ్లనున్నారు. రాత్రికి తిరుమలలోనే బస చేసి, ఆ మరుసటి రోజు అంటే 6వ తేదీన ఉదయం శ్రీవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆమె హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. సీబీఐ సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ కవితతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి విముక్తుల్ని చేసింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని నిందితులు ఆరోపించారు. కాగా, ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న కవిత దాదాపు 6 నెలల పాటు తీహార్ జైలులో ఉన్నారు. అయితే, కవిత తిరుమల పర్యటన కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలకే పరిమితం కాదని, దీని వెనుక రాజకీయ ప్రాధాన్యత కూడా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆమె తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రానున్న రెండు నెలల్లో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల్లో చురుగ్గా ఉంటున్న ఆమె, ఈ పర్యటన తర్వాత తన రాజకీయ కార్యాచరణను మరింత వేగవంతం చేయవచ్చని అంచనా వేస్తున్నారు.

# ఇరాన్... ఓ వైపు యుద్ధం, మరోవైపు భూకంపం

ఢిల్లీ: ఒకవైపు అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతుండగా, మరోవైపు ఇరాన్‌లో భూకంపం సంభవించింది. దక్షిణ ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 4.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ భూకంపం వల్ల ఆస్తి, ప్రాణ నష్టం గురించి వివరాలు తెలియాల్సి ఉంది. గెరాష్‌కు ఉత్తర వాయువ్య దిశలో 55 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. రిక్టర్ స్కేలుపై 4.3 తీవ్రత నమోదు కావడంతో ఈ భూకంపాన్ని తేలికపాటి నుంచి మధ్యస్థాయి భూకంపంగా తెలిపారు. భూకంపం వచ్చిన ప్రాంతం ఎక్కువగా గ్రామీణ ప్రాంతం. ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగు పెట్టారు. ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ కాలేదు.

## మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి
## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్ దంపతులు

అమరావతి: మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన అర్ధాంగి బ్రహ్మణి పాల్గొన్నారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు నిర్వహించిన శ్రీవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన శ్రీవారి కల్యాణాన్ని పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న లోకేశ్, బ్రహ్మణి దంపతులకు దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన స్వామివారి కల్యాణాన్ని వారు భక్తిశ్రద్ధలతో తిలకించారు. కార్యక్రమం ముగిశాక వేద పండితులు మంత్రి దంపతులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ పవిత్రమైన కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో మంగళగిరి క్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఖమేనీ మృతిపై భారత్ మౌనం.. దౌత్య వ్యూహమా? అనివార్యమా?

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ పరిణామంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ, అక్కడి పరిస్థితులు "తీవ్ర ఆందోళనకరం" అని మాత్రమే వ్యాఖ్యానించారు. అయితే, ఖమేనీ మృతికి అధికారికంగా సంతాపం ప్రకటించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇరాన్ అధ్యక్షుడి మృతికి జాతీయ సంతాప దినం ప్రకటించిన భారత్, ఇప్పుడు సుప్రీం లీడర్ విషయంలో మౌనం పాటించడం ఈ చర్చకు మరింత బలాన్నిస్తోంది. భారత్ ఈ వైఖరి తీసుకోవడం వెనుక బలమైన దౌత్య కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌తో ఉన్న బలమైన వ్యూహాత్మక సంబంధాలు, అలాగే యూఏఈ, సౌదీ అరేబియా వంటి గల్ఫ్ మిత్రదేశాలతో స్నేహాన్ని దృష్టిలో ఉంచుకుని భారత్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరిగిన దాడులను ప్రధాని మోదీ గతంలోనే తీవ్రంగా ఖండించారు. దీనికి తోడు, కశ్మీర్‌పై గతంలో ఖమేనీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కూడా ఈ కఠిన వైఖరికి ఒక కారణంగా చెబుతున్నారు. భారత ప్రభుత్వ వైఖరిపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కేంద్రం తీరును తప్పుబట్టాయి. ఇది భారత నైతిక నాయకత్వానికి దెబ్బ అని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించగా, ఒక సార్వభౌమ దేశాధినేతను హత్య చేయడాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ప్రస్తుతానికి 'వేచి చూసే' ధోరణిని అవలంబిస్తున్నట్లు కేంద్రం సంకేతాలిస్తోంది. పశ్చిమాసియాలో నివసిస్తున్న సుమారు 90 లక్షల మంది భారతీయుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అందువల్ల ఏ పక్షానికీ మద్దతు ప్రకటించకుండా, కేవలం శాంతియుత చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని భారత్ సూచిస్తోంది.

## రియాద్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ల దాడి.. దద్దరిల్లిన సౌదీ

ఢిల్లీ: సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో తీవ్ర కలకలం రేగింది. ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయంపై రెండు డ్రోన్లతో దాడి జరిగింది. ఈ దాడిని సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. సౌదీ రక్షణ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం రెండు డ్రోన్లు ఎంబసీ భవనాన్ని లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడి కారణంగా భవనంలో స్వల్పంగా మంటలు చెలరేగాయని, పాక్షికంగా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. దాడి జరిగిన సమయంలో భవనం ఖాళీగా ఉండటంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ప్రాథమిక సమాచారం. దాడికి ముందు డిప్లొమాటిక్ క్వార్టర్ ప్రాంతంలో పెద్ద పేలుడు శబ్దం వినిపించిందని, ఆ తర్వాత దట్టమైన నల్లటి పొగలు కమ్ముకున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ పరిణామంపై సౌదీలోని అమెరికా మిషన్ వెంటనే స్పందించింది. రియాద్, జెడ్డా, దహ్రాన్ నగరాల్లో నివసిస్తున్న తమ పౌరుల కోసం "షెల్టర్ ఇన్ ప్లేస్" హెచ్చరికను జారీ చేసింది. ప్రజలందరూ వెంటనే సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని సూచించింది. ఇటీవల ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ క్రమంలోనే ఈ దాడి జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ దాడికి తామే బాధ్యులమని ఇప్పటివరకు ఏ సంస్థా అధికారికంగా ప్రకటించలేదు.

## రాష్ట్ర స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)మార్చి 03.: నిజామాబాద్ అంబేద్కర్ భవన్ లో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఐదుగురు గురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించడమైనది. పాఠశాలకు చెందిన యం.మేఘన 6వ తరగతి, సి. హెచ్. స్వేచ్ఛ 3వ తరగతిలు బెస్ట్ పర్ ఫార్మర్ అవార్డులను సాధించగా, వి.క్షేత్ర 1వ తరగతి, ఇఫ్ర ఫిర్ దోస్ 3వ తరగతి, కె. ప్రణీత 4వ తరగతిలు రైజింగ్ స్టార్ ప్రోత్సాహక బహుమతులను ముఖ్య అతిథి గిరిరాజ్ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దండు స్వామి, ముఖ్య అతిథులు తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. వి. రమణ చారీ ద్వార అందుకున్నరు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమకాలిన సమాజంలో ఇంగ్లీష్ భాష ప్రవీణ్యము అత్యంత అవశ్యమని విద్యార్థులు బాల్యం నుండియే ఇంగ్లీష్ భాష నేర్చుకొనుటకు ఆసక్తి పెంచుకోవాలన్నరు. ఆంగ్ల భాష నేర్చుకోవడం వల్ల స్థానికంగా మరియు అంతర్జాతీయంగా విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నరు. నేటి పరస్పర అనుసంధన ప్రపంచంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ యొక్క ప్రాముఖ్యత మరింత ఎక్కువగా ఉంది. సాంస్కృతిక మరియు భౌగోళిక అంతరాల మధ్య అంతరన్ని పూడ్చడనికి ఇది ఒక వారధిగా పనిచేస్తుందని, బలమైన ఇంగ్లీష్ కమ్యూనికేషన్ కలిగి ఉండటం వ్యక్తిగత సంబంధలను పెంచడమే కాకుండా వృత్తిపరమైన మెరుగైన అవకాశలు వస్తాయన్నరు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేస్తూ ఆంగ్ల భాష నైపుణ్యలను పెంపొందించుకోవాలన్నరు. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ మేనేజింగ్ డైరెక్టర్ యం.సతీష్ బాబు, సీఈఓ యం. హరిచరణ్ ప్రతినిధిలు సెల్వ కుమార్, మారుతి, వినాయక్ లు పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, అంకింత్ లు పాల్గొన్నారు.

## వికారాబాద్ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు -మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 03 మార్చి : వికారాబాద్ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన నివాసంలో హోలీ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు. అనంత్ రెడ్డి శుభాన్ రెడ్డి వైద్యులు, మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కడియాల వేణుగోపాల్ చిన్నారులు పాల్గొని పరస్పరం రంగులు పూసుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. హోలీ పండుగ అనేది స్నేహం, ఐక్యత మరియు ఆనందానికి ప్రతీక అని పేర్కొన్న ఆయన, సమాజంలో భేదాభిప్రాయాలను మరిచి అందరూ కలిసిమెలిసి జీవించాలనే సందేశాన్ని ఇచ్చారు. హోలీ సందర్భంగా ఉపయోగించే విభిన్న రంగుల మాదిరిగా ప్రజల జీవితాలు కూడా ఆనందం, ఆరోగ్యం, శాంతి మరియు అభివృద్ధితో కళకళలాడాలని డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా మరియు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబంలో సంతోషం నిండాలని ఆయన ఆశాభావం వ్యక్తం



చేశారు. ఈ సందర్భంగా హాజరైన వారందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హోలీ పండుగ సమాజంలో ఐక్యతను మరింత బలపరచాలని అన్నారు.

## గ్రామస్తులకు నీటి సౌకర్యాన్ని అందించిన సర్పంచ్ వినోద్ రాథోడ్





(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 03:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నట్టుగా తెలియజేశారు.. ఎన్నో రోజుల నుండి నీటి సమస్య ఉన్నప్పటికీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బోర్ వేయించి ప్రజలకు మంచినీరు అందించడం జరిగిందన్నారు గ్రామ అభివృద్ధిలో భాగంగా డ్రైనేజీ సమస్యలు వీధిలైట్ల సమస్యలు లేకుండా చూస్తున్నామని తెలియజేశారు.. గ్రామంలో బోరు వేయించి నీటి సౌకర్యాన్ని కల్పించినందుకు గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..సర్పంచ్ వినోద్ రాథోడ్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, వార్డ్ మెంబెర్ శ్రీను , బాబులల్ , తిరుపతి, బుజ్జి, మరియు సూర్య , భాస్కర్, వెంకటయ్య, లక్ష్మణ్ , శంకర్, రూపుల , తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ తెలియజేయడం జరిగింది

## మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ కాసుల సురేష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 03:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురశీ గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శీను మాట్లాడుతూ... జరుగుతున్న అటువంటి అభివృద్ధి పనులు చూసి ఓర్వ లేక, ఈర్ష్యతో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుడి గా కూడా పోటీ చేసి రెండింటిలో చిత్తుగా ఓడిపోయిన ఇంకా బుద్ధి రాని మాజీ సర్పంచ్ కాసుల సురేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గం అయిన సర్పంచ్ దయ్యాల కృష్ణవేణిశ్రీను మరియు వార్డు సభ్యులపై సత్య దూర పిర్యాదులు చేస్తూ, పాత ఫోటోలు,అట్టి పిర్యాదుల పత్రాలను సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటూ పత్రికలలో వేయిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడు. మాజీ సర్పంచ్ కాసుల సురేష్ సర్పంచ్,వార్డు సభ్యుడిగా ఓడిపోయినప్పటికీ నుండి మతిస్థిమితం లేకుండా పిచ్చోడిలా ప్రవర్తిస్తున్నాడు. పనిగట్టుకొని గ్రామ ,మండల పరిధిలో పిర్యాదులు చేసినప్పటికీ మండల అధికారులు అవి నిరాధారమైన ఆరోపణలు అని తేల్చడం తో చేసేది ఏమి లేక మరో సారి వెకిలి ప్రయత్నంగా మానసిక స్థితి బాగాలేక, పనిపాటలేకుండా ఓడిపోయిన అక్కసుతో ప్రజా తీర్పుకి గౌరవం ఇవ్వకుండా ఇంకా తానే సర్పంచ్ ను అని చెప్పుకు తిరుగుతూ సోషల్ మీడియాలో పోస్ట్ లు చేసుకుంటూ పిచ్చోడిలా వ్యవహరిస్తున్నారు. ప్రజావాణి లో నిరాధారమైన పిర్యాదు చేస్తూ అధికారుల విలువైన సమయాన్ని వృధా చేస్తూ,పాలక వర్గం పై బురద చల్లాలని, అభివృద్ధి కి ఆటకం కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదని సిరిగిరిపురం గ్రామ ప్రజల తరుపున మరోసారి హెచ్చరిస్తూ... పత్రిక మిత్రుల ద్వారా ఈ క్రింది ఆరోపణలకు వాస్తవ సమాచారం తెలియజేస్తున్నాం..1 .పల్లె పకృతి వనం చెట్లు కొట్టివేశారు అని ఆరోపణ ..-గ్రామ పంచాయతీ భవనం పక్కన గల పల్లెప్రకృతి వనం ముందు కాలి స్థలం లో కొన్ని ఎండిపోయిన చెట్లని అన్ని అనుమతులు తీసుకొని తొలగించి గ్రామ యువత కోసం ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్, వాలీ బాల్ కోర్టు షటిల్ కోర్టు పనులని ప్రారంభించటం జరిగింది, దానికి సంబంధించిన అట్టి మొక్కల ఫోటోలు అనుమతుల పత్రాలను పత్రిక మిత్రులకి అందజేస్తున్నాం.. 2.గ్రామ పంచాయతీ పరిధి లో శ్మశాన వాటిక కబ్జా అంటూ ఆరోపణ...-గ్రామము లో ఎంట్రీ పాయింట్,గ్రామ నీటి సరఫరా బోర్ల పరిసరాలు మరియు శ్మశానవాటిక కి వెళ్ళే దారిలో చేతవేయకుండా క్లీన్ చేయించడం జరిగింది 3.రోడ్డు పై చెత్తా అంటూ చెత్త ఆరోపణ ....లేని చెత్తను రోడ్డు పై వేయించి ఫోటోలు తీసుకుని వాటిని ఫోటో ఫ్రేమ్లు చేసుకొని పిర్యాదులు చేస్తూ పనిగట్టుకొని బద్నాం చేయాలని చూస్తూశీడడం.. 4.వాటర్ ట్యాంకర్ ఆరోపణ...-గ్రామ పంచాయతీ కి నాసిరకం మెటల్ వాడిన నీటి ట్యాంకర్ ను తను సర్పంచ్ గా ఉన్నప్పుడు తీసుకుని కొన్ని రోజులకు అది పాడైతే ట్యాంకర్ ను మరమ్మతులకు పశీపితే వాడటం లేదని నిరాధార ఆరోపణలు చేస్తూఉండటం.5.గ్రామ పరిధిలో గల తను సర్పంచ్ ఉన్నపటి రోడ్డులను డ్రైనేజీ లను నాసిరకంగా వేయించి వాటిని మర్మతులు చేయక పొగ ఇప్పుడు మరమ్మతులు చేస్తుంటే ఓర్వలేక ఆరోపణలు 6.వడ్డేర నాయి బ్రాహ్మణుల శ్మశాన కబ్జా అనే ఆరోపణ....-వడ్డెర బ్రాహ్మణ లకి సంబంధించిన శ్మశాన వాటికలకి అవి కబ్జా కి గురికాకుండా వారియొక్క అభ్యర్థన మేరకే చుట్టూ ప్రీకాస్ట్ కాంపౌండ్ వేయించటం , పరిసరాలు శుభ్రంగా చేయించటం జరిగింది. అని గ్రామ సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శీను తెలియజేశారు

# ముగిసిన డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరాలు

## ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ హాజరు

ఖమ్మం, నేటి శుభోదయ ::: గత నెల ఫిబ్రవరి 21 వ తారీఖు నుండి వికారాబాద్ జిల్లా హరిత గార్డెన్ లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరాలు మార్చి 2 వ తేదీతో ముగిసింది. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శిక్షణ తరగతుల వివరాలను తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, భావి భారత ప్రధాని, లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ నేడు దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు గురించి వివరించడం జరిగింది అని తెలిపారు. దేశంలో ఉన్నట్టు వంటి స్థితిగతులు భవిష్యత్తులో భారతదేశం ఎదుర్కోబోతున్న సమస్యల పైన, అదేవిధంగా నేడు దేశంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు పై



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అని తెలిపారు. అదే విధంగా మతతత్వ పార్టీల నుండి ఈ దేశాన్ని ఎలా కాపాడుకోవాలి, బడుగు బలహీన వర్గాలు ముఖ్యంగా మైనారిటీలు, మహిళలు ఈ దేశం లో ఎదుర్కొన్నటువంటి అనేక సమస్యలు సవాళ్లు, కాంగ్రెస్ పార్టీని గ్రామాల నుండి ఎలా బలోపేతం చేయాలి, పార్టీ నిర్మాణం గ్రామాలనుంచి రాష్ట్రం వరకూ నిర్మాణం ఎలా ఉండాలి, అలాగే అమెరికా చైనాల ఆధిపత్యంలో బలవుతున్న చిన్న చిన్న దేశాలు అలాగే అమెరికాకు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోడీ భవిష్యత్తులో భారతదేశం అనేక సమస్యలు సామాజిక ఆర్థిక సమస్యల గురించి మతతత్వ పార్టీల నుంచి పొంచి ఉన్న ప్రమాదం గురించి దేశంలోని వనరులన్నీ అంబానీ ఆధానీ ల పరం ఎలా చేస్తున్నారు, భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో అలాగే దేశంలో గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలు, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సి నటువంటి చట్టపై నటువంటి చర్యలు మీద సుదీర్ఘంగా దాదాపు మూడు గంటలపాటు రాహుల్ గాంధీ వివరించడం జరిగింది అని తెలిపారు. ముఖ్యంగా స్వాతంత్రం రాకమందు స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పాత్ర కాంగ్రెస్ పార్టీ అవశ్యకత ఎలా ఉంది అనేటువంటి అనేకంశాలపై రాహుల్ గాంధీ క్లుప్తంగా వివరించడం జరిగింది. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కె టి ఆర్ కు లేదని అనవసర ఆరోపణలు చిల్లరగా మాట్లాడటం మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హితవు పలికారు.

## వికారాబాద్ అలంపల్లి హోలీ వేడుకలులో పాల్గొన్న లంకా లక్ష్మీకాంత్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 03మార్చి: హోలీ పండుగ ఆనందోత్సాహాల మధ్య, తమ వార్డులోని ప్రతి ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన లంకా లక్ష్మీకాంత్ రెడ్డి, విజయకుమార్, ఆనంద్ మరియు ఇతర నాయకులు స్థానిక ప్రజలతో సన్నిహితంగా మమేకమయ్యారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా వారు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి కుటుంబాన్ని కలుసుకుని



హర్షాతిరేకంగా శుభాకాంక్షలు తెలపడం ప్రత్యేకతగా నిలిచింది. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం, పండుగ సందర్భంగా సౌభ్రాతృత్వం, ఐక్యత భావాన్ని బలపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా కనిపించింది. నాయకులు ప్రజలతో కలసి హోలీ రంగుల్లో భాగస్వాములై ఆనందాన్ని పంచుకోవడం ద్వారా సామాజిక బంధాలను మరింత దృఢం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజాప్రతినిధులు మరియు ప్రజల మధ్య అనుబంధాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పండుగ వేళలో ప్రతి ఇంటిని సందర్శించి శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా వార్డు అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను, ప్రజలతో ఉండే ఆత్మీయతను లంకా లక్ష్మీకాంత్ రెడ్డి, విజయకుమార్, ఆనంద్ మరియు ఇతర నాయకులు మరోసారి చాటిచెప్పారు.

## విశిష్ట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని వెంటనే అధికారులు సీజ్ చేయాలి



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 03:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ...రెండు రోజుల క్రితం తుక్కుగూడ జిహెచ్ ఎంసి విశిష్ట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా మరణించిన మీగడ సంతోష్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది గుండె నొప్పితో ఉన్న సంతోష్ ని డాక్టర్లు గుర్తించకుండా ఎటువంటి అత్యవసరమైన చికిత్స చేయకుండా వెంటిలేటర్ ఆక్సిజన్ అందించ కుండా కాలయాపన చేసి చివరికి సంతోష్ మరణించడం జరిగింది కేవలం విశిష్ట హాస్పిటల్ వైద్య సిబ్బందినిర్లక్ష్యం కారణంగానే సంతోష్ మరణించాడు వెంటనే సంబంధిత వైద్యాధికారులు ఆసుపత్రి పై చర్యలు తీసుకొని ఆసుపత్రి సీజ్ చేయాలని కోరడం జరిగింది హాస్పిటల్లో సరియైన ఆధునిక సదుపాయాలు లేకుండా అందుబాటులో కార్డియాలజీ డాక్టర్ లేకుండా ఒక పేషంట్ కి ఏం జరుగుతుందో సరియైన అవగాహన లేకుండా హాస్పిటల్ నడుపుతున్న విధానానికి హాస్పిటల్ పైతగిన చర్యలు తీసుకోవాల వలసిందిగా కోరుతున్నాం కందుల సమతా ప్రకాష్ ముదిరాజ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు

## గ్రామంలోని సమస్యలు పరిష్కరించండి సిరిగిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 03:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినోద్ పత్రాన్ని అందజేసినట్లు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని హాలో వీధుల్లో పిచ్చి చెట్లు మొలిచి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు గతంలో ఈత చెట్లను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామపంచాయతీకి సంబంధించిన ట్యాంకర్ మరమ్మతులకు నోచుకోవటం లేదని ఆయన ఆరోపించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబ రావు ని పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ జాబిశెట్టి కుటుంబ రావు ని యూనియన్ ప్రతినిధులు మంగళ వారం పరామర్శించారు. ఇటీవల ఆయన కంటి ఆపరేషన్ చేయించుకొని ప్రస్తుతం స్థానిక ముస్తఫానగర్ లోని తన ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు, ఖమ్మంలోని కుటుంబ రావు ఇంటికి వెళ్ళి పలకరించారు. బాగోగులు తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో-కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టెకోల చిన నరసయ్య, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బుదాన్ బాధితులకు అండగా పువ్వాడ పౌండేషన్ చేయూత



ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో పువ్వాడ పౌండేషన్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ బాధితులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఇళ్ళు కూల్చివేసి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా రోడ్డున పడేసి తిరిగి మంత్రులు వారిని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. బాధితులకు గూడు దొరికే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం నగర పాలక సంస్థ బిఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు సి హెచ్ రవికిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, ప్రచార కార్యదర్శి షకీనా,మాధవి నాయకులు బోజెండ్ల రామ్మోహన్,ఆరెంపుల వీరభద్రం,ఎర్రా అప్పారావు, వీరేందర్ గౌడ్,వెంకట్,ఉస్మాన్, నారుమల్ల వెంకన్న,తిరుమల్, సతీష్,ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరైన కన్నీరు

**(నేటి శుభోదయ):**

ఒక జీవిత కాల రెక్కల కష్టం
బూడిదగా మార్చెను కర్కశ కాష్టం
అల్లుకొన్న నిన్నటి కలల ఘట్టం
నిట్ట నిలువునా నేడు నేలమట్టం
ఆస్తులమ్మి కడకు పుస్తెలమ్మి
కట్టుకున్న ఆ ఆశల గూళ్లు
ఛిద్రమై శిథిలాలుగ మిగలగ
మాయమైపోయె నిన్నటి ఆనవాళ్లు
ఓసారి చూడు మున్నేరైన ఆ కళ్లు
అవి దగాపడిన అనాథలవి
వారంతా పెద్దల చేతిలో వంచితులు
నిలువ నీడలేని నిర్వాసితులు
గూడు చెదిరి గుండెలదిరి
వీధిపాలైన పేదల కన్నీటి ధారలు
వెతుకుతున్నాయి పోరుకు దారులు.

\- విద్యాసాగర్, ఖమ్మం.



## యాదాద్రి ఆలయ ఈఓ భవానీ శంకర్ ను అభినందించిన విశ్రాంత ఉద్యోగులు





ఖమ్మం , సత్తుపల్లి , నేటి శుభోదయ ::: యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన సత్తుపల్లి విశ్రాంత ఉద్యోగులు ఆలయ ఈఓ భవానీ శంకర్ ను కలసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మంగళవారం యాదాద్రి వెళ్ళిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు అక్కడ దేవాలయ ఈఓ గా పనిచేస్తున్న సత్తుపల్లి ప్రాంతానికి చెందిన భవాని శంకర్ ను ఆలయ సందర్శన అనంతరం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆలయ అభివృద్ధి, భక్తుల కొరకు ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకుని అభినందనలు తెలిపారు. సత్తుపల్లి ప్రాంతం నుండి ఐఏఎస్ అధికారిగా పదోన్నతి పొందిన తొలి వ్యక్తిగా భవానీ శంకర్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. ఇటీవల ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ చేసిన ఆదిశ్యామకృష్ణ, మధుసూదన రాజు దంపతులను ఆలయ ప్రాంగణంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కేశవరెడ్డి,మోహన్ రెడ్డి, సోమిరెడ్డి, డి.కృష్ణయ్య, కృష్ణారెడ్డి,వెంకట్రామిరెడ్డి, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వ ధమన కాండపై ఆగ్రహం

### అక్రమ అరెస్టులకు నిరసనగా కైకలూరులో అంగన్వాడీల రాస్తారోకో జీతాలు పెంచే వరకు పోరాడుతాం



కైకలూరు, నేటి శుభోదయ ::: అంగన్వాడీల ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వ ధమరకాండకు, విజయవాడలో అక్రమ అరెస్టులకు నిరసనగా సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కైకలూరులో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. తాలూకా ఆఫీస్ సెంటర్ వద్ద ధర్నా చేపట్టారు. మెయిన్ రోడ్డు గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.



అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీలను విడుదల చేయాలని, జీతాలు పెంచాలని, సమస్యల పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల మహేష్,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కైకలూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు ఆంద్రు చల్లమ్మ, కార్యదర్శి పోలవరపు సుజాత మాట్లాడుతూ అంగన్వాడీలు జీతాలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. 30 శాతం ఎమ్మెల్యేల జీతాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల వేతనాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీలను విజయవాడ ధర్నా చౌక్ లో అత్యంత దుర్మార్గంగా అర్ధరాత్రి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టులు చేయడమే కాకుండా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు తరలించి ఇబ్బందులకు గురి చేయడం, మహిళలని చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు జీతాలు పెంచాలని, ఇతర సమస్యల పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ కోశాధికారి మీనా కుమారి, సహాయ కార్యదర్శి ఎస్.కె అబీద, జి విజయలక్ష్మి, పి. లక్ష్మి, జి ఝాన్సీ రాణి, బి.సత్యవతి, రమాదేవి, మేనకా లక్ష్మి, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేయాలి

### ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి




ఖమ్మం ,నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశం ను మంగళవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయిన మాట్లాడారు. ఉదయం, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని చేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు తీసివేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేసి పనికి తగ్గ వేతనం అందించాలని అన్నారు.2006 లో కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా వి బీజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు.ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా 125 రోజుల పని రోజులు కల్పించాలంటే సంవత్సరానికి 3 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని ఆయన అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా 95 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని 125 రోజుల పని దినాలకు ఆ బడ్జెట్ సరిపోదన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు కూలి 500 ఇవ్వాలన్నారు. కూలీలకు ప్రతి సంవత్సరం పార గడ్డపార తట్టలు టెంట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న ఇవి ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో సుదీర్ఘకాలం ఒకే మండలంలో ఏపీవోలు పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్ట సుఖాలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాద్రి వెంకటేశ్వరరావు, బాలేబోయిన వెంకన్న, గ్రామ కార్యవర్గ సభ్యులు కనకబండి రామయ్య, కుంచం బిక్షం, చిలువేరు రేణుబాబు, ముత్యాల వెంకటేశ్వరరావు, నూక వేంకటేశ్వరరావు,మరికంటి రాములు,పెద్దపాక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : ఐటిడిఏ పిఓ రాహుల్



ఖమ్మం, భద్రాచలం, నేటి శుభోదయ :: 2026 - 27 విద్యా సంవత్సరంనకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించ బడుతున్న (2) మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని( బాలురు) 40 సీట్లు, కచనపల్లి (బాలికలు) 40 సీట్లు, వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి, హైదరాబాదు నందు 05 తరగతి ఇంగ్లీష్ మీడియం నందు(బాలురు, 10 సీట్లు, బాలికలు, 10 సీట్లు) భర్తీ చేయుటకు కొత్త ప్రవేశాలకు, గత సంవత్సరమునకు చెందిన ఖాళీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ స్కూల్ నందు (24), వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి హైదరాబాదు నందు (11) మొత్తం (35) సీట్లు నింపుటకు తగు క్రీడలను ఎంపికల కొరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశములకు ఎంపిక జిల్లా స్థాయి నందు ఈనెల 16 మార్చి నుండి 18 మార్చి వరకు, తుది ఎంపికలు ఐటీడీఏ (ఉమ్మడి జిల్లా) స్థాయిలో 28 మార్చ్ నుండి 30 మార్చ్ వరకు జరుగునని అన్నారు. కావున 05వ తరగతి నందు ప్రవేశం కొరకు 31- 8-2026 నాటికి 9 నుండి 11 సంవత్సరంల వయసు(పుట్టిన తేదీ 01-09-2015 నుండి 31-08-2017 మధ్యలో జనన తేదీ ఉన్నవారు) మరియు తగు ధ్రువీకరణ పత్రములు(విద్యార్థి ఆధార్ కార్డు, నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్, కులము, ఆదాయ దృవీకరణ, పాస్పోర్ట్ సైజ్ ఫోటో-02) కలిగిన ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు వారి దరఖాస్తులు 03-03-26 నుండి 14-03-26 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు, ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు సమర్పించి ఎంపిక కొరకు జిల్లా స్థాయిలో ఎంపికల కొరకు ఈనెల 16 నుండి 18 వరకు జరుగు ఎంపికలలో హాజరుకావాలని ఆయన అన్నారు. అలాగే ఈ నెల 28 నుండి 30 తేదీలలో జరిగే తుది ఎంపికలు బ్యాటరీ టెస్ట్ (9 అంశముల) కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు, భద్రాద్రి జిల్లా విద్యార్థులు వారి నివాస ప్రాంతమునకు దగ్గర ఉన్న ఏదైనా మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని, కచనపల్లిల నందు హాజరు కావాలని, ఇట్టి తొలి ఎంపికల నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ ఎంపికల కొరకు తదుపరి సమాచారం కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి, ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, భద్రాద్రి జిల్లాల ప్రధానో పాధ్యాయులను సంప్రదించాలని ఆయన అన్నారు. కావున సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇట్టి విషయాన్ని గమనించి, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికులకు హాజరు అగునట్లు చూడాలని ఆయన అన్నారు.

## హోలీ పండుగ శుభాకాంక్షలు

### డాక్టర్ రాజశేఖర్ రెడ్డి - బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు



నేటి శుభోదయ వికారాబాద్ 03 మార్చి : భారతీయ సంస్కృతిలో ఐక్యత, ఆనందం, ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగ సందర్భంగా యావత్ హిందూ బంధువులకు, సోదర సోదరీమణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. హోలీ పండుగ మన సమాజంలో సత్సంబంధాలను మరింత బలపరిచే వేడుక అని ఆయన పేర్కొంటూ, ఈ సందర్భంగా అందరూ ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుతూ, ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. హోలీ అనేది కేవలం రంగుల పండుగ మాత్రమే కాకుండా మన మధ్య ఉన్న విభేదాలను మరచి, ప్రేమతో, స్నేహభావంతో ముందుకు సాగాల్సిన సందేశాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి కోరుకున్నారు. ఈ పండుగ సందర్భంగా సమాజంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడాలని, పరస్పర గౌరవం పెరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉద్యోగ సమయంలో దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలి

### పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగ సమయంలో దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ (పిఆర్ పిఏ) ఖమ్మం జిల్లా శాఖ కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో రోటరీ నగర్ లో నివాసముంటున్న పెన్షనర్స్ కు పి ఆర్ పి ఏ సభ్యత్వాన్ని పంపిణీ చేశారు. అనంతరం జరిగిన పి ఆర్ పి ఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు. పిఆర్సి ను వెంటనే ప్రకటించి, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపి పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, ఎం సీతారామయ్య, వి. జగన్మోహన్రావు, జి ఎస్. నారాయణ , పి. కొండలరావు, కొత్త శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రంగుల హోళీ సంబరాల్లో రాజస్థాన్ సమాజ్

### - కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్



మల్కాజ్గిరి, మార్చి 3:**(నేటి శుభోదయ):** హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని రాజస్థాన్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగుల సంబలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. సంప్రదాయ వేడుకలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ పాల్గొని సభ్యులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌహార్దత పెంపొందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పుక్ రాజ్ చౌదరి, నారాయణ్ చౌదరి, కిషోర్ చౌదరి, ఎన్.ఆర్. చౌదరి, సౌరుక్ చౌదరి, ప్రకాష్ చౌదరి తదితర ప్రముఖులు సతీసమేతంగా పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాల్గొన్న సభ్యులు పరస్పరం రంగులు2 చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. సంప్రదాయ విందుతో కార్యక్రమం ముగిసింది.

# మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కు ఘన సన్మానం





వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా నిమతులైన కట్ల సంతోష్ ను మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు, 13వ వార్డుకు చెందిన ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి, కేకులు కట్ చేసి, శాలువాలతో సన్మానించారు. యువకుడిగా స్థానిక శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ కట్ల సంతోష్ కు వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చేసే అవకాశం కల్పించి మంచి నిర్ణయం తీసుకున్నారని వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎప్పుడు కట్ల సంతోష్ అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చటంలో ముందుండాలని వారి ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో చెరుకూరి పుష్పావతి, పైడిపల్లి జ్యోతి, చెరుకూరి రాధిక, బొల్లెపల్లి సుధారాణి, జేష్ఠ జ్యోతి, ఈదర నీలిమ, దండాల నాగమణి, కొరివి పద్మ, కర్నాటి వాని, పుంజునూరు రజిత, ఈదర కళావతి, 13వ వార్డుకు చెందిన మహిళలు మాదినేని నాగరాణి, ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కట్ల సంతోష్ యువత మహిళల ఆధ్వర్యంలో హోలీ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందో చాలు మధ్య హోలీ పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోశం కళ్యాణి, తోట పుష్ప, బీరెల్లి మంగమ్మ, ఎస్కే షాహిన్, పఠాన్ ఫరీదా, బుడిగి రాధమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

# రెండు గంజాయి కేసుల్లో నిందితుడికి జైలు శిక్ష

ఖమ్మం, నేటి శుభోదయ ::: రెండు వేర్వేరు గంజాయి కేసుల్లో నిందితుడికి ఒక్కొక్క కేసులో ఏడాది జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె.ఉమాదేవి తీర్పు చెప్పారు. కొత్త లంకపల్లి గ్రామం పెనుబల్లి (ఎం) ఖమ్మం జిల్లాకు చెందిన ఫ్యాన్సీ మెటీరియల్ వ్యాపారి బోయిన వెంకటరమణ (62 సం,) పై 2024, 2025 లో వియం.బంజరా పోలీస్ తనిఖీలలో గంజాయితో పట్టుబడిన బోయిన వెంకటరమణ ను విచారించగా గంజాయి తాగే అలవాటు ఉన్న నిందితుడు తన గ్రామం లంకపల్లి నుండి భద్రాచలం వెళ్ళి అక్కడ కొన్ని రోజులు ఉండి అక్కడ నుండి కురమనూరు గ్రామం, కలిమేరు మండలం, మల్కనగిరి జిల్లా, ఒరిస్సా రాష్ట్రం వెళ్లి గంజాయి కొనుగోలు చేసి వియం. బంజారా పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న పొట్లాలుగా చేసి విక్రయించేవాడని గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఎన్ డిపిఎస్ , 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన విచారణ అధికారలు ఇన్స్పెక్టర్ ముత్తులింగం , ఎస్సై వెంకటేష్ , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ సైదులు, రామారావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (ఎస్ ఐ) ) హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

### ఊబకాయం-నిద్రలో శ్వాస ఆడకపోవడం సమస్యకు

# దంత వైద్యమే సమర్థ పరిష్కారం....

### దవడ సమతుల్యత, కండరాల సడలింపుతో

### శ్వాసనాళ విస్తరణ సాధ్యం: డా. ఎస్. ఎస్. నారాయణ



నేరేడ్ మెట్,మార్చి 3:**(నేటి శుభోదయ):** ప్రపంచ స్థూలకాయ దినోత్సవం సందర్భంగా ఊబకాయం వల్ల పెరుగుతున్న అవరోధిత నిద్ర శ్వాస ఆప్నియా (ఒబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా -- ఓఎస్ఏ) సమస్యపై దంత వైద్య రంగం కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రముఖ దంత వైద్య నిపుణుడు డా. ఎస్. ఎస్. నారాయణ (బీడీఎస్, పీజీడీఎంఎల్ఎస్) తెలిపారు. శరీరంలో అధిక కొవ్వు మెడ, గొంతు ప్రాంతాల్లో పేరుకుపోవడం వల్ల నిద్ర సమయంలో పై శ్వాసనాళం కుంచించుకుపోయి శ్వాస ఆడకపోవడం జరుగుతుందని ఆయన వివరించారు. "కేవలం బరువు తగ్గించడం మాత్రమే పూర్తి పరిష్కారం కాదు. దవడ నిర్మాణం, పళ్ల అమరిక, కండరాల ఒత్తిడి కలిసి పై శ్వాసనాళ స్థిరత్వంపై ప్రభావం చూపుతాయి" అని డా. నారాయణ స్పష్టం చేశారు. రాత్రివేళ పళ్లను బిగించి రుద్దే అలవాటు (బ్రక్సిజం) కారణంగా దవడ కండరాలు అధికంగా పనిచేసి దీర్ఘకాలంలో దవడ వెనుకకు సడలిపోవడం, నాలుక వెనక్కి జరగడం జరుగుతుందని తెలిపారు. దీని వల్ల గొంతు మార్గం సన్నగిల్లి నిద్రలో శ్వాస ఆడకపోవడం తీవ్రమవుతుందని చెప్పారు. అధునాతన డిజిటల్ పరికరమైన టి-స్కాన్ సాంకేతికత ద్వారా పళ్లపై పడే ఒత్తిడి, అసమాన స్పర్శలను ఖచ్చితంగా గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక డీ-ప్రోగ్రామర్ పరికరాల సహాయంతో కండరాలను సడలించి సహజ దవడ స్థితిని పునరుద్ధరించడం ద్వారా శ్వాసనాళంపై ఒత్తిడి తగ్గించవచ్చని వివరించారు. నిద్ర పరీక్ష (పాలీ సోమనోగ్రఫీ) నివేదికల ఆధారంగా దవడను స్వల్పంగా ముందుకు తీసుకువచ్చే మాండిబ్యులర్ అడ్వాన్స్‌మెంట్ పరికరాలు (ఎంఏడీ) వినియోగించడం ద్వారా శ్వాసనాళం విస్తరించి రాత్రివేళ శ్వాస ఆడకపోవడం సమస్యను తగ్గించవచ్చని తెలిపారు. దవడ సమతుల్యతను పునరుద్ధరించడం, కండరాల సౌమ్యతను మెరుగుపరచడం వంటి దంత చికిత్సలు పై శ్వాసనాళ ప్రతిఘటనను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. "ఊబకాయం--నిద్ర శ్వాస సమస్యకు సమగ్ర వైద్యం అవసరం. బరువు నియంత్రణతో పాటు చెవి--ముక్కు--గొంతు నిపుణులు, నిద్ర వైద్యులతో సమన్వయం చేసుకుంటే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి. శరీర బరువు తగ్గించడం ఎంత ముఖ్యమో, దవడ సమతుల్యత--కండరాల సమన్వయం--శ్వాసనాళ స్థిరత్వాన్ని పునరుద్ధరించడం కూడా అంతే ముఖ్యం" అని డా. ఎస్. ఎస్. నారాయణ స్పష్టం చేశారు.

# నేడు జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ

### అనంతపురం ప్రెస్ క్లబ్ నందు పంపిణీ కార్యక్రమం

### మచ్చా రామలింగారెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

అనంతపురం, నేటి శుభోదయ ::: అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తారీఖున ఉదయం 10 గంటలకు ఉచిత హెల్మెట్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అని రామలింగారెడ్డి తెలిపారు. హెల్మెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. వర్కింగ్ జర్నలిస్టులు గమనించగలరు వారు మాత్రమే సమావేశానికి రావాలి. హెల్మెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న జిల్లావ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ కి వచ్చి వారి హెల్మెట్లు తీసుకొని పోగలరు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం : జివి





ఖమ్మం, నేటి శుభోదయ ::: అంబేద్కర్ భవన్, ఖమ్మం లో ఉచిత వైద్య, అవగాహన శిబిరం వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన నిరాశ్రయ కుటుంబాలు, వారి పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన నిరాశ్రయ కుటుంబాలు, వారి చిన్నారుల కోసం ఉచిత వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా ప్రజలను పరిశీలించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు,



ప్రాథమిక రక్తపరీక్షలు, ఇతర పరీక్షలు నిర్వహించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులు, మహిళల ఆరోగ్య సమస్యలు, వృద్ధుల దీర్ఘకాలిక వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి వైద్య నిపుణులు చే వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా డా. జి. వెంకటేశ్వర్లు (జి.వి.) మాట్లాడుతూ "సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్య సేవలు అందించడం మన సామాజిక బాధ్యత అని తెలిపారు. నివాసం కోల్పోయిన కుటుంబాలకు వైద్య సహాయం మాత్రమే కాకుండా, ఆరోగ్య అవగాహన కూడా అత్యంత అవసరం అని వివరించారు. ఇలాంటి శిబిరాలను నిరంతరం నిర్వహిస్తాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ యేదుకొండలు, డాక్టర్ కృప, డాక్టర్ హనుమంత్ రావు, నరేష్, కిరణ్, అరుణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొని సేవలందించారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలనే సంకల్పాన్ని వైద్య బృందం వ్యక్తం చేసింది. వైద్య సేవే మానవ సేవ , ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధి చెందిన సమాజం అని డాక్టర్ జి. వెంకటేశ్వర్లు (జి.వి.) తెలిపారు.

# ఆనందోత్సాహాలతో హోళీ పండగ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆనందోత్సవాల తో హోలీ వేడుకలను మంగళవారం ఖమ్మం నగరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్యారడైజ్ మిత్రులు ఉదయం వాకర్స్ పారడైజ్ ప్రాంగణంలో వాకర్స్ మిత్రులందరూ కలసి కోలాహాలంగా రంగులు జల్లుకుంటూ





ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో యలమద్ది వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు , రవి కిరణ్ , లింగం సతీష్ , వేణుమాధవ్ , కొల్లు రఘు, జి రమేష్ , చావా రాము ,డాక్టర్ శివరామకృష్ణ, కత్తి నెహ్రూ ,బండి విష్ణు, వైకుంఠం శ్రీనివాస్, ఏలూరి కోణార్, ఉపేందర్ రెడ్డి, శోభ, గణేష్, నాగరాజు, రవికుమార్ మరియు పెద్ద సంఖ్యలో వాకర్స్ మిత్రులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా ఘనంగా హోలీ వేడుకలు

### హోలీ రంగుల కేళి అంటూ పెద్ద చిన్న యువత చిందులు

### హోలీ వేడుకల్లో వైస్ చైర్మన్ కట్ల సంతోష్



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో పట్టణంలో సాంప్రదాయ బద్ధంగా హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు. వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను సంతోషంగా ఆనందంగా చిన్న పెద్ద తేడా లేకుండా హోలీలో యువత హోలీ ఉత్సవాల్లో ఉత్సాహంగా ఉల్లాసంగా కూలీలు జరుపుకున్నారు. ముఖ్యంగా మండల లోని యువత జోష్ తో హోలీ సంబరాల్లో మునిగి తేలారు. వయసుతో సంబంధం లేకుండా రంగుల పండుగ



నిర్వహించారు. వైరా పట్టణంలో యువకులు చిన్నారులు తీన్మార్ డాన్సులతో ధూమ్ దాముగా అందరూ కలిసి కేకలు, కేరింతలు రంగులు జల్లుకుంటూ అందరూ ఒకచోట చేరి హోలీ రంగులు పూసుకుంటూ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ తమ స్నేహితులతో హోలీ హోలీ రంగుల కేళీ అంటూ హోలీ పాటలు పాడుకుంటూ ఆనందంగా సంబరంగా రంగుల వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని విప్పలమడక, గొల్లపూడి, తాటిపూడి, రెబ్బవరం, సిరిపురం, వైరా మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డు లో ఇందిరమ్మ కాలనీ చెందిన యువకులు రంగుల పండుగను వార్డులో ఘనంగా జరిపారు. 13వ వార్డులో స్థానిక యువత మహిళలు యువకులు పెద్ద చిన్న తరతమ భేదం లేకుండా రంగులు చల్లుకొని బకెట్లకొద్దీ రంగు నీళ్లతో చల్లుకొని సంబరాలు చేసుకున్నారు. సోమవారం కామ దహనం మంగళవారం హోలీ పండుగ జరుపుకున్నారు. వైరాలోని 20 వార్డుల్లో కౌన్సిలర్లు నూతన ఉత్సాహంలో హోలీ సంబరాలు మిన్నంటాయి. హోలీని కామన పున్నమి అని పిలుస్తారు. సాధారణంగా హోలీ శీతాకాలంలో చివరలో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో పాల్గొన్న మాసం పౌర్ణమి రోజున వస్తుంది. కొన్ని రోజుల తర్వాత పాల్గొన్న బహుళ పంచమి పండుగ ముగిస్తారు. వసంత రుతువు ప్రారంభం కావడంతో చెట్లు ఆకులు ర్యాలీ చిగురిస్తాయి. ఈ కాలంలో చెట్లు వివిధ రకాల పూలు పూసి మొదలగు చెట్లు పూలు ఎర్రగా అందంగా కనిపిస్తాయి. సహజ సిద్ధమైన రంగులు తయారు చేసుకుని ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీని జరుపుకుంటారు. మన జీవితం రంగులు మయం కావాలని ఎన్ని కష్టాలు నష్టాలు బాధలు కన్నీళ్లు ఒడిదుడుకులు ఎన్ని వచ్చిన ఎదుర్కొంటూ జీవితంలో నిలబడితే మన జీవితమంతా రంగులు మాయం అవుతుందని పెద్దలు చెబుతుంటారు. భారతదేశ సంస్కృతిలో భాగం హోలీ అని హిందూ ధర్మంలో పండుగకు పరమార్థం ఉంటుందని అంటారు. బాలకృష్ణుని పాల్గొనమాసంలో పూర్ణిమ తిథులలో వేసినట్లు పురాణాలు చెబుతున్నాయి. హోలీ రోజున శ్రీకృష్ణుడు ప్రతిమను ఉయ్యాలో పెట్టి రంగుల పూలి మినట్లుగా కూడా చెబుతుంటారు. హోలీ పర్వదిన సందర్భంగా హిందూ సాంప్రదాయంగా దేవాలయాలు పూజలు నిర్వహించారు.

**హోలీ సంబరాల్లో వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

13వ వార్డులో హోలీ పండుగ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ హోలీ వేడుకలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిపై వెలుగు చెడుపై మంచి దుఃఖంపై ఆనందం సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైయస్ జగన్‌ను కలిసిన

### తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### కుమారుడి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



తాడేపల్లి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆయన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వైయస్ జగన్‌కు అందజేసి, వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు. వైయస్ జగన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## దామోదర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న

### కాకి ఈశ్వర్ ముదిరాజ్

### రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 03:) : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గగన్ పహాడ్ లో తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి . దామోదర్ గౌడ్ పుట్టినరోజు వేడుకల జరిగాయి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ బార్అండ్‌రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పి రాజు గౌడ్. రాష్ట్ర కార్యదర్శి నర్సింగ్ రావు రాష్ట్ర కోశాధికారి మోహన్. ఆంజనేయులు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్. వెంకటేష్ గౌడ్. మహేశ్వరం మండల ముదిరాజ్ సంఘం నాయకులు గదగుడి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు గద గూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. అనంతుల భాస్కర్ రెడ్డి.గడ్డం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న కాకి ఈశ్వర్ ముదిరాజ్

### రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్




(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 03:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం భగవతిపురం ఆవేర్ మాధవన్ జి మల్టీస్పెషల్టి హాస్పిటల్ చైర్మన్ మనవరాలు అనన్యలక్ష్మి మరియు మనుమడు రాజా స్వాతిక్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న తెలంగాణ ముదిరాజ్ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మరియు కోళ్ల పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్. ఉప్పుగడ్డ సర్పంచ్ రాజు నాయక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరాజ్ సంఘం మండల నాయకులు గదాగూటి జంగయ్య ముదిరాజ్ .కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. గడ్డం నారాయణరెడ్డి కోళ్ల పడకల్ గ్రామపంచాయతీ సభ్యులు రమేష్. అనిల్. మూడవత్ తులసి రామ్. శంకర్. తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ లో ఘనంగా హోలీ పండుగ సంబరాలు



గజ్వేల్, 03 మార్చ్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అందులో భాగంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి హోలీ పండుగ వేడుకల్లో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



తెలుపుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ను అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని అలాగే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వకీల్‌పల్లె ఫ్లాట్స్‌లో

### రెండు నూతన మినీ ట్రాన్స్‌ఫార్మర్‌ల ప్రారంభం

### సర్పంచ్ చిందం మహేష్



మంథని/రామగిరి,మార్చ్ -03 నేటి శుభోదయ: మంథని డివిజన్ రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్‌పల్లె ఫ్లాట్స్‌లో పెరుగుతున్న విద్యుత్ లోడ్ కారణంగా తలెత్తుతున్న తక్కువ వోల్టేజ్, తరచూ పవర్ కట్స్ సమస్యలను స్థానిక ప్రజలు పన్నూర్ గ్రామ సర్పంచ్ శ్రీ చిందం మహేష్ దృష్టికి



తీసుకువచ్చారు. సమస్యపై వెంటనే స్పందించిన సర్పంచ్ గారు విద్యుత్ శాఖ అధికారులైన ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి, ఏడీఈ వంగల వెంకటనారాయణలతో చర్చించారు. సర్పంచ్ సూచన మేరకు అధికారులు ప్రదేశాన్ని పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టారు. వకీల్‌పల్లె ఫ్లాట్స్‌లో రెండు నూతన 25 కే.వి మినీ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసి ఈ రోజు సర్పంచ్ చిందం మహేష్, ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి, ఏడీఈ వంగల వెంకటనారాయణ కలిసి ప్రారంభించారు. ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు వల్ల విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు లో వోల్టేజ్ సమస్యలు తగ్గి, ముఖ్యంగా వేసవి కాలంలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎటువంటి రాజీ లేకుండా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ చిందం మహేష్ పేర్కొన్నారు. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ భూమయ్య, లైన్ మెన్ శివప్రసాద్, జె ఎల్ ఎం ప్రభాకర్, వకీల్‌పల్లె ఫ్లాట్ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో జూలపల్లి-షాద్‌నగర్ ప్రజాప్రతినిధుల భేటీ

### ఒకే ఊరి బిడ్డలు.. రెండు వేర్వేరు హోదాలు

### జూలపల్లి అభివృద్ధిపై చర్చ - షాద్‌నగర్ కౌన్సిలర్ -సంతోషీబాయిని కలిసిన సర్పంచ్ శేఖర్ యాదవ్



నేటిశుభోదయ:తలకొండపల్లి : తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ సొంత ఊరిపై మమకారం,గ్రామాభివృద్ధిపై" కాంక్షతో ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఒకచోట చేరి పలు కీలక అంశాలపై చర్చించారు.షాద్‌నగర్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన సంతోషీబాయి,చందులాల్‌ను, జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.షాద్‌నగర్‌లోని వారి నివాసంలో జరిగిన ఈ భేటీలో జూలపల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు కూడా పాల్గొన్నారు.సొంత గడ్డపై మమకారం కౌన్సిలర్ సంతోషీబాయి చందులాల్ మూలాలన్నీ జూలపల్లి గ్రామంలోనే ఉన్నాయి.ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్,జూలపల్లి గ్రామస్తులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి,గ్రామాభివృద్ధిపై చర్చించారు.ప్రముఖుల సమక్షం ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు జూలపల్లి గ్రామానికి చెందిన శివ లాల్,చిలుకుల వెంకటేష్ ప్రజాపతి,మట్ట బాలకృష్ణ గౌడ్ మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సంతోషీబాయిచందులల్ దంపతులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

# ఘనంగా హోలీ సంబరాలు ...



ఏన్కూరు.( నేటి శుభోదయ):: ఏన్కూర్ మండల కేంద్రంతో పాటు గార్ల ఒడ్డు, తూతక లింగన్నపేట, రేపల్లెవాడ, భగవాన్ నాయక్ తండ, హిమామ్ నగర్, తిమ్మారావుపేట



తదితర గ్రామాల్లో మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువతీ,యువకులు రంగులు జల్లుకుంటూ కోలాహలంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ముఖ్యంగా చిన్నారులు రకరకాల రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. కుల మతాలకు అతీతంగా జరుపుకునే హోలీ పండుగ కావటంతో అందరు కలిసికట్టుగా జరుపుకున్నారు.

## ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు



గజ్వేల్, 03 మార్చి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం డబుల్ బెడ్ రూమ్ లలోని బృందావన్ కాలనీలో హోలీ సంబరాలను కాలనీవాసులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు, హోలీ పండుగ మనలో ఐక్యత, స్నేహభావం, సహకారం పెంపొందించే పండుగ అని, ఈ పండుగ మీ కుటుంబాలలో ఇంద్రధనస్సులోని ఏడు రంగుల్లాగా మీ జీవితాల్లో శాంతి, సమృద్ధి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అందరూ ఉండాలని ఆకాంక్షించారు. అలాగే బృందావన్ కాలనీలో ఉన్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని సమస్యలను పరిష్కరించాలని హోలీ పండుగ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రం, రాములు, చెన్న వెంకటేశం, జూపల్లి శ్యామ్ కుమార్, ప్రభాకర్, శివ,అశోక్, రాకేష్, చారీ, షాదుల్, శ్రీనివాస్, విశాల్, సాయి, నవీన్, స్మైలీ నర్సింహ,వెంకట్ లు పాల్గొన్నారు.

## పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- దమ్మపేట మండలంలోని నూతనముగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు 290 మందికి పరిపాలన పరంగా వారి భాధ్యతలు, నూతన పంచాయితీ రాజ్ చట్టం- 2018, గ్రామ పంచాయితీ పరిపాలన వ్యవహారాలు, అభివృద్ధి మొదలగు విషయముల పై అవగాహన కల్పించుటకు శిక్షణ కార్యక్రమములు మల్లారం గ్రామం, రైతు వేదిక నందు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే 5 రోజుల శిక్షణ కార్యక్రమము కు 1. ఆకినేపల్లి, 2.అల్లిపల్లి, 3.అంకంపాలెం, 4.ఆర్లపెంట, 5. బాలరాజుగూడెం 6.దమ్మపేట, 7.గండుగులపల్లి, 8.గణేష్ పాడు, 9.గున్నేపల్లి, 10.జగ్గారం పంచాయతీలకు చెందిన 92 మంది మార్చి 04 వ తేదీ నుండి 08 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. జమేదార్ బంజర్, 2. కొమ్ముగూడెం, 3. లింగాలపల్లి, 4. మల్కారం, 5. మందలపల్లి, 6. మారప్పగూడెం, 7. మొద్దులగూడెం, 8. మొండివర్రె, 9. ముష్టిబండ, 10.నాచారం గ్రామ పంచాయతీలకు చెందిన 100 వార్డు సభ్యులు మార్చి 09 వ తేదీ నుండి 13 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. నాగుపల్లి, 2. పార్కలగండి, 3. పట్వారిగూడెం, 4. పెద్దగొల్లగూడెం, 5. పూసుకుంట, 6. రాచూరుపల్లి-లచ్చాపురం, 7. సీతారాంపురం, 8. శ్రీరాంపురం, 9. తాటిసుబ్బన్నగూడెం, 10. తొట్టిపంపు, 11. వడ్లగూడెం గ్రామ పంచాయతీలకు చెందిన 98 వార్డు సభ్యులు ఏప్రిల్ 06 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగే శిక్షణ తరగతులలో పాల్గొనాలి అని, హాజరయ్యే వార్డు సభ్యులు రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఆధార్ కార్డు కి అనుసంధానమైన మొబైల్ నెంబర్ ఉండాలి అని, గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమములో 5 రోజులు తప్పని సరిగా హాజరు అగుటకు పంచాయితీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలి అని దమ్మపేట మండల పరిషత్ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## రూ 5 కోట్ల ఎర్రచందనం, మూడు వాహనాలు స్వాధీనం




అమరావతి, నేటి శుభోదయ ::: రూ 5 కోట్ల విలువైన 8 టన్నుల బరువు గల 195 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలు స్వాధీనం, 8 మంది అంతర రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్ కర్నాటక లోని మారుమూల ప్రాంతంలో కోళ్ల ఫారం చాటున సినీ ఫక్కీ లో స్మగ్లింగ్ చేస్తున్న వారిని పక్కా ప్రణాళిక తో పట్టుకున్న టాస్క్ ఫోర్సు అధికారులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎస్ పి ఎల్ సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో, ఎస్ పి పి శ్రీనివాస్ పర్యవేక్షణ లో, అడిషనల్ ఎస్పీ జే కులశేఖర్ ఆధ్వర్యం లో ఎప్పటికీ అప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడం జరుగుతుంది.




అందులో భాగంగా టాస్క్ ఫోర్సు క్రైమ్ నెంబర్: 02/2026 కేసులో పరారీ లో వున్న ముద్దాయి ల ఆచూకీ నిమిత్తం, ఇంటలిజెన్స్ వారి సహకారం తో రాబడిన రహస్య సమాచారం మేరకు, నిన్నటి దినం అనగా మార్చి ఒకటిన సాయంత్రం కర్నాటక రాష్ట్రం, హస్సన్ జిల్లా, అర్సికేరిత తాలుకా, సిద్ధాపూర గ్రామము మరియు పోస్ట్, హరత్నాహళ్లి గ్రామము చేరి, కర్ణాటక పోలీసు వారి సహకరం తో సమీపం లో ఉన్న గోడౌన్ చేరగా అప్పటికే అక్కడ మూడు వాహనాలతో కొంత మంది



వ్యక్తులు ఉండగా, వారు పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని చాకచక్యంగా వెంబడించి 8 మంది ని అదుపు లోకి తీసుకోగా మరికొంతమంది పారిపోయారు. అదుపులోకి తీసుకున్న వారిని విచారించి, వారు అందజేసిన సమాచారం మేరకు సమీపంలోని కోళ్ళఫారం లాంటి ఓపెన్ రేకుల షేడ్ ను తనిఖీ చేయగా అందులో 195 ఎర్రచందనం దుంగలు ఎర్రచందనం రీపర్లు, స్క్రాబ్ తో పాటు ఎర్రచందనం అక్రమ రవాణా కి ఉపయోగించిన మూడు వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పరారిలో ఉన్న వారిలో కొందరు ప్రధాన స్మగ్లర్లు ఉన్నట్టు తెలిసింది. స్వాధీనం చేసుకున్న ఎర్ర చందనం దుంగలు, వాహనాల విలువ సుమారు 5 కోట్ల రూపాయలు ఉండవచ్చును. ఈ స్మగ్లింగ్ లో ప్రధాన సూత్రధారులను గుర్తించి వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది. అందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేసు లో ఎర్ర చందనం దొంగలు, వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, 8 మంది స్మగ్లర్లను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడం తో పాటు వారికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుంది. ముమ్ముందు కూడా ఎర్ర చందనం అక్రమ రవాణా నివారణ మరియు స్మగ్లింగ్ చేసే వారి పై కఠిన చర్యలు కొనసాగుతుంది.

## ధర్మారం గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయండి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వేష్



మంథని రూరల్ ,మార్చి- 03 నేటి శుభోదయ: మంథని మండలంలోని ధర్మారం గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుదారి సర్వేష్ గౌడ్ వినతి పత్రం లో కోరారు. మంగళవారం హైదరాబాద్ లో మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన సర్వేష్ మంత్రి తో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని ధర్మారం (గద్దలపల్లి) నుండి జిల్లాలపల్లి గ్రామానికి రోడ్డు అభివృద్ధికి, అలాగే గద్దలపల్లి నుండి రామకృష్ణాపురం వరకు రోడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు గ్రామ అభివృద్ధికి తప్పకుండా నిధులు మంజూరు చేసి రోడ్లను గ్రామాన్ని అన్నిరంగలలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని సర్వేష్ గౌడ్ తెలిపారు. స్పందించిన మంత్రికి సర్వేష్ గౌడ్ గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొయ్యాల రాజమల్లు, కన్నూరి రవి, తోకల మల్లేష్ తదితరులు ఉన్నారు.

## గుర్కా మంగమ్మ అంతక్రియలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ శ్రేణులు

### తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ సియా శ్రీనివాస్ యాదవ్

### బి.ఆర్.ఎస్ యువ నాయకుడు వానరాశి వెంకటేష్



నేటిశుభోదయ తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృ మూర్తి గుర్కా మంగమ్మ సోమవారం మృతి చెందడం జరిగింది.అంతక్రియలు జైపాల్ యాదవ్ స్వగ్రామం చిల్లంపల్లి లో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.అంత్యక్రియలకు హాజరైన తలకొండపల్లి తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, జిల్లాకు ఆప్షన్ మాజీ సభ్యులు ముజీబుర్ రెహమాన్, వెల్జాల్ గ్రామ బిఆర్ఎస్ యువ నాయకుడు వానరాశి వెంకటేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హాజరై పార్థివదేహానికి పూలమాల వేసి గుర్కా మంగమ్మ ఆత్మ శాంతించాలని కోరారు. కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,నరేందర్ గౌడ్,విష్ణువర్ధన్,బిఆర్ఎస్ నాయకులు శివ విజయ్ కుమార్,చంద్రయ్య, శేఖర్, శ్రీకాంత్ బుచ్చయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ మండలం తహసిల్దార్ కార్యాలయానికి భారీ ముడుపులు చెల్లినట్లు గ్రామస్తుల సమాచారం

- నానాజీపూర్ గ్రామ శివారులలో విచ్చలవిడిగా వెంచర్ లో అక్రమ నిర్మాణాలు.
- బిఆర్ఎస్ పార్టీ పేరు చెబితే మండల స్థాయిలో అందరు జంకుతారు
- అనే పేరు ప్రచారం.
- ఉన్నది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధి తీగల కృష్ణారెడ్డి బంధువునని బరితెగింపుతో బెదిరింపులు.
- రేడియల్ రోడ్డు విమానాశ్రయాన్ని చూపించి మాయ చేస్తున్న ఘనాపాటీలు.
- ఐదు వేల రూపాయలకు గజం పలకని స్థలాన్ని 20 వేల చొప్పున విక్రయం.
- హిమాయత్ సాగర్ వరద నీటి కాలువను మూసివేసి దర్జాగా రోడ్ల నిర్మాణం చేస్తున్న పట్టించుకోని పంచాయతీ అధికారులు.





రాజేంద్రనగర్,మార్చి03(నేటి శుభోదయ):శంషాబాద్ మండలం లో 111జివో అమల్లో ఉన్న అధికారులకు అక్రమ సొమ్ము మత్తులో ఎవరు ఎక్కడ కబ్జా చేసిన మాకెందుకులే మాకు భారీగా దండిగా ముడుపులు అందిస్తే మెల్లకన్ను మాదిరిగా సంతకాలు, అనుమతులు ఇచ్చేయడం ఆనవాతిగా మారింది. అక్రమంగా వెంచర్, హిమాయత్ సాగర్ మూసి పరివాహక కాల్వను కబ్జా చేసినందుకు శంషాబాద్ మండలం తహసిల్దార్ కార్యాలయానికి అడ్డదారులు దండిగా ముడుపులు చెల్లించినట్లు నానాజీపూర్ గ్రామ ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే..శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామంలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. సర్వే నంబర్ 240లో ఉన్న దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో మిథున్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి విల్లాల నిర్మాణంతో అరాచకానికి పాల్పడు తున్నారు.ఐదువేల రూపాయలకు చదరపు గజం విలువ చేయనిప్రాంతంలోరేడియల్ రోడ్డును,అంతర్జాతీయ విమానాశ్రయాన్ని, జూకల్ రైల్వే కారిడార్ పేరు చెప్పి 20వేల నుండి 25వేల రూపాయలకు చదరపు గజం చొప్పున భూమిని విక్రయిస్తూ విల్లాల నిర్మాణాన్ని చేపడుతున్నారు. విల్లాలు నిర్మిస్తున్న ప్రదేశానికి రోడ్డు సౌకర్యం కూడా లేకపోవడంతో ననాజీపూర్ నుండి హిమాయత్ సాగర్ లోకి వరద నీరు వెళ్లే కాలువను పూర్తిగా మూసివేసి దానిపై రోడ్డు నిర్మించారు.ఈ విషయమై ప్రశ్నిం చడానికి వెళ్లిన స్థానిక ప్రజాప్రతినిధులపై దౌర్జన్యానికి దిగి తాము ఉన్నది కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నాయకులమని బెదిరిస్తున్నట్లు సమా చారం.కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా లేకుండా విల్లాల నిర్మాణాన్ని చేపడుతున్న సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇప్పటికే 20 కోట్ల రూపాయల వ్యాపారం చేసినట్లు నానాజ్పూర్ గ్రామ ప్రజలు ఇచ్చిన సమా చారం కోకోలుగా వినిపిస్తున్నాయి.ఎలాంటి అనుమతులు లేకుండా హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతంలో అక్రమంగా నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏ క్షణంలో నైనా భారీ భవంతులు ఎత్తివేయడంలో మహా ఘనుడని వినిపిస్తున్నాయి.





నగరంలో కార్పొరేట్ స్థాయిలో కార్యాల యాలను ఏర్పాటు చేసి అమాయక కొనుగోలు దారులను బురిడీ కొట్టించడానికి ఎత్తులు వేస్తున్నట్లు పలువురు గ్రామస్తులు ఇచ్చిన సమాచారం అన్నారు.అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి,మండల పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులు,నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు కోట్లాది రూపాయలు నష్టపోక ముందే అధికారులు కళ్ళు తెరిచి అక్రమ నిర్మాణాలను నిలిపివేస్తే ఎంతో మందికి మేలు చేకూరే అవకాశం వుందన్నారు. లేదంటే అమయాకులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాయాలో పడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అంతేకాకుండా శంషాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయానికి పర్వనల్గా ముడుపులు భారీ స్థాయిలో చేరినట్టు పలువురు గ్రామస్తులు తెలిపిన సమాచారం కోకోలుగా వినిపిస్తున్నాయి.

## ఆంధ్రప్రదేశ్ లో(పిఎం ఏవై -జి ) 2.0 పథకంలో కొత్త ఇళ్లు మంజూరు

### పల్నాడులో 45,348

అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ్ (పిఎం ఏవై - జి ) 2.0 పథకం కింద నిరుపేదలకు కొత్త ఇళ్ల మంజూరు ప్రక్రియ ఊపందుకుంది. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర సహకారంతో ఈ పథకం అమలు జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 10,96, 679 లక్షల దరఖాస్తులు అందినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకం ద్వారా అత్యంత పేదలు వితంతువులు, ఎస్సీ, ఎస్టీ,బీసీ వర్గాలు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. స్థలం లేనివారికి 3 సెంట్ల స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం విడతల వారీగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన (ఫీల్డ్ వెరిఫికేషన్) తుది దశలో ఉంది. కేంద్ర ప్రభుత్వం 60,000 దరఖాస్తులను అనర్హతగా తిరస్కరించారు. మిగిలిన దరఖాస్తులు ఈ ఏడాది మార్చి 3 లోపు తుది ఆమోదం పొందనున్నాయి. ఏప్రిల్ నుంచి మంజూరు పత్రాలు (సాంక్షన్ లెటర్స్) పంపిణీ చేస్తారు.జిల్లాల వారీగా దరఖాస్తుల సంఖ్య చూస్తే అల్లూరి సీతారామరాజు జిల్లా అత్యధికంగా 77,353 దరఖాస్తులతో ముందుంది. శ్రీకాకుళం 75,117తో రెండో స్థానంలో ఉండగా, విశాఖపట్నం అతి తక్కువ 7,433 దరఖాస్తులతో చివరి స్థానంలో ఉంది.

#### పూర్తి జాబితా ఇలా

అల్లూరి సీతారామరాజు 77,353,-శ్రీకాకుళం 75,117, అన్నమయ్య68,508, -అనంతపురం66,969, శ్రీసత్యసాయి 63,586,-నెల్లూరు 60,873,-ఏలూరు 54,234,-చిత్తూరు 50,460,అనకాపల్లి 45,129, పల్నాడు45,348,తిరుపతి 42,813, -ప్రకాశం 41,706, -విజయనగరం 39,559, పార్వతీపురం మన్యం 31,325, కర్నూలు 31,015,వైఎస్సార్ కడప 29,631, కాకినాడ 28,621, కోనసీమ 27,667, గుంటూరు 25,254, తూర్పుగోదావరి 23,676, ఎన్టీఆర్ 22,126, బాపట్ల 21,698, పశ్చిమగోదావరి 16,773, విశాఖపట్నం 7,433.

ఈ గణాంకాలు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో గృహ లోపాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అధిక దరఖాస్తులు అందడం ఆ ప్రాంతాల్లో పేదరికం, గృహ సమస్యల తీవ్రతను సూచిస్తోంది. ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే లక్షలాది కుటుంబాలు పక్కా ఇళ్లతో జీవితాలు మెరుగుపరచుకునే అవకాశం ఉంది. అయితే వెరిఫికేషన్ ప్రక్రియలో పారదర్శకత కీలకం. లబ్ధిదారులు అధికారిక వెబ్‌సైట్‌లు లేదా స్థానిక సచివాలయాల ద్వారా తమ స్టేటస్ చెక్ చేసుకోవచ్చు.

## ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా

### ఎంఈఓ ప్రభాకర్ పదవి విరమణ సన్మానోత్సవ సభ



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర మండల ఎంఈఓ వై ప్రభాకర్ పదవి విరమణ సన్మాన సభ స్థానిక దెందుకూరు రోడ్ లోని శ్రీరస్తు కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. మధిర డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎం. ఈ . ఓ వై ప్రభాకర్ ని ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను పలువురు పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత ,మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ , సీనియర్ వైద్యులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు. మధిర డివిజన్ ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు భట్ల పెనుమర్తి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కరస్పాండెంట్లో భారత్ స్కూల్ అధినేత వెంకట రెడ్డి , నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్ బోనగిరి నారాయణరావు ,శ్రీనిధి స్కూలు కరస్పాండెంట్ బి అంజన్ బాబు, సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ కరస్పాండెంట్ మేడం, సిస్టర్ మేరీ థామస్ అండ్ ప్రిన్సిపాల్ ఆన్ బేబీ, ఠాగూర్ కరెస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి , మధిర డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రధాన కార్యదర్శి జల్ల కృష్ణారావు, కోశాధికారి కాంతాల శ్రీనివాసరావు, దెందుకూరు శారద, పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ ,ఎరుపాలెం ప్రజ్ఞ స్కూల్ నిర్వహికులు శ్యామ్, వివేకానంద స్కూల్ నిర్వాహకులు చంద్రశేఖర్ జీవి అకాడమీ డీన్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## అక్రమ కేసు కొట్టివేత

### ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేసిన ఫస్ట్ అడిషనల్ కోర్టు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత ప్రభుత్వ హయాంలో హిందూ వాహిని కార్యకర్తలపై కేసు గో సంరక్షణ చేస్తుండగా గో రక్షకుల పై పోలీసులు కేసు పెట్టారని హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బోయిన సందీప్ కుమార్ ఆరోపించారు. 2022 లో గత ప్రభుత్వం గో సంరక్షణ చేస్తున్న హిందూ వాహిని కార్యకర్తల పై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు బోయిన సందీప్ కుమార్ తెలిపారు. ఫస్ట్ అడిషనల్ కోర్టు జడ్జి ఈ రోజు 8 మంది హిందూ వాహిని కార్యకర్తలను నిర్దోషులు గా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చారు. ధర్మ రక్షణ కోసం కృషి చేస్తున్న హిందూ వాహిని కార్యకర్తల మీద కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు. అందుకే ప్రజలు గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని, ఎవరైనా ధర్మ రక్షణకు సాయం చేయకపోయిన పర్వాలేదు కానీ ధర్మ రక్షణ చేసే వారికి హాని చేయకూడదని సూచించారు. ఇది ముమ్మాటికి అక్రమ కేసేనని ఈ కేసులో నిర్దోషులుగా కోర్టు తీర్పు చెప్పడంతో గత ప్రభుత్వం పై తాము విజయం సాధించినట్లే అవుతుందన్నారు. నోరు లేని మూగ జీవాలైన ఆవుల సంరక్షణ కోసం పోలీసులు కృషి చేయాలని కోరారు. ఈ కేసులో నిర్దోషులుగా హిందూ వాహిని జనరల్ సెక్రటరీ తలారి సాయి కార్తీక్, గవ్వలరాజు గణేష్, గోనెల రాజ్ కుమార్, మేకల దేవేందర్, ఉపేందర్ రెడ్డి, గోనెల హనీష్, బోయినపల్లి చంద్రశేఖర్ విడుదలయ్యారు.

## ఐక్యతకు ప్రతీకగా హోలీ... స్నేహభావం పెంపొందిద్దాం: కరుణాకర్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలంలోని తొమ్మిది రేకుల గ్రామంలో హోలీ పండుగను ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ యువతతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా బీసీ కరుణాకర్ రెడ్డి యువకులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు. గ్రామమంతా రంగుల సందడితో కళకళలాడింది.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ..హోలీ పండుగ హిందూ సంప్రదాయాల్లో ఒక ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు. సమాజంలో స్నేహభావం, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించడంలో హోలీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యువత సాంప్రదాయాలను కాపాడుతూ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిట్టి రెడ్డి వెంకటరెడ్డి, గుత్తి శేఖర్, మురళీధర్ గౌడ్, నిరంజన్, సుభాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పర్వతాలు, శ్రీశైలం, సత్తయ్య, మల్లేష్, హరి కిషోర్, చెన్నయ్య, రమేష్, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 6 వ వార్డులో ఘనంగా హోలీ పండుగ సంబరాలు



**గజ్వేల్, 03 మార్చి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 6 వ వార్డ్ లో మంగళవారం హోలీ పండుగ వేడుకలు స్థానిక కౌన్సిలర్ బొగ్గుల స్వప్న సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, చిన్న పెద్ద తేడా లేకుండా 6 వ వార్డులో అందరూ సమిష్టిగా హోలీ పండుగ వేడుకలు నిర్వహించుకుని ఒకరిపై ఒకరు రంగుల చల్లుకున్నారు ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వప్న సురేష్ మాట్లాడుతూ, అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, ఇంద్రధనస్సులో ఉండే ఏడు రంగుల వలె మీ అందరి జీవితాలు రంగుల మాయం కావాలని కోరుకుంటూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో 6 వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు**

## ప్రభుత్వ ఆలోచనలు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయండి

ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్లతో
రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ తదితర జిల్లా కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఈ సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేర్చవలసిన బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పని చేయాలని కలెక్టర్లకు దిశ నిర్దేశం చేశారు. ఐఏఎస్ అధికారుల కెరీర్లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని అన్నారు. ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజాకేంద్రంగా పాలన సాగాలని , ప్రజలకు మేలు చేసే పనులనే జిల్లా పాలకులుగా చేపట్టాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలుచేసి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఒక టీమ్ లాగా అధికార యంత్రాంగం పని చేయాలన్నారు.

## భూదాన్ నిర్వాసితులను ఇండ్లలోకి పంపే వరకు పోరాటం చేస్తాం

తుమ్మల,శ్రీనివాస్ రెడ్డి ,భట్టి పేదల పక్షమే అంటే మా పోరాటం లో భాగస్వామ్యం కావాలి
బీసీ , ఎస్సీ , ఎస్టీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విషాదారన్ మహరాజ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్ల భూదాన్ భూమిలో నిరాశ్రయులైన బాధితులను అంబేద్కర్ భవన్లో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజు పరామర్శించారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కూల్చబడిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మీరు ధైర్యం గా ఉండాలని అన్నారు . బాధితులందరూ సంఘటితంగా ఉండి అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని వేసి నిర్వాసితులకు వెలుగుమట్లలోనే ఇల్లు కట్టించే వరకు న్యాయపరమైన ప్రజాస్వామ్య పోరాటం కొనసాగిస్తామని పోరాట కమిటీని అన్ని పార్టీల తో ఏర్పాటుచేసి పేదలకు ఇండ్లు కట్టించి వారినీ ఇండ్లలోకి పంపించేంతవరకు వెనకడుగు వేసేది లేదని బీసీ ఎస్సీ ఎస్ టి రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహరాజ తెలియజేశారు . అగ్రవర్ణ ఆధిపత్యంలో బీసీ





ఎస్సీ ఎస్టీ ప్రజలకు నిలవా నీడ లేకుండా చేసిన ప్రభుత్వం దోషిగా నిలబడిందని వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పొడకంటి రాంబాబు , ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు , కో కన్వీనర్లు జక్కుల రాజేష్ , కటకం వెంకటలక్ష్మి , వీర్నారీ మహిళ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఆర్ దేవి , ఆంటోనీ సురేష్ , కొర్లపాటి వీర రాఘవులు , నాగేశ్వరావు , నర్ల శేషయ్య ముదిరాజ్ , రావుల హనుమంతరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

## మల్లు ఇంట పెళ్లి సందడి అతిరథ మహారధుల కోసం వేడుక ఏర్పాట్లు

స్వయంగా పర్యవేక్షించిన భట్టి సతీమణి నందిని, కేఎల్ఆర్, గిడుగు
జీఎంర్ అరేనా - శంషాబాద్ లో ఈనెల 5న భట్టి వారి వివాహా మహోత్సవం



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 03:): రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇంట వివాహా మహోత్సవానికి వచ్చే అతిరథ మహారథుల కోసం సకల ఏర్పాట్లు, విందు, పెళ్లి వేడుకలను సిద్ధం చేస్తున్నారు. ఇవాళ శంషాబాద్ లో జీఎంర్ అరేనా ఫంక్షన్ హాల్ లో ఈనెల 5న జరిగే పెళ్లికి అంగరంగ వైభవంగా ఏర్పాట్లును సిద్ధం చేస్తున్నారు. మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, గిడుగు రుద్రరాజు పర్యవేక్షించారు. ఇవెంట్ మేనేజర్స్ కు పలు సూచనలు చేశారు. వచ్చే సామాన్యులు, కార్యకర్తలు, నాయకులు, వీఐపీలు, ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు వస్తున్నందున్న... ఆహార, వసతి సౌకర్యాలను పరిశీలించారు కాంగ్రెస్ నేతలు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలకు పెళ్లి వేడుకల బాధ్యతలు అప్పగించారు.

## యుద్ధ ప్రాతిపదికన వార్డులో డ్రైనేజీల శుభ్రం

కౌన్సిలర్ మాదినేని సునీత



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మంగళవారం అవార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ డ్రైనేజ్ పూడిక పనులను మున్సిపల్ సిబ్బందితో ముమ్మరం చేశారు .పూర్తిస్థాయిలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన పుడికలను యుద్ధ ప్రాతిపదికన ప్రతిరోజు తీయడం జరుగుతుందని ఆమె అన్నారు ,వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ గజ్జల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## దత్తాత్రే కాలనీలో కామ దహాన వేడుకలు



నారాయణఖేడ్ మార్చి 3 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల గాంధీ చౌక్ వద్ద దత్తాత్రేయ కాలనీవాసులు సోమవారం రాత్రి 8:55 గంటలకు హోళీ పండుగ సందర్భంగా మహాత్మ గాంధీ ముందర నడివీధిలో కట్టెలు పేర్చి సంప్రదాయ పద్ధతి ప్రకారం కామదహానం పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముత్యాల మహేష్ కుమార్ (టీచర్) ముత్యాల సురేష్ కుమార్, సారంగ్, బాలాజీ, శంకర్ ప్లైవుడ్ నారాయణ్ సింగ్, వడ్ల.జ్ఞానేశ్వర్, కమ్మరి మల్లన్న, పూజారి శంకరప్ప, శివయ్య స్వామి పుజారి ముత్యాల కిశోర్ కుమార్,వడ్ల రాములు, కలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవం

## జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక యూనియన్లకు అతీతంగా వేడుక

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని వివిధ జర్నలిస్టు యూనియన్లకు చెందిన సీనియర్, జూనియర్ విలేకరులు, జర్నలిస్టు నేతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తొలుత ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ వేడుకల సందర్భంగా 5 కిలోల భారీ




కేక్‌ను కట్ చేసి జర్నలిస్ట్ లకు పంచిపెట్టారు. స్నేహసౌహార్ద వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ కుటుంబస్ఫూర్తిని ప్రతిబింబించింది. 24 ఏళ్ల ప్రస్థానంలో ప్రెస్ క్లబ్ సాధించిన విజయాలను స్మరించుకుంటూ, సీనియర్ జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకున్నారు. సభలో ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామ




పురుషోత్తం, టీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లెల శిల్ప తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు దేవాలయం లాంటిదన్నారు. బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కార మార్గాలు చూపడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హక్కుల సాధనకోసం యూనియన్లకతీతంగా ఇదే తరహాలో ఐకమత్యంతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్‌తో పాటు గెంటెల కుమార్, ఎలుగోటి వెంకట్, కప్పల మధు, నల్ల రాకేష్, జిల్లెల్ల మల్లేష్, షేక్ సోనియా, చిన్నంశెట్టి రాంబాబు, బుర్ర శ్రీనివాస్ కళ్యాణం, ప్రగాని గోపీచంద్, షేక్ నాగుల్ మీరా, వేల్పుల జ్యోతి, శీలం కరుణాకర్ రెడ్డి, గౌరవరపు జగదీష్ శ్రీనివాస్, మొగిలి నాగేశ్వరరావు, దునక శ్రీనివాసరావు, మద్దెల చిన్ని, టి.బిక్షం, నీరుడు రాంబాబు, పాగ యోనా, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సభ్యులకు భోజన విందు ఏర్పాటు చేశారు.

# అడిగిన సమాచారం ఇవ్వని ఫలితం

## ఐటీడీఏ పీవోకు ఆర్టీఐ నోటీసు

## నేడు కమిషన్ ఎదుట హాజరు కావాల్సిందిగా ఆదేశం

ఖమ్మం , నేటి శుభోదయ ::: దరఖాస్తు దారుడు అడిగిన ఏదైనా సమాచారాన్ని 30 రోజుల కాల వ్యవధిలోనే అతనికి అందించాలనేది సమాచార హక్కు చట్టం నిబంధన. అయితే అధికార యంత్రాంగం మాత్రం ఆర్టిఐ నిబంధనలకు తూట్లు పొడుస్తోంది. కొందరు అధికారులు ఆర్టిఐ దరఖాస్తులను సైతం బుట్టదాతలు చేస్తున్న ఫలితంగా దరఖాస్తు దారులకు సరైన సమయంలో సమాచారం అందడం లేదు. దీంతో ఏకంగా ఆర్టిఐ కమిషన్ జోక్యం చేసుకొని సంబంధిత అధికారులకు మొట్టికాయ వేసి మరి సమాచారం ఇప్పించాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. తాజాగా భద్రాచలం ఐటిడిఏ పీవోను ఆర్టిఐ కమిషన్ ఎదుట హాజరు కావాల్సిందిగా నోటీసులు అందాయి. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామానికి చెందిన తొలుపునూరి దానయ్య ఐటిడిఏలో కార్యకలాపాలపై సమాచారం కోసం 2024 ఫిబ్రవరి నెలలో దరఖాస్తు చేసుకున్నాడు. కాగా అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వాల్సి ఉండగా రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఆ సమాచారం అతనికి అందలేదు. దీంతో అతను ఆర్టిఐ కమిషన్ ను ఆశ్రయించాడు. ఫలితంగా ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడిన కమిషన్ బుధవారం అనగా మార్చి 4వ తేదీన హాజరు కావాల్సిందిగా నోటీసు పంపింది. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో 2007 -08, 2008-09, 2009-10, 2011-2012 డిసెంబర్ వరకు ఐటీడీఏ లో చోటు చేసుకున్న కార్యకలాపాలపై దానయ్య సమాచారం అడిగాడు. భద్రాచలం ఐటిడిఏ పరిధిలో వివిధ శాఖల అధికారులు గిరిజన, ఉప ప్రణాళిక ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి పనులకు ఎన్ని కోట్ల రూపాయలు అడ్వాన్సుగా తీసుకున్నారు.? అలాగే ఎంత మంది అధికారులు తీసుకున్నారు.? వారు తీసుకున్న రూపాయలు వారి హోదాతో సహా పూర్తి సమాచారం ఇవ్వగలరని అడిగాడు. అలాగే సంబంధిత అధికారులు వివిధ విభాగాల్లో అడ్వాన్సుల రూపంలో అభివృద్ధి పనులకు తీసుకున్న కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లుగా యు టీ లైజేషన్ ఏమైనా దాఖలు చేసి ఉన్నారా.? అలా దాఖలు చేసిన అధికారులు ఎంత మంది ఉన్నారు.? అలా దాఖలు చేయని అధికారులు ఎంతమంది ఉన్నారు.? వారి పేర్లు, హోదా తెలపాలని కోరాడు. పైన పేర్కొన్న విధంగా వ్యవసాయ శాఖ, చిన్న నీటిపారుదల శాఖ, జిల్లా గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖల వారీగా అభివృద్ధి పనులకు అధికారులు తీసుకున్న కోట్ల రూపాయల వివరాలు, అందుకు ఖర్చు చేసినట్లుగా చూపే యూసి సర్టిఫికెట్లు, దాఖలా చేసినట్లుగా ఉన్న అధికారుల వివరాలు, చేయని అధికారుల వివరాలను తమరి ధ్రువీకరణతో తెలియజేయాలని ఆర్టిఐ ద్వారా దానయ్య దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఇప్పటి వరకు ఆయన అడిగిన సమాచారం రాకపోవడంతో గత్యంతరం లేని స్థితిలో ఆయన కమిషన్ ను ఆశ్రయించాడు. దీంతో వెంటనే స్పందించిన కమిషన్ బుధవారం ఉదయం 10:30 గంటలకు హాజరు కావాల్సిందిగా ఐటీడీఏ పీవోకు నోటీసు జారీ చేసింది.

## అభినందనీయంగా నేత్రదానం

నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



ఖమ్మంరూరల్, నేటి శుభోదయ ::: ఆ యువతి మరణించినా? తన రెండు కండ్లు మరోకరికి కంటి చూపై ఈ లోకాన్ని చూడబోతున్నాయి. ఇంటి బిడ్డను కోల్పోయి దుఃఖ సాగరంలో ఉన్నపటికీ ఆ తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయం మరొకరికి చూపును ప్రసాదించనున్నాయి. ఏదులాపురంమున్సిపాలిటీ 30వ వార్డుకు చెందిన సోమంచి నరసింహ-గిరిజకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తెకు వివాహం అవ్వగా చిన్న కుమార్తె శ్రీ వల్లి(30) పుట్టుక నుంచే అనారోగ్యానికి గురయ్యింది. తల్లి కడుపులో ఉన్నప్పుడే ఉమ్మ నీరు తాగడంతో బ్రేన్ సమస్య ఏర్పడి మంచానికే పరిమితం అయ్యింది. అటు తర్వాత కొంచెం కొలుకొని, వికాలంగత్వంతో డిగ్రీ ఫస్ట్ ఇయర్ వరకు చదివింది. ఈ నేపథ్యంలో పూర్తిగా ఆరోగ్యం క్షీణించి ఇంట్లోనే ఉంటూ మంగళవారం మృతి చెందింది. కాగా తల్లిదండ్రులు పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా చైతన్యంగా ఆలోచించారు. అన్నం ఫౌండేషన్కు తమ కుమార్తె రెండు కండ్లను దానం చేశారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా




కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 28,30 వార్డుల కౌన్సిలర్లు దండి రంగారావు, దండి శ్రీజ, స్థానికి సిపిఐ నాయకులు గుడివాడ శ్రీను, సురభి సాయి, నాగమణి టీచర్, అయ్యగారు,రమేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలోని శాంతి, ఐక్యత, స్నేహానికి ప్రతీక హోలీ పండుగ

రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో ఉత్సాహంగా మహిళల హోలీ వేడుకలు



పాల్వంచ, నేటి శుభోదయ ::: సమాజంలోని శాంతి, ప్రేమ, ఐక్యత, స్నేహానికి ప్రతీకగా జరుపుకునే పండుగ హోలీ అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. హోలీ పండుగ సందర్భంగా మంగళవారం పాత పాల్వంచ గడియకట్టలోని కొత్వాల స్వగృహంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి నేతృత్వంలో మహిళలు, యువకులు ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. మహిళలు రంగులు చల్లుకుంటూ డాన్సులు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ హోలీ చెడుపై విజయం సాధించిన తరుణమని,





రంగురంగుల సంబరాల వేడుక అని అన్నారు. హోలీ పండుగ అందరి జీవితాలలో రంగులద్ది, సంతోషాలు నింపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మైసమ్మతల్లి దేవాలయం కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, గడదాసు వెంకట్, కోసూరి కిరణ్ కుమార్, కరుకుల సతీష్, రౌతు మల్లేష్, నాగరాజు, బొమ్మకంటి శ్రీను, బొమ్మకంటి వెంకన్న, నర్సింహారావు, లోగాని రామకృష్ణ, శరన్, చారుగుండ్ల మోహన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై కౌన్సిలర్ సమరం

మొన్న స్మశాన వాటిక నేడు ఈదుల చెరువు పరిశీలన
కమిషనర్ దృష్టికి తీసుకెళ్లన్నట్టు వెల్లడించిన శ్రీనాథ్ రెడ్డి



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎన్నో ఏండ్లగా అపరిష్కృతంగా మారిన సమస్యలకు 32 వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పరిష్కార దిక్సూచిగా మారాడు. గెలిచిన రెండవ రోజే ప్రజా సమస్యలపై గలమెత్తి అక్కడి స్మశాన వాటిక సమస్యను మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాడు. అలాగే ఈ మేరకు మంగళవారం తెల్లవారుజామునే అక్కడి ఈదుల చెరువు వద్ద ఇబ్బడి ముబ్బడిగా కేంద్రీకృతమైన సమస్యలపై దృష్టి సారించారు.ఇందులో భాగంగా 32 వార్డ్ లో ఉన్న మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ పంప్ హౌస్ నుండి వచ్చే వాటర్ లైన్ స్టార్టింగ్ పాయింట్ వద్ద లీక్ అయ్యి నీరు వృధాగా పోవటాన్ని గుర్తించారు. అలాగే అక్కడ ఉన్న దారి కూడా నడవడానికి వీల్లేకుండా బురదమయం అయ్యి చెరువు కట్ట మీద వ్యాయామం చేసే పాదాచారులకు కూడా ఇబ్బందికరంగా మారుతుండటాన్ని పరిశీలించారు. అలాగే చెరువు తూము నుండి వెళ్లే నీరు కాలువలు పూడుకుపోవడం వల్ల కేరళ స్కూల్ దగ్గరలో ఉన్న నివాస ప్రాంతమైన ప్రజల ఇళ్ళ ముందు పరిసర ప్రాంతాలలో నీరు నిలిచి మరియు రోడ్డు మీద నుండి నీళ్లు వెళుతుండటం గమనించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురి కావడంతోపాటు గతంలో వెంచర్లు వేయడం వల్ల పూడిపోయిన కాలువను తిరిగి పునర్నిర్మాణం చేపిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా చెరువు కట్ట పైన ఇరువైపులా ఉన్న దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం అక్కడున్న సమస్యలను ఆర్డబ్ల్యూఎస్- ఇరిగేషన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గణపారపు ఉపేందర్, దొంతగాని ఉపేందర్, మామిడాల కిరణ్, సిపిఐ నాయకులు గణపారపు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన విశాల శ్రవణ రెడ్డి

కేక్ కట్ కన్నా అన్నదానం గొప్పది... చాటి చెప్పిన విశాల మాజీ జడ్పీటీసీ



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తన పుట్టినరోజును అర్థవంతంగా జరుపుకున్నారు. నందిగామ బైపాస్ లింగారెడ్డిగూడెం గ్రామ పరిధిలోని (ఎఫ్‌సిఎన్) వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధుల మధ్య సాదాసీదాగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, వారి ఆశీర్వాదాలను స్వీకరించారు. పెద్దల ఆశీస్సులు తనకు మరింత సేవా తపనను కలిగిస్తాయని ఆమె పేర్కొన్నారు. సమాజ సేవే తన జీవిత ధ్యేయమని తెలిపారు.వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి సమయం కేటాయించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు మరియు వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. విశాల శ్రవణ్ రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలను అందుకుంది.



## వైరా ఘనంగా హోలీ సంబరాలు



వైరా, నేటి శుభోదయ ::: వైరాలో హోలీ పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు ,యువత ఆడ మగ అనే తేడా లేకుండా కుటుంబ



సభ్యులతో రకరకాల రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు, చంద్రగ్రహణం వలన ఎక్కువ మంది హోలీ సంబరాల్లో పాల్గొనలేకపోయారు, అయితే బుధవారం నాడు పెద్ద ఎత్తున హోలీ సంబరాలు జరుపుకుంటున్నట్లు పలువురు తెలుపుతున్నారు.

## గుర్కా మంగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

### కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్కా మంగమ్మ మృతి అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా కర్తాల మండలం చెల్లంపల్లి గ్రామంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్కా మంగమ్మ చనిపోయిన విషయం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వగ్రామం కడ్తాల మండలం చెల్లంపల్లి గ్రామ పంచాయతీలో మంగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ సింగ్, వివిధ మండలాల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరు,పాల్గొన్నారు.

## ఖమ్మం లో దేవభక్తిని ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల గోపాలపురం లో హోలీ పండుగను బిఆర్ ఎస్ యువజన విభాగం జిల్లా



అధ్యక్షులు దేశభక్తిని కిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. యువత ఆడ మగ అనే తేడా లేకుండా కుటుంబ సభ్యులతో రకరకాల రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చంద్రగ్రహణం వలన ఎక్కువమంది హోలీ సంబరాల్లో పాల్గొనలేకపోయారు. అయితే బుధవారం నాడు పెద్ద ఎత్తున హోలీ సంబరాలు జరుపుకుంటున్నట్లు పలువురు తెలుపుతున్నారు.

## ఖమ్మం లో ఘనంగా హాస్టల్ డే వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం లోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహం (ఎ) నందు మంగళవారం హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వసతి గృహ సంక్షేమ అధికారిని నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, తెలిపారు. టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో మంచి పేరు తెచ్చుకోవాలని, హాస్టల్ డే కార్యక్రమాలు పిల్లల్లో ఉత్తేజాన్ని నింపుతాయని అన్నారు. టి ఎన్ జి ఓ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షలు లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. హాస్టల్ డే వేడుకను ఘనంగా నిర్వహించిన హాస్టల్ సిబ్బందిని అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి ఓస్ ప్రచార కార్యదర్శి యారామల్ల శ్రీనివాస్, ఏ ఎస్ డబ్ల్యూ ఓ అబ్దుల్ రావుఫ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, టి ఎన్ జి ఓ నాయకులు సువర్జన్ ఫాల్, వసతి గృహ సంక్షేమ అధికారిణి జి.వరలక్ష్మి , టీ.స్టాలిన్, వసతి గృహ సిబ్బంది, తల్లి దండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన

### - మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి




నేటి శుభోదయ వికారాబాద్ 03మార్చి : మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి నివాసంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. రంగుల హరివిల్లు చిందిస్తూ, స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేస్తూ ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా అర్ద సుధాకర్ రెడ్డి ని కలుసుకోవడానికి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటికివద్దకు చేరుకొని హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. పరస్పరం రంగులు చల్లి, సోదరభావంతో పండుగను జరుపుకున్నారు. అర్ద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ స్నేహం, సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సఖ్యత మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ సహజ రంగులతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రహణ సమయంలో మేలు చేసే ధర్భలు

### గ్రహణములు - దర్భలు - విశిష్టత



మంథని, మార్చ్-03 నేటి శుభోదయ: దర్భ గడ్డి ఏ విధంగా ఆవిర్భవించింది? ఏయే సందర్భములలో దర్భని తప్పక ఉపయోగించాలి? దర్భలు మానవ శరీరమునకు ఏ విధంగా ఉపయోగకరం? పురాణములలో దర్భ గురించి తెలిపిన విషయమేమీ? వేమన దర్భను గూర్చి వ్రాసిన పద్యమేమి? మనకున్న పవిత్రమయిన వృక్ష సంపదలలో గడ్డి జాతికి చెందిన "దర్భ" ముఖ్యమయినది. ఈ దర్భలో చాలా జాతులున్నాయి. వీటిలో దర్భ జాతి దర్భను అపరకర్మలకు, కుశ జాతి దర్భను శుకర్మలకు, బర్హిస్సు జాతి దర్భను యజ్ఞయాగాది శ్రౌత క్రతువులకు, శరము (రెల్లు, ఈ పేరు వినగానే నాకు రెల్లుపూల పానుపు గుర్తుకొస్తుంది) జాతి దర్భను గృహ నిర్మాణాలకు వినియోగించాలని ధర్మశాస్త్రాలు చెపుతున్నాయి. దీని ఆవిర్భావం వెనుక అనేక కథలున్నాయి. కొంతమంది దీనిని విశ్వామిత్రుని సృష్టిగా పరిగణిస్తారు. కూర్మ పురాణం ప్రకారం, విష్ణుమూర్తి కూర్మావతారంలో మందర పర్వతాన్ని (క్షీరసాగర మథనం సందర్భములో) మోస్తున్నప్పుడు, ఆ పర్వత రాపిడికి కూర్మము వంటిమీద ఉండే కేశములు సముద్రములో కలిసి అవి మెల్లిగా ఒడ్డుకు కొట్టుకొనిపోయి కుశముగా మారాయనీ, అమృతం వచ్చినప్పుడు కొన్ని చుక్కలు ఈ కుశ అనే గడ్డి మీద పడటం వలన వాటికి అంత పవిత్రత సంతరించుకుంది అనీ చెప్పబడింది. వరాహ పురాణం ప్రకారం, ఈ దర్భలు వరాహావతారములో ఉన్న శ్రీ మహావిష్ణువు శరీర కేశములని చెప్పబడింది. అందువలననే దర్భ గడ్డిని శ్రీ మహావిష్ణువు రూపములని జనులు భావించి భాద్రపద మాసంలో దర్భాష్టమి నాడు వీటికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వీటికి దేన్నయినా శుద్ధి చేసే శక్తి ఉందని నమ్మిక. ఈ నమ్మకాన్ని నిజం చేస్తూ శాస్త్రవేత్తలు వీటిని విరేచనాలు, రక్తస్రావం, మూత్రపిండాలలో రాళ్ళు, మూత్రవిసర్జనలో లోపాలు మొదలయిన వానికి మందుగా వాడుతున్నారు. అలానే ముంజ పర్వతం మీద ఉండే దర్భ అతిసారాది రోగాలకు ఔషధమని అథర్వణ వేదంలో చెప్పబడింది. అసలు దర్భ అన్న పదం వినగానే మనకు గుర్తుకొచ్చేది గ్రహణ కాలం. ఆ సమయంలో అన్నిటి మీదా దర్భను ఉంచడం మనకు అలవాటు. కానీ అలా చేయటం వెనుక ఉన్న అసలు రహస్యమేమిటంటే సూర్య, చంద్ర గ్రహణ సమయాలలో కొన్ని హానికరమయిన విష కిరణాలు భూమి మీదకు ప్రసారమవుతాయని ఈనాటి విజ్ఞానశాస్త్రం నిరూపిస్తోంది. ఇలాంటి వ్యతిరేక కిరణాలు దర్భల కట్టల మధ్యలోంచి దూరి వెళ్ళలేకపోతున్నాయని ఇటీవల కొన్ని పరిశోధనలలో కూడా తేలింది.

## ప్రమాదవశాత్తు ఇళ్ళు కాలిన బాధితులకు అండగా బిఆర్ఎస్ మండల నాయకులు

అశ్వరావుపేట, నేటి శుభోదయం ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో గల అశ్వారావుపేట మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన కోయరంగాపురం గ్రామ పంచాయ తీలోనీ కారం మల్లయ్య అనే వ్యక్తి కి చెందిన ఇళ్ళు సోమవారం కాలిపోవ డం జరిగింది. ఈ విషయం స్థానిక పార్టీ నాయకులు అశ్వారావుపేట లోని మండల నాయకులకు సమాచారం తెలియజేయడంతో మంగళవారం మండల నాయకులు సహకారంతో కోయరంగాపురం గ్రామంలోని వారి నివాసానికి వెళ్ళి నిత్యావసర సరుకులు, దుస్తులు, వంట పాత్రలు సుమారు 30 వేల రూపాయలు సరుకులు ఆర్థిక సహాయం చేయ టం జరిగింది. అలాగే స్థానిక నాయకులతో కలిసి కాలిపోయిన ఇంటిని సందర్శించి, మల్లయ్య ను పరామ ర్శించి బాధితులకు ధైర్యం చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆది నారాయణకి మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి చరవాణి ద్వారా సమాచారం తెలియజేసి తక్షణమే ఈ ఇళ్ళు కాలిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి, తక్షణ సహాయం చేయాలని కోరారు. వెంట నే స్థానిక ఎమ్మెల్యే కూడా సానుకూ లంగా స్పందించి తప్పని సరిగా వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేటట్టుగా ఏర్పాటు చేస్తానని అందరు సమ క్షంలోనే చెప్పడం జరిగింది. వారికి అందరి సమక్షంలో ధన్యవాదాలు





తెలియజేసారు.అలాగే మండల తహశీల్దార్ కి కూడ సమాచారం తెలియజేసి ఇళ్ళు కాలిన బాధితు లకు ప్రభుత్వం తరపునవచ్చే సహాయాన్ని త్వరగా ఇచ్చేలా చూడాల ని వారిని కోరారు. మాజీ జడ్పీటీసీ భర్త చిన్నంశెట్టి వెంటక నర సింహం వారి 5000 వేల రూపాయ లు అందజేశారు. అదే విధంగా మరో మాజీ జడ్పీటీసీ జూపల్లి రమణ రావు 5000 రూపాయలు సహాయం చేశారు. గుమ్మడివల్లి పార్టీ నాయకులు నిత్యవసర సరుకులు, కొంత నగదు సహాయం చేశారు. మాజీ శాసన సభ్యులు మెచ్చ నాగేశ్వరావు ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. నేను వేరే కార్యక్రమం పై బయట ప్రాంతానికి వెళ్లడం జరిగింది. నేను కూడా మీ దగ్గరికి వస్తాను అని ఫోన్ ద్వారా తెలి యజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి,మాజీ జడ్పీటీసీ జూపల్లి రమణ రావు, మండల నాయకులు సంక ప్రసాద్, కాసాని చంద్రమోహన్, చిన్నంశెట్టి వెంకట నరసింహం, డాక్టర్ భూక్యా ప్రసాద్, జజ్జూరి శ్రీరామమూర్తి, పాల వలస జీవన్ రావు, కోయి రంగాపురం సర్పంచ్ సోడియం చిన్న గంగమ్మ, చందా లక్ష్మీనర్సయ్య, పుట్ట సత్యం,మాజీ ఎంపీటీసీ తిరుపతి రావు, చిచ్చుడి వెంకటేష్,అమీర్, చిమటబోయిన వెంకటేశ్వరావు, దేరంగుల కురేశు, తుమ్మల నాగేశ్వ ర రావు,సీత రాముడు,నవీన్, కృష్ణా రెడ్డి, పటేల్,ఎస్కే నాసరి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహిళల ఉపాధికి నష్టం కలిగించే విబిజీరామ్ జీ పథకానికి వ్యతిరేకంగా పోరాడండి

### సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ అనుబంధ పివోడబ్ల్యూ పిలుపు

అశ్వరావుపేట, నేటి శుభోదయం ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా ములకలపల్లి మం డలం పాత గుండాలపాడు గ్రామ పంచాయితీ చలమన్ననగర్ గ్రామంలో సదస్సు జరిగింది. పి వోడ బ్ల్యూ మండల నాయకురాలు ఇర్పా జయమ్మ అధ్యక్షతన జరిగిన సభ లోప్రగతి శీల మహిళా సంఘం జి ల్లా నాయకురాలు నూపా సరోజిని మాట్లాడుతూ 1908 సంవత్సరం లో పరిశ్రమల్లో పని చేసే మహిళా కార్మికులు, పని గంటల తగ్గింపుకు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేతనా ల పెరుగుదల కోసం పోరాడి హక్కు లు సాధించుకున్నమని సరోజని అన్నారు. ఈనాడు యుగాలు మారి న, తలరాతలు మారిన మారనిది మహిళల తలరాతలేనని అన్నారు. సమానత్వం అనిచివేత వివక్ష పు రుషాధిక్యత వంటి సమస్యలు సమసి పోలేదని మహిళాలోకం ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగటమే మార్చి 8 సందర్భంగా మన కర్తవ్యం అని పిలుపునిచ్చారు. ఉపాధి దొరకటం వల్ల పేదరికంలో ఉన్న వారికి






వచ్చే ఆదాయం అవసరాలకు కొంత ఉప యోగపడుతుందని అటువంటి స త్యాన్ని రద్దు చేయడం అంటే ప్రజ లు ప్రాథమిక హక్కుపైదాడి చేయ డమేనని అన్నారు. మోడీ ప్రభుత్వం 2025 డిసెంబర్లో తెచ్చినవిబిజి రాం జీ పథకం ద్వారా125 రోజులు పని కల్పిస్తున్నామని చెప్పుకుంటూ అదే సమయంలో వ్యవసాయ సీజన్లో 60 రోజులకు మినహాయించడం వలన ఆ సమయంలో కూలీలకు డిమాండ్ తగ్గి తక్కువ వేతనాలకు పని చేయా ల్సినస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెట్టి సాకిరికి వ్యతిరేకంగా పోరా డి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 10 గంటలనుండి 12 గంటలకు పెంచారని రాత్రి వేళల్లో ప్రమాదక రమైన పని స్థలాల్లో మహిళలతో పని చేయించకూడదని నిబంధన ను నిర్దాక్షిణ్యంగా తొలగించాలని, ఎక్కువ పని గంటలు పని చేయిం చడం వలన మహిళలు ఇంటా బయట గొడ్డు సాకిరి చేసి ఆరోగ్యప రంగా మానసికంగా మరింత క్షీణిం చి రోగాల బారిన పడిన పరిస్థితి పెరుగు తుందని అన్నారు. అన్ని రకాల దోపిడీలకు వ్యతిరేకంగా మ హిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ నాయకులు మడివి లక్ష్మి,అప్క లాలమ్మ , కనితి భద్రమ్మ, మడకం కాంతమ్మ, మణకం భీమమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

## ఆదివాసీల పై అటవీశాఖ అధి కారులదాడులు తక్షణమే ఆపాలి

### ఆదివాసుల భూములు వారికే చెందాలి

### బాధితులను పరామర్శించిన ఆధార్ పార్టీ అధ్యక్షులు కంటే కేశవ గౌడ్




అశ్వరావుపేట, నేటి శుభోదయం ::: ఆదివాసీలపై అటవీశాఖ అధికారుల దాడులను తక్షణమే ఆపాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్ డి మాండ్ చేశారు. మంగళవారం అ శ్వరావుపేట మండలం ఉరుముల బండ గ్రామంలో ఆదివాసి దళిత కుటుంబాలను ఆయన పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన కు ఆదివాసీలు పలు విషయాలను వెల్లడించారు. తాము గత 35 సంవత్సరాలుగా భూములను సాగు చే సుకుంటూ ఇక్కడ జీవిస్తుంటే అటవీ శాఖ అధికారులు దౌర్జన్యంగా మా పై దాడులు చేస్తున్నారని ఆయన కు తెలిపారు. దీనిపై స్పందించిన కేశవ గౌడ్ తక్షణమే ఆదివాసీల భూములను వారికి ఇవ్వాలని, అటవీ శాఖ అధికారులు ఇలా దాడులు చేయడం సరైనది కాదన్నారు. దాడుల్లో ఓ యువకుడు తీవ్ర గాయాలై హాస్పటల్లో ఉన్నారని ఆ కుటుంబా నికి న్యాయం చేయాలని కోరారు. ప్రాణాలు తీసే విధంగా అటవిశాఖ అధికారులు వ్యవహరించటం సరైనది కాదన్నారు. తక్షణమే ఆదివాసీలపై దాడులు ఆపాలని, లేనీపక్షం లో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షే మ సంఘం జాతీయ ప్రధాన కార్య దర్శి తాగారం రాంబాబు, కనితి సుబ్బారావు, కనితే మల్లేష్, ఆధార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### యాజమాన్యం పై మండిపడ్డ ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి "రంగయ్య"




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య కోరారు. మంగళవారం శేషగిరిభవన్ లో మిరియాల రంగయ్య మాట్లాడారు. సింగరేణి సంస్థకు నూతన సి అండ్ ఎండీగా జ్యోతిబుద్ధ ప్రకాష్ రావడం చాలా సంతోషమే కానీ యాజమాన్యం కార్మిక సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సి అండ్ ఎండీ స్థాయి, డైరెక్టర్ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో అంగీకరించిన విధంగా కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి డైరెక్టర్ లెవెల్, ప్రతి మూడు నెలలకు ఒకసారి సి అండ్ ఎండీ స్థాయి లెవెల్ లో గుర్తింపు సంఘంతో సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటినికూడా యాజమాన్యం వాయిదాలు వెయ్యడం సరైనది కాదని మండిపడ్డారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలన్నారు. మెడికల్ బోర్డు నిర్వహణ లేకపోవడంతో అనారోగ్యంతో ఉన్న కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విధానాన్ని యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సొంత ఇల్లు పథకం, మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆదాయ పన్నును కోల్ ఇండియా తరహాలో యాజమాన్యమే భరించాలని కోరారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా సహాయ కార్యదర్శి గట్టయ్య, ఎఐటియుసి నాయకులు చందయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ డివిజన్లో ఘనంగా హోలీ సంబరాలు

### పాల్గొన్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్



రాజేంద్రనగర్ నేటి శుభోదయ: కాటేదాన్ డివిజన్ లో హోలీ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా స్థానిక ప్రజలందరూ ఏకమై కాముడి దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని దేవుడికి పూజలు నిర్వహించి, రంగులు పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోలీ పండుగ ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తుందని కొనియాడారు. ప్రతి ఒక్కరూ విభేదాలను వీడి రంగుల





పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. డివిజన్ అభివృద్ధి, ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శర్మ జి, ఠాకూర్, అంబా దాస్, కిరణదుకాణం అంబా దాస్, సునీత, మౌను, స్థానిక నాయకులు, యువకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

## మద్దిన్ని అశోక్ బౌతిక కాయానికి నివాళులు అర్పించిన...

### ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



వైరా నేటి శుభోదయ : వైరా మున్సిపాలిటీ 8 వ వార్డు నందు సీనియర్ టీడీపీ నాయకులు మద్దిన్ని రామారావు కుమారుడు మద్దిన్ని అశోక్ ఆకస్మిక మరణం చెందినారు. ఆ విషయం తెలిసి వారి నివాసానికి చేరుకొని మద్దిన్ని అశోక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, డాక్టర్ కాపా మురళి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కిలారు సురేందర్, పోటు మధు, కన్నెగంటి నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొతుకూరి వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రక్షణ చట్టం బిల్లు పెట్టాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, మార్చి 03: రాష్ట్రంలో బీసీల పై అగ్రకులాల దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. బీసీల సంక్షేమం, రక్షణ కోసం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీ రక్షణ చట్టం బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకులాల దాడిలో ఇటీవల జరిగిన రెండు నెలల పసిపాప మరణించిందని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉండాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే బీసీల అట్రాసిటీ రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏదో ఒకచోట సాంఘిక బహిష్కరణలు, కులం పేరుతో దూషించి దాడులు చేయడం, అత్యాచారాలు హత్యలు చేయడం జరుగుతున్నాయని వీటిని ఎదుర్కోవడానికి బీసీ సమాజమంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

## విజయ మిల్క్ సంస్థ నుంచి రిటైర్డ్ అవుతున్నందుకు బాధగా ఉంది

### - డిప్యూటీ డైరెక్టర్ డిఎం వలి

కర్నూలు మార్చి 03: రిటైర్డ్ అవుతున్నందుకు బాధ లేదు గాని ఒక పెద్ద బ్రాండ్ విజయ మిల్క్ కేంద్రం నుంచి బయటకు వస్తున్నందుకు బాధగా ఉందని కర్నూలు మిల్క్ యూనియన్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ డి.ఎం.వలి పేర్కొన్నారు. కర్నూలు పట్టణంలోని విజయ పాల డైరీ పరిపాలన భవనంలో మేనేజర్ వివేకానంద సమక్షంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డిఎం వలి ను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ డిఎం వలి చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో వలి సతీమణి ఖుర్షీద్, ఏజెంట్లు రవీంద్ర, సుంకన్న, వెంకటస్వామి, శ్రీను, సిబ్బంది నరసింహారెడ్డి, అనంత్, రంగారావు, శేఖర్, శోభ, స్వాతి, రాజేష్, రాజు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### సామాగ్రి అందిస్తే డ్రైనేజీల్లో పైప్‌లైన్ల తొలగింపు

కర్నూలు ప్రతినిధి మార్చి 03: కర్నూలు నగరంలో డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు.మంగళవారం ఆయన ఇంజనీరింగ్, అమినిటీస్ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, డ్రైనేజీ కాలువల్లో కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ప్రతి అమినిటీస్ కార్యదర్శి క్షేత్రస్థాయిలో వెళ్లి అతిసారం ప్రబలకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.డ్రైనేజీ కాలువల్లో నగరపాలక సంస్థకు చెందిన పైప్‌లైన్ల మార్పుకు అవసరమైన ప్రతిపాదనలను వీలైనంత త్వరగా రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన పైప్‌లైన్‌ల నుండి గృహాలకు ప్రజలు ఏర్పాటు చేసుకున్న కనెక్షన్ పైపులు డ్రైనేజీ కాలువల్లో ఉన్నట్లయితే, వాటి మార్పు అవసరాన్ని సంబంధిత యజమానులకు తెలియజేయాలని సూచించారు.వారి అంగీకారంతో యజమానులు మార్పుకు అవసరమైన సామాగ్రి అందిస్తే, మున్సిపల్ సిబ్బంది వెంటనే మార్పు పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండకుండా చూడడం అత్యంత అవసరమని తెలిపారు.కలుషిత నీటి వల్ల అతిసారం వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా ఈ పనులు పూర్తికావని, ప్రతి ఇంటి యజమాని బాధ్యతగా స్పందించి,స్థానిక సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శిని సంప్రదించాలని, డ్రైనేజీ కాలువల్లో తాగునీటి కనెక్షన్ పైప్‌లైన్ల మార్పునకు అవసరమైన సామాగ్రి అందించాలని కమిషనర్ కోరారు.కాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

## పన్నులతోనే ప్రగతి

### నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు

### మార్చి 31 వరకు ప్రతి రోజూ పన్ను వసూళ్లు

కర్నూలు ప్రతినిధి మార్చి 03: కర్నూలు నగర ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రగతి సాధ్యమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. మంగళవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవు దినమైన ఆదివారం, పండుగల దినాల్లో సైతం నగర ప్రజలు తమ ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల చెల్లించవచ్చని తెలిపారు.వచ్చే నెలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మార్చి 31 వరకు నగరపాలక కార్యాలయంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను సెలవు రోజుల్లో సైతం పన్నులు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మి నగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని, యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని సూచించారు. ఆన్‌లైన్ సేవా కేంద్రాల ద్వారా సౌకర్యవంతంగా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాయలసీమ ఎక్స్ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహణ



నంద్యాల, మార్చి 03:- రాయలసీమ ఎక్స్ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్ గారి నాయకత్వంలో జరిగిన ఈ వేడుకలు సంస్థ ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య సాగాయి. రంగుల పండుగ సందర్భంగా సిబ్బంది, వాహనదారులు, ట్రక్ డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్ మాట్లాడుతూ హోలీ పండుగ సంతోషం, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఉద్యోగులు, వాహనదారులు, ట్రక్ డ్రైవర్లతో కలిసి పండుగను జరుపుకోవడం సంస్థకు ఆనందదాయకమని



పేర్కొన్నారు. సంస్థ ఎప్పటికప్పుడు సామాజిక బాధ్యతను గుర్తుంచుకుని ఇటువంటి కార్యక్రమాలనునిర్వహిస్తుందని వెల్లడించారు. వేడుకల భాగంగా టోల్ ప్లాజా ద్వారా ప్రయాణిస్తున్న వాహనదారులు మరియు ట్రక్ డ్రైవర్లకు స్వీట్లు పంపిణీ చేసి హోలీ శుభాకాంక్షలుతెలిపారు. రంగులు చల్లుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగ వాతావరణంలో సంగీతం, హర్షధ్వానాలతో ప్రాంగణం మార్మోగింది. టోల్ ప్లాజా సిబ్బంది సైతం ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సిబ్బంది పరస్పరం రంగులు పూసుకుంటూ ఐక్యతను చాటారు. పండుగను సురక్షితంగా, సంతోషకరంగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక మరియు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉద్యోగుల మధ్య ఐక్యత, సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రాజెక్ట్ హెడ్ వెల్లడించారు.

## 99 డేస్ ప్రోగ్రాం పై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: 99 డేస్ ప్రోగ్రాం పై జిల్లాలో తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం సదస్సులో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి అని తెలిపారు. గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి అని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత



విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని చెప్పారు. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి అని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలని కోరారు. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి అని చెప్పారు.మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి అని తెలిపారు. 99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి అని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక



ఉంటుందని తెలిపారు. అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తుంది అని తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు. మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక ఉంటుంది అని తెలిపారు. శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమాన్ని వివరించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర



స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత. ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్, అలైవ్. సంక్షేమం, పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయం,విద్య, యువత, క్రీడలు, మహిళలు,పర్యావరణం. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు,



ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా పనులు పూర్తి చేయాలి అని తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

## పోలీసుల సంక్షేమమే ముఖ్యం



కర్నూలు ప్రతినిధి మార్చి 03: మార్చి 8న జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.పోలీసుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కర్నూలు



ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా మహిళా పోలీసు సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళా సాధికారతలో ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని, మహిళలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు.జిల్లా పోలీసు శాఖ పోలీసుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందన్నారు.185 మంది కి రక్తపోటు, షుగర్, ఈసిజి, టుడిఈకో, పిఎఫ్ టి , బి ఎమ్ డి వంటి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం వైద్యుల బృందాన్ని కర్నూలు ఎస్పీ అభినందించి, శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు మంజునాథ్, రఘునందిని, సువర్ణ, సింధూర, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, మహిళా పీఎస్ సీఐ రామయ్యనాయుడు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘటన్ సృజన్ అభియాన్" శిక్షణ శిబిరంలో అగ్రనేతలతో భేటీ

### - ప్రేరణాత్మక అనుభవం
### కుటుంబ సభ్యులతో కలిసిన కాంగ్రెస్ అగ్రనేతలు
### కర్నూలు జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ




కర్నూలు ప్రతినిధి మార్చి 03: సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా అనంతగిరి హిల్స్ లో ఫిబ్రవరి 21 నుండి మార్చి 2, 2026 వరకు నిర్వహించిన తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల రాజకీయ శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. శిబిరం చివరి రోజున రాహుల్ గాంధీ మరియు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అని అన్నారు.ముందుగా డీసీసీ అధ్యక్షుల కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగిన అనంతరం, శిక్షణ శిబిరంలో పాల్గొని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే విధానాలపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా బూత్ స్థాయి నిర్మాణం, కార్యాచరణలో క్రమశిక్షణ, ప్రజల సమస్యలపై సత్వర స్పందన వంటి అంశాలపై రాహుల్ గాంధీ స్పష్టమైన మార్గదర్శకత్వం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని రాష్ట్రం నుండి నాయకులకు అవకాశం ఇవ్వాలి అని విభజన హామీలు మరియు మేనిఫెస్టో లో ఉంచిన హామీల మీద పార్లమెంట్ లో చర్చ అవసరం అని రాహుల్ గాంధీ తో డిసిసి అధ్యక్షుల సమెవశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున మాట్లాడే అవకాశం కలిగింది అని క్రాంతి నాయుడు అన్నారు.ఈ సందర్భాన్ని వ్యక్తిగతంగా నాకు ఎంతో ప్రేరణాత్మకంగా అనిపించింది.రాహుల్ గాంధీ తో గడిపిన క్షణాలు నాయకత్వంలో ఉన్న నిజాయితీ, వినయం, ప్రజల పట్ల ఉన్న కట్టుబాటు మరియు సేవా భావాన్ని స్పష్టంగా తెలియజేశాయి. ఆయన మాటలో,చూపులో ప్రతిబింబించే నిస్వార్థ భావం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆదర్శప్రాయమైంది అని అన్నారు.పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుంచి ప్రజా ఉద్యమాలను శక్తివంతం చేయడం, రాష్ట్ర హక్కుల సాధనలో సమిష్టి కృషి చేయడం మా ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలియజేశారు.

## పలమనేరు టిటిడి గోశాలపై ప్రత్యేక దృష్టి టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్



పలమనేరు/తిరుమల మార్చి 3: టిటిడి ఆధ్వర్యంలో పలమనేరులో నిర్వహిస్తున్న గోశాలలో పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ తెలిపారు. మంగళవారం ఆయన పలమనేరు గోశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, గోశాలలోని పశువులకు సమయానికి మేత, త్రాగునీరు, అవసరమైన వైద్య సేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సుమారు 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ గోశాలలో ప్రస్తుతం 542 పశువులు ఉన్నట్లు తెలిపారు. పశువులను మేత కోసం రోజుకు ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు వదలకుండా, ఉదయం ఒకేసారి మేతకు వదిలి సాయంత్రం షెడ్లకు తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే 13 ఎకరాల్లో పచ్చిమేత అందుబాటులో ఉందని, గోశాలకు అనువైన భూమిని గుర్తించి మరింత విస్తీర్ణంలో పచ్చి గడ్డి సాగు చేయాలని సూచించారు. ప్రతి షెడ్లో పశువులకు అందిస్తున్న దాణా, షెడ్ల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, పరిశుభ్రత, వ్యాధుల నివారణకు అందిస్తున్న మందుల వివరాలను రోజువారీగా నమోదు చేసి బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న పిల్లల సంరక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో, పశువుల సంరక్షణకూ అంతే స్థాయిలో బాధ్యత వహించాలని సూచించారు. పశువులకు తగిన నీడ కల్పించేందుకు విస్తృతంగా చెట్ల మొక్కలు నాటాలని కోరారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ గోశాలను సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న మెరుగైన పద్ధతులను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు పలమనేరులోని గోశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి గోశాల డైరెక్టర్ డా. ఏవీఎన్‌ఓ శివకుమార్, పలమనేరు ప్రత్యేక అధికారి డా. చైతన్య, వెటర్నరీ మేనేజర్లు డా. అనిల్ కుమార్, శివమనోహర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## రాజంపేట క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం గర్వకారణం

యల్లటూరు శ్రీనివాస రాజు



కడప/, రాజంపేట మార్చి :3 కడపజిల్లా, రాజంపేట రాజంపేట క్రీడాకారులు జాతీయస్థాయిలో పథకాలు సాధించడం గర్వకారణమని రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు తెలియజేశారు. రాజంపేట ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటవ తేదీన గుంటూరులో జరిగిన



జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో పథకాలు సాధించిన క్రీడాకారులను మంగళవారం ఆయన జనసేన పార్టీ కార్యాలయము యల్లటూరు భవన్ నందు అభినందించి పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజంపేట నుండి ఎనిమిది మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనగా 5 మంది బంగారు పతకాలు, ముగ్గురు రజత పతకాలు సాధించారు. వీరిలో కె.సాయి, కె.వినయ్ కుమార్, ఎం.రామ్ నరసింహ రితేష్, వై.పెంచల్ ప్రభాస్, గౌతమ్, టీ.గోకుల్ చౌదరి బంగారు పతకాలు సాధించగా.. ఎం.లోకేష్, ఎం.పూర్ణేష్, కె.హేమంత్ లు రజత పతకాలు సాధించారు. వీరిని యల్లటూరు శ్రీనివాస రాజు ఘనంగా సన్మానించి స్వీట్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ సాధన వలన ఆత్మరక్షణ, ఆరోగ్యంతో పాటు జీవితంలో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని, క్రీడాకారులకు క్రీడా కోటా ద్వారా ఉన్నత చదువులు, ప్రభుత్వ ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్న మాస్టర్ బి.సునీల్ ను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు టీ.చంద్రశేఖర్, కె.గంగారామ్, క్రీడాకారుల తల్లిదండ్రులు శివ, కృష్ణ, వెంగల్ రావు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంతర్రాష్ట్ర బైక్ దొంగ అరెస్ట్.24 ఖరీదైన బైక్‌ల స్వాధీనం




రాయచోటి/కడప మార్చి :3: అన్నమయ్య జిల్లా రాయచోటిలో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న కిలాడీ దొంగ షేక్ ఆరిఫ్ 38తో పాటు ముగ్గురు రిసీవర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ ధీరజ్ మంగళవారం మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. నిందితుడి వద్ద నుండి సుమారు రూ. 40 లక్షల విలువైన 17 రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్లు, 5 పల్సర్ సహా మొత్తం 24 బైక్‌లను పీలేరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విలాసాలకు అలవాటు పడి పగలు రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో తాళాలు విరగ్గొట్టి ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులు అదనపు సెంట్రల్ లాక్ లేదా వీల్ లాక్ అమర్చుకోవాలని, తక్కువ ధరకు వస్తున్నాయని పత్రాలు లేని సెకండ్ హ్యాండ్ వాహనాలను కొని చిక్కుల్లో పడవద్దని సూచించారు.సమర్థవంతంగా పనిచేసిన పీలేరు సీఐ యుగంధర్, ఎస్ఐలు, సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

## మదర్ థెరీసా సర్వీస్ అవార్డ్ 2026 కు ఎన్నికైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్

- బి.యస్. నారాయణరెడ్డి.




పోరుమామిళ్ల/కడపమార్చి:3: పోరుమామిళ్ల: మార్చి 03: స్వచ్ఛందంగా అనాధ శవాలకు అంత్యక్రియలు పేద ప్రజలకు ప్రతి సోమవారం, శనివారం అనాథలు అభాగ్యులకు దాతల సహకారంతో వండి వడ్డిస్తూ దాతల సహాయంతో ఆకలి తీరుస్తూ స్వయంగా పలు రకాలుగా సమాజానికి సేవ చేస్తున్న టువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బుశిరెడ్డి శివ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి మార్కాపురం కు చెందిన గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొట్టేముక్కల చెన్నకేశవులు గారు బి ఎస్ యన్.రెడ్డి సేవలను గుర్తించి ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచానికి సేవ ద్వారా అమ్మ అనిపించుకున్న టువంటి మదర్ థెరీసా సేవా అవార్డ్ 2026 కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి. యస్. నారాయణరెడ్డి సంఘ సేవకులకు స్వచ్ఛందంగా సేవ చేస్తున్నందుకు మదర్ థెరీసా బాటలో నడుస్తూ అందరిని ప్రేమిస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకొని వెళ్తున్నందున ఆయనను ఎన్నిక చేస్తున్నామని గొట్టెముక్కల చెన్నకేశవులు తెలిపారని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు నన్ను గుర్తించి నేను చేస్తున్న సేవలను గుర్తించి ప్రపంచం అంతా అమ్మ అని పిలిపించుకునే మదర్ థెరీసా పేరు మీద అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే చెన్నకేశవులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు ఎనిమిదవ తేదీ ఆదివారం మార్కాపురంలోని ప్రెస్ క్లబ్ నందు అవార్డు అందుకోవాల్సి ఉందని నిర్వాహకులు తెలిపారని ఆయన స్పష్టం చేశారు.

## అత్యంత కిరాతక హత్యకు గురైన దిలీప్ హత్యపై తీవ్రంగాస్పందించిన

బద్వేల్ టీ డి పి పార్టీ ఇన్చార్జ్ కే. రితేష్ రెడ్డి



బద్వేల్/కడప మార్చి:3: గంగనపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు దిలీప్ అత్యంత కిరాతక హత్యకు గురైన ఘటనపై బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కే. రితేష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం కాశి నాయన మండలం గంగనపల్లి గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న దిలీప్ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పోలీసు అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులను గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ఎస్ బి వి ఆర్ ట్రస్ట్ ద్వారా రితేష్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కలెక్టర్ ని సంప్రదించి, ప్రభుత్వం తరఫున కూడా బాధిత కుటుంబానికి తగిన న్యాయం మరియు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రితేష్ రెడ్డి తో పాటు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న , స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి తమ సంఘీభావం తెలియజేశారు.

# అంగన్వాడి మహిళలు అక్రమ అరెస్టులకు

### పోలీసుల దౌర్జన్యా, నిర్బంధానికి నిరసనగా రైల్వే కోడూరులో, సిఐటియు ధర్నా, రాస్తారోకో,

రైల్వే కోడూరు మార్చి:3: విజయవాడ లో అంగన్వాడి మహిళలు అక్రమ అరెస్టులకు పోలీసుల దౌర్జన్యానికి, నిర్బంధానికి నిరసనగా రైల్వే కోడూరులో, సిఐటియు ధర్నా, రాస్తారోకో,నిర్వహించారు






విజయవాడ ధర్నా చౌక్ లో తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు రెండో తేదీ నుండి, నిరవధిక ధర్నా చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున పోలీస్ బలగాలు హుటాహుటిన నిద్రలో ఉన్న అంగన్వాడీలపై దాడి చేసి టెంట్లు పీకి గుండుసూదులతో గుచ్చి మహిళలని చూడకుండా, అక్రమంగా అరెస్టు చెయ్యడాన్ని ఖండిస్తూ తిరుపతి జిల్లా, రైల్వేకోడూరులో, సిఐటియు ఆధ్వర్యంలో, ఐసిడిఎస్, ప్రాజెక్టు నుంచి, గాంధీ విగ్రహం వరకు, భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి, రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్ పూర్తిగా స్తంభించబోయింది, అర్థగంట తర్వాత, ఎస్సై, పోలీసులు వచ్చి, సిఐటియు నాయకుల్ని అరెస్టు చేస్తుంటే, అంగన్వాడి మహిళలు అడ్డుకున్నారు. సిఐటియు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సిహెచ్.చంద్రశేఖర్, అంగన్వాడి యూనియన్, జిల్లా అధ్యక్షురాలు, ఎస్ శ్రీలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు, ఆర్ వెంకటేష్, పాల్గొని వారు మాట్లాడుతూ అంగనవాడీలకు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం జీతాలు పెంచుతామని సమస్యలు పరిష్కారం చేస్తామనే హామీ మేరకు అనేక సందర్భంలో అధికారులకు నాయకులకు సమస్యలు పరిష్కారం జీతాలు పెంచాలని వినతి పత్రాలు ఇచ్చారన్నారు. గత ప్రభుత్వంలో, 42 రోజుల సమ్మె సందర్భంగా, అప్పటి మినిస్టర్స్, ప్రభుత్వ అధికారులు, జూన్లో వేతనాలు పెంచుతామని, రాత మూలకంగా అగ్రిమెంట్ ఇచ్చారన్నారు. దాన్ని ఏ ప్రభుత్వమైనా అమలు చేయాల్సింది అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్



కళ్యాణ్, తాము అధికారంలోకి వస్తానే, కనీస వేతనం పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కుప్పంలో స్వయంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, అంగన్వాడీల దీక్షా శిబిరానికి వచ్చి, తమ ప్రభుత్వం వస్తేనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండు సంవత్సరాలైనా వేతనాల పెంచకపోవడం, బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా పెంచకపోవడం, ఆందోళన చెందిన అంగన్వాడీలు, ఇచ్చిన హామీని అమలు చేయమని మాత్రమే అడుగుతున్నారని తెలిపారు. శాంతియుతంగా, రెండు రోజులు పరిమిషన్తో, ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహిస్తుంటే, తెల్లవారుజామున, ప్రభుత్వ ఆదేశాలతో, పోలీసులు, అంగన్వాడి మహిళలను అక్రమంగా, అరెస్టు చేయడం, దుర్మార్గం అన్నారు.ఆ దాడిలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిఐటియు నాయకురాలు బేబీ రాణి చెయ్యి విరగడం, పోలీసుల దౌర్జన్యం దమనకండకు నిదర్శనం అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణం అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, అంగన్వాడీల కనీస వేతనం అమలు చేసి, ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకోవాలన్నారు. లేకుంటే గత ప్రభుత్వం లాగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల కార్యదర్శి, పి. జాన్ ప్రసాద్, ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, సహాయ కా,ర్యదర్శి నగిరిపాటి ఆనంద్, ఓబులవారిపల్లి, సిఐటియు మండల కన్వీనర్, నాగిపోగు పెంచలయ్య, కోడూరు ప్రాజెక్టు, అధ్యక్షురాలు, రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా కుమారి, శిరీష, దుర్గా, వెన్నెల, లేబాకు కుమారి, లీలావతి, కౌసల్య,నాగరాజమ్మ, ఈశ్వరమ్మ, సుజాత, రోజా,వనజ, సునీత, వాణి, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ. జిల్లా నాయకులు, ఎస్ లతీఫ్, పాల్గొని సంఘీభావం తెలిపారు.

## బురదలో మోకాళ్లపై విద్యార్థులు నిరసన ..

అంబులెన్స్ రావాలన్నా దారి లేదు



కడప జిల్లా/మైదుకూరు నియోజకవర్గం/చాపాడు మార్చి 03 : కడప జిల్లాలో హృదయాన్ని కలిచివేసే ఘటన చోటుచేసుకుంది. రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ఓ గ్రామం... సమస్యను ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు... చివరకు విద్యార్థులు, మహిళలు బురదలో మోకాళ్లపై కూర్చొని వినూత్న నిరసన చేపట్టారు. దారి కావాలని వేడుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మైదుకూరు నియోజకవర్గం, చాపాడు మండలం, ఎన్.ఓబాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తిప్పిరెడ్డిపల్లెలో గ్రామానికి వెళ్లే రహదారి పగలగొట్టి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ మరమ్మత్తులు చేపట్టలేదు. దీంతో రహదారి మొత్తం నీరు, బురదతో నిండిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ మహిళలు, విద్యార్థులు రోడ్డుపైనే బురదలో మోకాళ్లపై కూర్చొని "మాకు దారి చూపించండి సార్" అంటూ నిరసన తెలిపారు. మా ఊరికి అంబులెన్స్ రావాలన్నా దారి లేదు. గ్రామంలో ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని తీసుకెళ్లడానికి కూడా సరైన రహదారి లేదని గ్రామస్తులు వాపోతున్నారు. "మా ఓట్లు మాత్రమే మీకు అవసరమా... మా బాధలు కనిపించవా?" అంటూ మహిళలు, విద్యార్థులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే రహదారి నిర్మించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## "ప్రొద్దుటూరు, జమ్మలమడుగు సబ్ జైల్స్ మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్ ల విజిట్"







జమ్మలమడుగు మార్చి 03: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప. డాక్టర్ సి యామిని సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ ప్రొద్దుటూరు, జమ్మలమడుగు సబ్ జైల్స్ మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే ప్రొద్దుటూరు, జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప ను సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు సబ్ జైల్స్ సూపరింటెండెంట్లు , ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ భూమి దాదాపు 2ఎకరాలు భూమి ఆక్రమన



రాజంపేట మార్చి:3: రాజంపేట మండలం బలిజపల్లి గ్రామంలో ఉండే మత్స్యశాఖ భూమి దాదాపు 5 ఎకరాలు పైన ఉంటుంది. ఇందులో చేప పిల్లలను సాకి రైతులకు మరియు చెరువులకు సరఫరా చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం 50 సంవత్సరముల క్రితమే ఐదు ఎకరంలో భూమి కేటాయించబడినది. గతంలో అప్పుడప్పుడు చేప పిల్లలను సాకి రైతులకు, చెరువులకు సప్లై చేస్తూ ఉండేవారు. కానీ 20 సంవత్సరముల నుంచి అందులో ఎలాంటి చేప పిల్లలను సాకటం లేదు. అందువలన అక్కడ ప్రభుత్వం నిఘా లేకపోవడం



వలన, మత్స్య శాఖ సంబంధించిన దాదాపు రెండు ఎకరంల భూమి కొందరు ఆక్రమించుకొని, కొందరు గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగినది. మరికొందరు ఆక్రమించుకున్న భూమిని తమ స్వ ప్రయోజనాలకు ఉపయోగించు కుంటున్నారు. దాదాపు ఆరు నెలలు ముందు బలిజపల్లి హరిజనవాడలో ఉండే బిజెపి దళిత కార్యకర్తలు రోడ్డు పక్కన భారత ప్రధాని మోదీ గారి ఆశయ సాధన కోసం బిజెపి జెండాను ఎగరవేయడం జరిగినది. ఈమధ్య ఆ జండా చుట్టూ రాబోవు బలిజపల్లి గంగమ్మ జాతర ను దృష్టిలో ఉంచుకొని ప్రజా సౌకర్యార్థం ఆ చుట్టుపక్కల రాళ్లు, కంపచెట్లు తీసి శుభ్రం చేయడం జరిగినది. కానీ కొంతమంది దళిత బిజెపి వ్యతిరేకులు రాజంపేట మత్స్య శాఖ వారికి ఫిర్యాదు చేసి 3-2-26 తేదీ సాయంకాలము దాదాపు 5గం :ల సమయంలో, ఈ స్థలము ప్రభుత్వం భూమి అని,ఇక్కడ ఎవరు ఏమి చేయకూడదని, భారతీయ జనతా పార్టీ జెండా పక్కన మత్స్య శాఖ వారు బోర్డు పెట్టడం జరిగినది. ఈ విషయంలో బిజెపి రాష్ట్ర జోనల్ ఇన్చార్జి మొగరాజు రమణయ్య స్పందిస్తూ, మేము ఎప్పటినుంచో ఈ భూ అక్రమములను నిరోధించవలసినదని కోరుచున్నామని, ఈ విషయం మత్స్య శాఖ అధికారులు ఏమి పట్టించుకోకుండా, కేవలం బిజెపికి వ్యతిరేకంగా బోర్డు పెట్టడం,చాలా అన్యాయమని, మీరు అన్ని ఆక్రమణలను తొలగించి, ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా కాపాడవలసిందని కోరుతూ, దానికి మేము కూడా సపోర్ట్ చేయగలమని, అలాకాని పక్షంలో ఆక్రమణ తిరిగి స్వాధీనం చేసుకోకపోతే బిజెపి జండా దగ్గర నాటిన నోటీసు బోర్డు ను తీసివేయాల్సింద కోరుతూ, అలా కాని పక్షంలో ఈ విషయాన్ని బిజెపి పార్టీ జాతీయ స్థాయి వరకు తీసుక పొగలమని తెలియజేయడమైనది. ఈ సమావేశంలో రాజంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు వి.వి రమణ, ఉపాధ్యక్షులు వై రమణ, ధనాసి రమణ, ధనాసి నర్సింహులు, రంపా శ్రీనివాసులు,శ్రీనాథ్ తదితరులు పాల్గొనడం జరిగినది

## "న్యాయ విజ్ఞాన సదస్సు/అవగాహన కాఽర్యక్రమాలు"




కడప మార్చి 03: డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు మరియు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే కడప నగరము మృత్యుంజయకుంట నందు 03.03.2026 వ తేదీన " నల్సా (ఆశ- అవగాహన, మద్దతు, సహాయం మరియు చర్య) ప్రామాణిక ఆపరేటింగ్ విధానం -- బాల్య వివాహాలను నిర్మూలించడానికి, 2025, నల్సా పథకములు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం". నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నీలకంఠేశ్వర రెడ్డి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం.

మద్దతు: బాల్య వివాహాల నుండి రక్షించబడిన వారికి మానసిక, సామాజిక మద్దతు అందించడం.

సహాయం: బాధితులకు ఉచిత చట్టపరమైన సలహా, కోర్టులో ప్రాతినిధ్యం, పునరావాసం (విద్య, వృత్తి శిక్షణ) కల్పించడం.

చర్య: ఫిర్యాదులు స్వీకరించడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం, అధికారులతో సమన్వయం చేయడం, లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కారం చూపడం.

ఆశ యొక్క యూనిట్ నిర్మాణం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ నేతృత్వంలో ఈ యూనిట్ ఏర్పాటు చేయబడుతుంది. ఇందులో జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి, ఫ్యామిలీ కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.

నల్సా పాత్ర: నల్సా అనేది బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు అందించే సంస్థ. ఆశ ప్రోగ్రామ్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

సంక్షిప్తంగా: ఆశ అనేది బాల్య వివాహాల నివారణకు నల్సా ప్రారంభించిన ఒక సమగ్ర కార్యక్రమం, ఇది చట్టపరమైన, సామాజిక, మానసిక సహాయాన్ని అందిస్తూ, బాధితులకు అండగా నిలుస్తుంది. చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగంశాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నీలకంఠేశ్వర రెడ్డి మరియు దశరథ రామిరెడ్డి, ఈశ్వరయ్య, పారా లీగల్ వాలంటీర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడులు



రియాద్ : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న అమెరికన్ ఎంబసీపై డ్రోన్ దాడి జరిగింది. ఒక్కసారిగా పెద్ద శబ్ధం రావడంతో అక్కడున్న స్థానికులు భయంతో పరుగులు తీశారు. పశ్చిమాసియా ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీనికి సంబంధించి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఇరానే ఈ దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సౌదీ అరేబియా రక్షణ శాఖ కూడా స్పందించింది. రెండు డ్రోన్లతో దాడులు జరిగినట్లు వెల్లడించింది. అక్కడ మంటలు చెలరేగడంతో కొద్దిపాటి నష్టం జరిగినట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా ... ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందిన విషయం విదితమే. దీంతో ఇరాన్ కూడా గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎంబసీలు, వైమానిక స్థావరాలపై దాడులు చేస్తున్నాయి. దీంతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. అయితే ఈ దాడులు ప్రాంతీయ ఘర్షణకు దారితీసే ప్రమాదముందని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. ఉద్రిక్త పరిస్థితులను దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. సౌదీ అరేబియా, ఖాజు, ఖతర్, బహ్రెయిన్ రాజులతో పుతిన్ సోమవారం ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, మరో 40 మందికి పైగా సీనియర్ నేతలు చనిపోయారు. మరోవైపు ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు.

## ప్రధాని మౌనం భారత్ ఖ్యాతిని దిగజారుస్తోంది



న్యూఢిల్లీ : అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోడీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోడీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. ”భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి. ఘర్షణలు మరింత ఘర్షణలకు దారితీస్తాయి. చర్చలు మరియు సంయమనం శాంతికి ఏకైక మార్గం” అని అన్నారు. “భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం మరియు మానవుల ప్రాణాలను కాపాడుకోవడంలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమాధికారం మరియు వివాదాల శాంతియుత పరిష్కారాన్ని సూచిస్తుంది. అది స్థిరంగా ఉండాలి” అని అన్నారు. మధ్యప్రాచ్యం సంఘర్షణపై ప్రధాని మోడీ మాట్లాడాలని పునరుద్ఘాటించారు. ప్రపంచ క్రమాన్ని నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యను సమర్థిస్తారా అని ప్రధాని మోడీని నిలదీశారు.

## ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వ మౌనంపై సోనియాగాంధీ ఆగ్రహం



న్యూఢిల్లీ : ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యము, విశ్వసనీయతపై సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బడ్జెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నంపై ప్రభుత్వ ‘ఇబ్బందికరమైన నిశ్శబ్దం’ గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ మీడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసపినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు. అయితే, ఈ ఘటన షాక్‌కు మించి, భారత ప్రభుత్వ మౌనం కూడా అంతే దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించడం మానుకుందని ఆమె పేర్కొన్నారు.

## హార్ముజ్ జలసంధిని మూసివేశాం : ఇరాన్



కైరో : హార్ముజ్ జలసంధిని మూసివేశామని, ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే ఏ నౌకపైనైనా కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్ సీనియర్ సలహాదారు ఇబ్రహీం జబారీ సోమవారం ప్రకటించారు. నౌకలు ఈ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పేర్కొన్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే సరఫరా అవుతుంది. దీంతో ఈ చర్య చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని కెప్లర్ గణాంకాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే.

# ఖమేనీ అంతానికి... ఎందుకంత పంతం?

## సుప్రీం నేతతో అమెరికాది దశాబ్దాల వైరం



ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీతో అమెరికా వైరం దశాబ్దాల నాటిది. దీని మూలాలు ఇరాన్‌లో అపార చమురు నిక్షేపాల్లో దాగున్నాయి. 1950వ దశకంలో ఇరాన్ ప్రధాని మొహమ్మద్ మొసాదేగ్‌ను బ్రిటన్, అమెరికాలు ‘ఆపరేషన్ బూట్’ పేరుతో జరిగిన సైనిక తిరుగుబాటుతో గద్దె దించాయి. అంతకుముందు వరకు దశాబ్దాలు పరిపాలించిన రాజు మొహమ్మద్ రెజా పహ్లవీని మళ్లీ గద్దెనెక్కించాయి. కానీ అనూహ్యంగా కొంతకాలానికే రుహెుల్లా ముసావీ ఖొమేనీ సారథ్యంలో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం తలెత్తింది. అనంతరం ఆయన మరణంతో అధికార పగ్గాలు ఖమేనీ చేతికొచ్చాయి. నాటినుంచీ అమెరికాకు ఆయన కొరకరాని కొయ్యగా తయారయ్యారు. పశ్చిమాసియాపై పెత్తనం చేయడానికి అమెరికా చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఖమేనీ తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. పశ్చిమాసియాను అమెరికాకు వ్యతిరేక శక్తిగా మార్చేందుకు అవిశ్రాంతంగా కృషిచేశారు. అమెరికా కుయుక్తులను తన రాజకీయ చాణిక్యంతో తుత్తునియలు చేశారు. ఇరాన్‌కు తోడుగా పాలస్తీనా భూభాగంలో హమాస్‌ను, యెమెన్‌లో హూతీలను, లెబనాన్‌లో హెజ్‌‘ల్లా ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ తన ఆధిపత్యాన్ని బలపర్చుకున్నారు. దాంతో ఖమేనీ ఆధిపత్యానికి గండికొట్టేందుకు అమెరికా శతథా ప్రయతి?నంచింది. ఇరాన్‌లో నిఘాను పెంచి సైబర్ దాడులు చేయించి, సున్నీలను రెచ్చగొట్టి తిరుగుబాటు లేవదీసి... ఇలా పలు రకాలుగా ప్రయతి?నంచి విఫలమైంది. ఖమేనీ పాలనకు చరమగీతం పాడేందుకు అమెరికా ఎన్నోసార్లు కోవర్ట్ ఆపరేషన్లు కూడా చేసింది. వాటికి సంబంధించిన ఆధారాలు లభించిన ప్రతిసారీ తనకేం సంబంధం లేదని బుకాయించింది. ఇస్లామిక్ విప్లవం వేళ 1979లో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై విప్లవకారులు దాడిచేసి పలువురు దౌత్యవేత్తలు, సిబ్బందిని బంధించారు. వాళ్లను విడిపించేందుకు అమెరికా విశ్వప్రయత్నంచేసింది. ఆ విప్లవం తర్వాత ఇరాన్‌లో ఏర్పడిన మత రాజ్యాన్ని అస్థిరపరిచేందుకు అమెరికా స్థానిక తిరుగుబాటుదారులకు సాయపడింది. ముజాహిదీన్--ఇ--ఖల్ఫ్ (ఎంఈకే)కు ఆర్థికసాయం చేసింది. సున్నీ ఉగ్రవాద సంస్థ జూన్‌దుల్లాకు అండదండలు అందించింది. ఇరాన్ ప్రభుత్వ నేతలు, కార్యాలయాలపై దాడులకు ఉసిగొల్పింది. మతపాలకుల పరువు పోగొట్టేందుకు పుకార్లను షికార్లు చేయించేది. అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేయించేది. ఇరాన్‌లో సైబర్, నిఘా ఆపరేషన్లనూ విస్తృతపరిచింది. అణు పరిశోధనలు కొనసాగకుండా తరచూ ఆటంకపరిచేది. ఈ విషయంలో అమెరికాకు ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్ సైతం తనవంతు సాయం చేసింది.

## వేదకాలం నుంచి నేటి కాలం వరకు.. విదుషీమణులు

ప్రాచీన కాలంలో, అంటే క్రీ.పూ.3000 సంవత్సరాల ముందు కాలం నుండీ కూడా మన దేశం ‘స్త్రీ విద్య’ ను ప్రోత్సహించి, గౌరవించింది. ఆనాటి నుండీ స్త్రీలు లౌకిక, అలౌకిక విద్యలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారు. వేదకాలంలోనే మహిళలు ఉపనయన సంస్కారాలు పొంది, వేదాధ్యయనం చేశారు. వేద మంత్రాలు దర్శించారు. తపస్వినులు, ఆధ్యాత్మికవేత్తలైన స్త్రీలను ‘ఋషికలు’ అంటారు. రోమశ, గార్గి వాచక్నవి, విశ్వవర, ఆత్రేయి, లోపాముద్ర, ఇంద్రాణి, మైత్రేయి, అపాల, యామి, పౌలోమి, ఘోష, ఖోన, జుహు, వాగంభ్రణి, సావిత్రి, దేవజామి, కక్షివతి, దక్షిణ ప్రజాపత్య, విశ్వావతి, పశుక్రపత్ని, దేవసూని, శాశ్వతి, అంగీరసి, శ్రీ లక్ష్మి, నోధ, శిఖతన్వరి, గౌపాయన, ఉభయభారతి, విజ్జిక, కామాక్షి వంటి స్త్రీలందరూ ఋషికలే. గృహజీవనానికి స్త్రీయే పునాది అని ఋగ్వేదం చెప్పింది. శక్తిస్వరూపిణి అయిన స్త్రీని గౌరవించి, ఆరాధించే సంస్కృతి మనది. పరబ్రహ్మలోని స్త్రీ పరమైన గుణాలు, శక్తులు కలిసి ‘స్త్రీ దేవతలు’ అవతరించారు. వారి గురించి తెలుసుకుందాం.

లోపాముద్ర: అగస్త్య మహర్షి భార్య లోపాముద్ర సంస్కృత, తమిళ భాషలలో నిష్ణాతురాలు. లోపాముద్ర అంటే తనలో తానే లీనమైన ఆత్మనిష్ఠాపరురాలు అని అర్థం. అగస్త్యునికి, లోపాముద్రకు మధ్య జరిగిన సంవాదం, లోపాముద్ర పాండిత్యం, గెలుపును ఋగ్వేదం ప్రశంసించింది. అగస్త్యుడు, లోపాముద్ర సాహచర్యంలో సంవాదాలలో భౌతిక, ఆధ్యాత్మిక జీవితంలోని పవిత్రతను, పూర్ణత్వాన్ని గ్రహించాడని చెబుతారు.

ఘోష: ఆమె దుర్గతమసుని మనుమరాలు. కక్షివంతుని కూతురు. దేవ వైద్యులైన అశ్వనీ కు మారులను స్తుతిస్తూ ఆ తండ్రీ కుమా రులు అనేక శ్లోకాలు రచించారు. పదవ ప్రకరణంలోని కొన్ని శ్లోకాలను తండ్రి, తాతగార్లతో సమానంగా ఘోష రచించింది. వాటిలోని ఒక శ్లోకంలో ఆమె అశ్వినులను వివాహం చేసుకోవాలనే ఆకాంక్షను వెల్లడిస్తుంది. కుష్ఠువ్యాధిచే కురూపి అయిన ఆమెను అశ్వనీ దే వతలు తమ వైద్యంతో ఆరోగ్యవంతు రాలిని, అందగత్తెను చేసి పెండ్లి చేసు కొంటారు.

ఋగ్వేద మంత్ర ద్రష్ట మైత్రేయి: గొప్ప తాత్వికురాలు, ఋషిక అయిన మైత్రేయి కూడా ఋగ్వేద మంత్రాలను దర్శించింది. ఆమె తన



భర్త అయిన యాజ్ఞవల్క్యుని వ్యక్తిత్వ, ఆధ్యాత్మిక ఆలోచనలను పరిణితి చెంచేలా చేయడంలో ప్రధానపాత్ర వహించింది. యాజ్ఞవల్క్యునికి కాత్యాయని అనే రెండవ భార్య కూడా ఉంది. ధర్మశాస్త్రాలు, వేదాలు బాగా చదివి, బ్రహ్మవాదినిగా మైత్రేయి ఘనత వహిస్తే, కాత్యాయని ఒక సాధారణ ఇల్లాలిగానే ఉండింది. ప్రాపంచిక చింతనలు విడిచి, సన్యాసికి అనువైన స్వీయ నియంత్రణ, సన్యాసి ప్రతిజ్ఞా పాలన చేయదలచి యాజ్ఞవల్క్యుడు ఒకరోజు తన ప్రాపంచిక ఆస్తిపాస్తులను తన ఇద్దరు భార్యలకు పంచదలిచాడు. ప్రపంచ సంపద తనకు శాశ్వతత్వాన్ని, ముక్తిని ఇవ్వలేదని భావించి మైత్రేయి తన భర్త నుండి కేవలం ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, ముముక్షత్వానికి కావలసిన శిక్షణను కోరుకొని మరీ పొందింది.

బ్రహ్మజ్ఞాని గార్గి: వాచక్న మహర్షి కూతురు, వైదిక ప్రవక్త గార్గి. మానవ అస్తిత్వానికి, ఉనికికి, జీవితానికి మూలమేమిటి అనే అంశంపై గార్గి అనేక వేదమంత్రాలను దర్శించింది. ఎందరో వేదాంత వేత్తలను వాదంలో గెలిచిన యాజ్ఞవల్క్యునికి ఆత్మానాత్మల విచారం గురించి, బ్రహ్మ జ్ఞానం గురించి అనేక ప్రశ్నలను సంధించి గార్గి ఆయనను ముప్పుతిప్పలు పెట్టింది.

గొప్ప విజ్ఞాని ఉభయభారతి: మధ్యయుగంలో తత్వవేత్త, మీమాంస, అద్వైత దర్శనాలలో ప్రవీణుడైన మండనమిశ్రుని భార్య అయిన ఉభయభారతి ఒక గొప్ప విజ్ఞాని. శ్రీ ఆదిశంకరాచార్యులకు, మండనమిశ్రునికి మధ్య జరిగిన అద్వైత సిద్ధాంత సంబంధిత వాదోపవాదాలకు ఆమె న్యాయనిర్ణేతగా వ్యవహరించింది. పక్షపాత రహితంగా ఆ వాదనలలో తన భర్తను కాక, ఆదిశంకరులనే విజేతగా ప్రకటించిన విదుషీమణి ఆమె.

ఆళ్వార్ ఆండాళ్: ఇంకా ఆ యుగంలో ‘తిరుప్పావై’ అనే భక్తి గీతాలను వ్రాసిన మొదటి మహిళా ఆళ్వార్ అండాళ్. స్త్రీ స్వేచ్ఛ, వ్యక్తిత్వంపై కవితలు వ్రాసిన కర్నాటకలోని శివ భక్తురాలు అక్క మహాదేవి. రాజస్థాన్ లోని కృష్ణ భక్తురాలు, సాంఘిక దురాచారాలను ప్రతిఘటించిన కవయిత్రి మీరాబాయి, సరళ భాషలో వేదాంతపరమైన నిగూఢార్థాలు చాటిచెప్పిన తత్వవేత్త లాలాదేవి, గ్రామీణుల సాధారణ జ్ఞానాన్ని వేదాంత విజ్ఞానంతో అనుసంధిస్తూ రచనలు చేసిన తమిళ కవయిత్రి అవ్వయ్యార్, ఇంకా సక్కుబాయి, ముక్తాబాయి, మదాలస, ఈ మధ్యకాలంలో తరిగొండ వెంగమాంబ, ఆదోని లక్షమ్మ, జిల్లెళ్ళమూడి అనసూయమ్మ మొదలైన యోగినులు, అంతర్బుద్ధి సిద్ధులైన మహిళలు ఎందరో ఉన్నారు.

విజ్జిక: దండి మహాకవి తన ఒక రచనలో సరస్వతీ దేవిని తెలుపు దేహరంగు ఛ్చాయ కలదిగా వర్ణించాడు. విజయాంబిక (విజ్జిక) అనే కవయిత్రి నలుపురంగుతో ఉండేది. ఆమె దండి అభిప్రాయాన్ని ప్రతిఘటించింది. నల్లని దేహకాంతిగల అపర సరస్వతినైన నా గురించి తెలుసుకోకుండా సరస్వతి ధవళవర్ణిని అని దండికవి ఎలా అంటాడని ఆమె ప్రశ్నించింది. స్త్రీల ఆత్మవిశ్వాసానికి విజ్జిక ఒక ప్రతీక. ఇంకా గంగాదేవి, తాళ్ళపాక తిమ్మక్క, మొల్ల వంటి కవయిత్రులు రసవత్తర కావ్యాలు వెలువరించి పురుషులతో సమానంగా నిలిచినవారే.

ఆధ్యాత్మిక వేత్త గౌతమి: బౌద్ధయుగంలో గౌతమ బుద్ధుని పెంపుడు తల్లి అయిన మహా ప్రజావతి గౌతమి ఒక ఆధ్యాత్మికవేత్త. ఆమె కాక బౌద్ధ వేదాంత ధ్యాన సన్యాసినులు ఖేమ, ఉప్పలావన, రెండవ భాస్కరుని కూతురైన లీలావతి వంటి ఆధ్యాత్మిక వేత్తలైన స్త్రీలుండేవారు.

## చందమామ చిక్కేదెవరికి?

### మానవసహిత ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్న చైనా
### అమెరికాకు పోటీగా పరిశోధనలు
### ఒక్కసారిగా పెరిగిన అంతరిక్ష పరిశోధనల పోటీ

దశాబ్దాల తర్వాత జాబిల్లిపై అమెరికా దృష్టిసారించిన మరుక్షణమే చైనా సైతం తన అంతరిక్ష పరిశోధనలకు చందమామను కేంద్రస్థానంగా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రత్యేకంగా రాకెట్లు, వ్యోమనౌకలు, ల్యాండర్‌లతో రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతోంది. 2028కల్లా చంద్రునిపై ‘ఆర్టిమిస్ ప్రోగ్రామ్’ద్వారా మానవసహిత ప్రయోగాలను పునరుద్ధరించాలని అమెరికా ప్రణాళికలు రచించింది. ప్రతిరంగంలో అమెరికాతో పోల్చుకుని ఆ దిశగా పావులు కదిపే చైనా ఇప్పుడు శాస్త్ర పరిశోధనలు, అంతరిక్ష వనరులు, దేశ ప్రయోజనాలే పరమావధిగా ముందడుగు వేస్తోంది. దీంతో ఒక్కసారిగా చంద్రుని కేంద్రంగా అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనల పోటీకి తెరలేచింది.

### చైనా ఎలా సంసిద్ధమవుతోంది?

మానవసహిత ప్రయాణాలు సాధ్యమయ్యేలా అత్యంత శక్తివంతమైన లాంగ్ మార్చ్--10 రాకెట్‌ను చైనా అభివృద్ధి చేస్తోంది. దీనికి సంబంధించిన తక్కువ కాలానికి ఇంజిన్‌ను పూర్తి లేదా పాక్షిక సామర్థ్యంతో మండించడం(క్రిటికల్ స్టాటిక్ ఫైర్), ప్రయోగశాలలో రాకెట్ సామర్థ్యాన్ని పరీక్షించడం(లో ఆతి?టట్యూట్ డెమోన్?రస్టేషన్ టెస్ట్)లను విజయవంతంగా పూర్తిచేసింది. వ్యోమగాములను మోసుకెళ్లే పునర్ వినియోగ క్యాపరీ?స్రయల్ ‘ది మెంగ్‌జోయూ’ను చైనా పరీక్షిస్తోంది. ఈ క్యాప్సూల్‌తో డైనమిక్ ప్రెషర్ విధానంలో వ్యోమగాములు తప్పించుకునే టెస్ట్‌ను విజయవంతంగా పరీక్షించింది. ప్రయోగవేదిక నుంచి వ్యోమనౌక గాల్లోకి లేచేటప్పుడు హఠాత్తుగా అగ్నిప్రమాదం లాంటివి జరిగితే వ్యోమగాములు తప్పించుకునే మ్యాక్స్ క్యూ అబోర్ట్ టెస్ట్‌నూ విజయవంతంగా పరీక్షించింది. చైనా వ్యోమగాములు(టైకోనాట్స్)ను చందమామ ఉపరితలం మీదకు తీసుకెళ్లే తిరిగి కక్ష్యలోకి తీసుకొచ్చే ‘ది లాన్యే లూనార్’ల్యాండర్‌నూ చైనా పరీక్షిస్తోంది. లాన్యే అంటే చందమామను హత్తుకోవడం. ఈ పదాన్ని మావో జెడాంగ్ తన కవితలో తొలిసారిగా ఉపయోగించారు. సిమ్యులేషన్ సమయంలో ఈ ల్యాండర్.. ల్యాండింగ్, టేకాఫ్‌లను అత్యంత ఖచ్చితత్వంతో పూర్తిచేసిందని చైనా ఇటీవలే ప్రకటించింది. చందమామపైకి లాంగ్ మార్చ్--10 రాకెట్ పలు మార్లు



ప్రయోగాలకు అనువుగా ప్రయోగవేదికలను విస్తరిస్తున్నారు. లాంచ్‌ప్యాడ్లు, ట్రాకింగ్ స్టేషన్లు, అనుబంధ భవనాలను నిర్మిస్తున్నారు. దీంతో హైనాన్‌లోని వెన్‌చాంగ్ స్పేస్‌క్రాఫ్ట్ లాంచ్‌సైట్‌లో నిర్మాణపనులు వేగవంతమయ్యాయి. వ్యోమగా ములతో కూడిన డీప్--స్పేస్ ఆపరేషన్ల కోసం ఇతర కీలక వసతులను అందుబాటులోకి తెస్తున్నారు.

### చందమామ మీదకు వెళ్లేది ఎప్పుడు?

మరో నాలుగేళ్లలో తొలి వ్యోమగాముల బృందాన్ని చందమామ మీద దింపాలని చైనా లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందుకు సంబంధించిన పనులన్నీ షెడ్యూల్ ప్రకారం చకచకా జరుగుతున్నాయని ‘ది చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ’ప్రకటించింది. “ప్రయోగ పరీక్షలు అన్నీ విజయవంతమవుతూ, మౌలికసదుపాయాల కల్పన పూర్తవుతూ లక్ష్యాన్ని చేరువచేస్తున్నాయి. అంతరిక్ష చరిత్రలో సరికొత్త మైలురాయిని త్వరలో చేరుకోబోతున్నాం”అని స్పేస్ ఏజెన్సీ పేర్కొంది.

### ఈ ఏడాది బిజీబిజీ..

2026లో బిజీ షెడ్యూల్‌తో చైనా దూసుకుపోతోంది. సొంతంగా నిర్మించుకున్న అంతరిక్ష కేంద్రం ‘తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్’కు రెండు సార్లు వ్యోమగాములను పంపనుంది. సరకులను పంపేందుకు ఒక ప్రయోగం చేయనుంది. ఒక టైకోనాట్‌ను ఒక పూర్తి ఏడాదికాలం అక్కడే ఉంచనుంది. తద్వారా సుదీర్ఘకాలంపాటు అంతరిక్షంలో ఉంటే ఎలాంటి అనారోగ్య పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావొచ్చు? అనే అంశంపై అధ్యయనంచేయనుంది. కొత్త మాడ్యూళ్లను తీసుకెళ్లేందుకు హాంకాంగ్, మకావూ నుంచి ఇద్దరు టైకోనాట్స్‌ను అంతరిక్ష కేంద్రానికి పంపనుంది. పాకిస్తాన్ వంటి అంతర్జాతీయ భాగస్వామ్య దేశాల వ్యోమగాములకు చైనా స్పేస్‌స్టేషన్ స్వాగతం పలకనుంది.

### నాసా మిషన్‌లో వచి?చన మార్పులేంటి?

2027లో దిగువ కక్ష్యలో తొలుత ఒక వ్యోమనౌకను ప్రయోగించనుంది. వాణిజ్య ల్ష?ంయడర్లతో అనుసంధానం కోసం రిహార్సల్ చేయనుంది. ఈ కమర్షియల్ ల్యాండర్లను స్పేస్‌ఎక్స్, బ్లూ ఆరిజిన్ సంస్థలు రూపొందిస్తున్నాయి. మరో రెండు నెలల్లో ఆర్టిమిస్--2 ప్రాజెక్ట్‌ను అమెరికా చేపట్టనుంది. వ్యోమగాములతో బయల్దేరే వ్యోమనౌక చంద్రుని సమీప కక్ష్యలోకి వెళ్లి అక్కడి నుంచి జాబిలి సమాచారాన్ని సేకరిస్తుంది. చంద్రుని స్వల్ప గురుత్వాకర్షణ శక్తినే వడిసెలా వాడుకుని తిరిగి భూమి దిశలో పయనించనుంది. 2027లో ఆర్టిమిస్--3 ఆ తర్వాత 2028లో ఆర్టిమిస్--4ను అమలుచేయనుంది.

### మళ్లీ చందమామపై దృష్టి ఎందుకు సారించారు?

చంద్రుని దక్షిణ ధృవంలోని బిలాల్లో ఘనరూప నీరు ఉందని తాజా పరిశోధనలు బలంగా చెబుతున్నాయి. ఈ నీటిని ఉపయోగించుకుని అక్కడ వ్యోమగాముల కోసం స్థిరనివాసాలు ఏర్పాటుచేయాలని అమెరికా భావిస్తోంది. అక్కడి నుంచి అంతరిక్ష ప్రయోగాలు చేయాలని ఆశిస్తోంది. అరుణ గ్రహంపై యాత్రకు జాబిలిని మజిలీగా మార్చుకోవాలని భావిస్తున్నారు. హీలియం--3 అనే అరుదైన ఐసోటోప్ చందమామపై సమృద్ధిగా ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వ్యోమగాములు అక్కడ స్థిరపడ్డాక ఈ ఐసోటోప్‌తో కేంద్రక సంలీన చర్య ద్వారా నిరంతరాయంగా కరెంట్‌ను ఉత్పత్తిచేసి విద్యుత్ అవసరాలను తీర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఎకానమీకి క్రూడ్ షాక్

- పశ్చిమాసియాలో యుద్ధంతో భగ్గుమన్న ముడిచమురు
- 13 శాతం ఎగబాకిన బ్యారెల్ క్రూడ్ ధర
- హర్మూజ్ జలసంధిలో ట్యాంకర్లపై ఇరాన్ ఎడాపెడా దాడులు
- దీంతో చమురు, గ్యాస్ సరఫరాలకు తీవ్ర అంతరాయం
- యుద్ధం మరింత ముదిరితే క్రూడ్ రేటు 100 డాలర్ల పైకి!
- దిగుమతులపైనే పూర్తిగా ఆధారపడిన భారత్‌పై తీవ్ర ప్రభావం
- మన ఎగుమతులకూ భారీగా దెబ్బ..
- రూపాయి పతనం.. జీడీపీకి భారీ నష్టం



పశ్చిమాసియా మిస్సైళ్ల మోతతో దద్దరిల్లుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ఇప్పుడు గల్ఫ్ దేశాలన్నీ అట్టుడుకుతున్నాయి. ఇరాన్ ప్రతీకార దాడులతో యుద్ధం మరింత ముదురుతోంది. దీంతో ముడి చమురు భగ్గుమంటోంది. ప్రపంచ క్రూడ్, గ్యాస్ సరఫరాకు కీలక మార్గమైన హర్మూజ్ జలసంధిలో ట్యాంకర్లపై ఇరాన్ విరుచుకుపడుతుండటంతో క్రూడ్ ధరలు ఒక్కసారిగా ఎగబాకాయి. సోమవారం క్రూడ్ రేట్లు 13 శాతం దూసుకెళ్లాయి. చమురు ధరలు మరింత పెరిగితే.. అసలే అంతంతమాత్రంగా ఉన్న అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు కుదేలవుతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పూర్తిగా దిగుమతులపై ఆధారపడుతున్న భారత్ లాంటి దేశాలకు క్రూడ్ సెగ శరాఘాతంగా మారే ప్రమాదం పొంచి ఉంది. అంతేకాదు.. గల్ఫ్ దేశాలకు మన ఎగుమతులు కూడా దిగజారితే ఎకానమీకి దెబ్బమీద దెబ్బ పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.దఅమెరికా -- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య చెలరేగిన యుద్ధంతో గల్ఫ్ ప్రాంతం అగ్?నగుండంగా మారుతోంది. ప్రపంచ చమురు రవాణాలో కీలక మార్గమైన హర్మూజ్ జలసంధిని యుద్ధ ప్రభావంతో ఎక్కువ కాలంపాటు మూసివేస్తే గ్లోబల్ ఆయిల్ సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ఎందుకంటే ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 15 శాతం, గ్యాస్ (ఎల్‌ఎన్‌జీ) సరఫరాల్లో 20 శాతం ఈ మార్గం ద్వారానే జరుగుతాయి. ట్యాంకర్ ట్రాఫిక్‌ను వెంటనే పునరుద్ధరించకపోతే క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్ల పైకి దూసుకెళ్తుందని కన్సల్టెన్సీ సంస్థ వుడ్ మెకెంజీ పేర్కొంది. సోమవారం నైమెక్స్ క్రూడ్ రేటు బ్యారెల్ 75 డాలర్లను తాకగా.. బ్రెంట్ క్రూడ్ 83 డాలర్ల గరిష్టానికి చేరింది. హర్మూజ్ జలసంధి మూసివేతతో షిప్పింగ్ రేట్లు, బీమా ధరలు మరింత పెరిగిపోవచ్చని కూడా మెకెంజీ హెచ్చరించింది.

### రెమిటెన్సులపై ప్రభావం..

గల్ఫ్ దేశాల్లో లక్షలాది మంది భారతీయులు పనిచేస్తున్నారు. యుద్ధం వల్ల వీరి ఉపాధికి ముప్పు రావొచ్చు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఎక్కువ కాలం కొనసాగితే ఉద్యోగాల కోతలకు దారితీస్తుంది. ఇది రెమిటెన్సుల (విదేశాల నుంచి భారతీయులు స్వదేశానికి పంపే సొమ్ము) మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. 2023--24 ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం భారత్‌కు 118.7 బిలియన్ డాలర్ల రెమిటెన్సులు రాగా.. అందులో సుమారు 38 శాతం (40--45 బిలియన్ డాలర్లు) గల్ఫ్ దేశాల నుంచే (ఇందులో సగం వాటా యూఏఈదే) వచ్చాయి. ఇరాన్ దాడులతో యూఏఈ ఆర్థిక వ్యవస్థతోపాటు ఇతర గల్ఫ్ దేశాల ఎకానమీలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉండటంతో భారత్‌కు వచ్చే రెమిటెన్సులపై తీవ్ర ప్రభావం ఉంటుందని అంచనా.

### సరఫరాలకు గండి..

ఒకపక్క, హర్మూజ్‌లో అడ్డంకులు.. మరోపక్క సౌదీ తదితర దేశాల్లో రిఫైనరీలపై ఇరాన్ దాడులకు తెగబడుతుండటంతో క్రూడ్ సరఫరాలకు గండి పడే ప్రమాదం పొంచి ఉంది. అయితే ఒపెక్ ప్లస్ దేశాలు సరఫరాలను పెంచడానికి యత్?నస్తున్నాయి. అయినప్పటికీ కీలకమైన ఈ జలసంధి ద్వారా ఎగుమతులను పునరుద్ధరించేందుకు కొన్ని వారాల సమయం పట్టొచ్చని వుడ్ మెకెంజీకి చెందిన సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ అలాన్ గెల్డర్ అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్--రష్యా యుద్ధం సమయంలో క్రూడ్ బ్యారెల్ ధర గరిష్ఠంగా 130 డాలర్లకు భగ్గుమంది (2008లో బ్యారెల్ 148 డాలర్లు ఆల్‌టైమ్ గరిష్ఠం). ఇప్పుడు మళ్లీ గల్ఫ్ వార్ దెబ్బకు తోడు హర్మూజ్ ద్వారా రవాణాకు గండిపడటంతో క్రూడ్ 100 డాలర్ల పైకి ఎగబకావచ్చనేది ఆయన అంచనా. ఎర్ర సముద్రం, మధ్యదరా సముద్రం వంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కొన్ని సరఫరాలను పునరుద్ధరించే అవకాశం ఉన్నప్పటికీ.. హర్మూజ్ ఎగుమతుల నష్టాన్ని పూర్తిగా పూడ్చడం సాధ్యం కాదని కూడా గెల్డర్ పేర్కొన్నారు. ఇదిలాఉంటే.. ప్రపంచవ్యాప్తంగా ద్రవీకృత సహజవాయువు (ఎల్‌ఎన్‌జీ) సరఫరాల్లో 20 శాతం రవాణా కూడా హర్మూజ్ ద్వారానే జరుగుతోంది. ప్రధానంగా ఖతార్ నుంచి ఆసియా, యూరప్ మార్కెట్లకు ఎల్‌ఎన్‌జీ భారీగా రవాణా అవుతుంది. తాజా సరఫరా అంతరాయాలతో గ్యాస్ రేట్లు కూడా మండిపోతాయని నిపుణులు చెబుతున్నారు.

### ఎగుమతులపై ఎఫెక్ట్

గల్ఫ్ వార్‌తో ఎగుమతుల రంగంపై పెను ప్రభావం పడే అవకాశముంది. పశ్చిమాసియా మార్కెట్లలో డిమాండ్ పడిపోతుంది. భారత్‌కు పశ్చిమాసియా ప్రధాన ఎగుమతి మార్కెట్. ముఖ్యంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), సౌదీ అరేబియా, ఇజ్రాయెల్ దేశాలు దేశీ ఎగుమతులకు కీలకం. భారత్ మొత్తం ఎగుమతుల్లో 17 శాతం (62 బిలియన్ డాలర్లు) వాటా పశ్చిమాసియాదే. ఇందులో ముఖ్యంగా బాస్మతి బియ్యం, చక్కెర, చేపలు, రొయ్యల వంటి సముద్ర ఉత్పత్తులు, రత్నాభరణాలు, టెక్స్‌టైల్, ఫార్మా ఉత్పత్తులతోపాటు ఐటీ సేవల ఎగుమతుల పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. డిమాండ్ తగ్గడం ఒకెత్తయితే హర్మూజ్ జలసంధి గుండా రవాణా స్తంభించడం కంపెనీలను మరింత దెబ్బతీసే అంశం. ఎగుమతులకు అంతరాయంతో 30కి పైగా లిస్టెడ్ కంపెనీలపై ప్రభావం పడుతుందని మార్కెట్ వర్గాలు లెక్కలేస్తున్నాయి.

క్రూడ్ దెబ్బకు తోడు, రూపాయి పతనం.. దిగుమతుల భారం... ఎగుమతులకు గండితో మన జీడీపీ వృద్ధిపై తీవ్ర ప్రభావం పడటం ఖాయంగా కనిపిస్తోంది. యుద్ధం ఎక్కువ రోజులు కొనసాగితే సరఫరా వ్యవస్థలు చిన్నాభిన్నం కావడంతో ప్రపంచ స్టాక్ మార్కెట్లు విలవిల్లాడతాయి. ఇప్పటికే తిరోగమనం బాట పట్టిన విదేశీ ఇన్వెస్టర్లు మరింత అమ్మకాలకు తెగబడే అవకాశం ఉంది. నిఫ్టీ ఆల్‌టైమ్ గరిష్ఠం (26,373 పాయింట్లు) నుంచి తాజాగా (24,603 పాయింట్లు) 7 శాతం మేర పడింది. ఎకానమీపై గల్ఫ్ వార్ దెబ్బకు మన మార్కెట్లలో ఆటుపోట్లు తప్పవని, మరింత దిగజారే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### భారత్‌కు డబుల్ షాక్...

భారత్ ముడిచమురు అవసరాల్లో 85 శాతం (రోజుకు దాదాపు 4.2 మిలియన్ బ్యారెల్స్) దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో ప్రస్తుతం దాదాపు సగం హర్మూజ్ జలసంధి ద్వారానే మనకు చేరుతోంది. ఇప్పుడు గల్ఫ్‌లో యుద్ధం దెబ్బకు క్రూడ్ రేట్లు ఎగబాకుతుండటంతో దిగుమతుల బిల్లు తడిసిమోపెడయ్యే పరిస్థితి. వార్ ఎక్కువ రోజులు సాగి.. క్రూడ్ రేట్లు 100 డాలర్ల పైకి చేరితే.. పెట్రోలు, డీజిల్ ధరలు కూడా భగ్గుమంటాయి. దీంతో ద్రవ్యోల్బణానికి రెక్కలొచ్చి ప్రజల జేబుకు చిల్లుపడుతుంది. మరోపక్క, డాలరుతో రూపాయి మారకం విలువ 91.5కు పడిపోవడం కూడా ఎకానమీకి ముచ్చెమటలు పట్టిస్తోంది. రూపాయి పతనంతో చమురు దిగుమతులు మరింత భారంగా మారతాయి. దీనివల్ల రూపాయి విలువ మరింత పడిపోయేందుకు దారితీయొచ్చని ఇంధన రీసెర్చ్ సంస్థ రిస్టాడ్ ఎనర్జీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పంకజ్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. బ్యారెల్ క్రూడ్ ధర ప్రతి 10 డాలర్ల పెరుగుదలకు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) మేర దిగజారుతుందని మోర్గాన్ స్టాన్లీ హెచ్చరించింది. ఇక అమెరికా ఒత్తిడితో రష్యా నుంచి భారత్ చమురు సరఫరా దాదాపు నిలిపివేసింది. భారత్‌కు రావాల్సిన రోజుకు 1.8 మిలియన్ బ్యారెల్స్ చౌక రష్యా క్రూడ్ ఇప్పుడు చైనాకు తరలిపోతోంది. 10--15 డాలర్ల డిస్కౌంట్ ధరకు లభించే రష్యా క్రూడ్‌ను కాదనుకోవడం.. ధరలు భగ్గుమనడం భారత్ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### ఎయిర్‌లైన్స్ లబోదిబో...

భారత్ నుంచి పశ్చిమ దేశాలకు రాకపోకల్లో దుబాయ్ కీలకమైన ట్రాన్సిట్ హబ్‌గా నిలుస్తోంది. యుద్ధంతో గల్ఫ్ మొత్తం వార్ జోన్‌గా మారడం, గగనతలాలను మూసేయడంతో భారతీయ విమానయాన సంస్థలు లబోదిబోమంటున్నాయి. ఎయిర్‌పోర్టుల మూసివేతతో యూరప్, యూకేలకు వెళ్లే పలు విమానాలు రద్దుకావడం, మరికొన్ని వేరే రూట్లకు మళ్లించడం వల్ల ప్రయాణికులకు తిప్పలతోపాటు ఇండిగో, ఎయిరిండియాల వంటి ముఖ్యమైన ఎయిర్‌లైన్స్ ఖర్చులు భారీగా ఎగబాకనున్నాయి. చమురు రేట్ల పెరుగుదల ప్రభావం (ఏటీఎఫ్) కూడా కంపెనీలకు కునుకులేకుండా చేస్తోంది. భారతీయ, అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్‌కు వారానికి రూ.875 కోట్ల మేర నష్టం వాటిల్లవచ్చని మారి?టన్ కన్సలి?టంగ్‌కు చెందిన మార్క్ డి.మారి?టన్ పేర్కొన్నారు. యుద్ధానికి ఇప్పట్లో తెరపడే సూచనలు కనిపించకపోవడం.. గల్ఫ్ దేశాల విషయంలో సెంటిమెంట్ దెబ్బతినడంతో ట్రావెల్ కంపెనీలు కూడా భారీగా నష్టపోతాయనేది పర్యాటక రంగ నిపుణుల మాట.

## చరిత్ర పునరావృతమవుతుందా.. లేక..!



టీ20 ప్రపంచకప్ 2026 రెండో సెమీఫైనల్లో భారత్-ఇంగ్లండ్ అమీతుమీకి సిద్ధంగా ఉన్నాయి. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఈ హోరాహోరీ సమరం జరగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు ముందు ఓ ఆసక్తికర అంశం సోషల్‌మీడియాలో హైలైట్ అవుతుంది. గత మూడు టీ20 ప్రపంచకప్ ఎడిషన్లలో భారత్-ఇంగ్లండ్ సెమీఫైనల్లోనే ఎదురెదురుపడ్డాయి. 2022 ఎడిషన్‌లో ఇంగ్లండ్ భారత్‌ను ఓడించి ఫైనల్‌కు చేరడమే కాకుండా, రెండోసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. 2024 ఎడిషన్‌లో భారత్ ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరడమే కాకుండా రెండోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. 2026 ఎడిషన్‌లోనూ ఇరు జట్లు సెమీస్‌లో ఎదురెదురుపడటంతో, సెంటిమెంట్ ప్రకారం ఈ మ్యాచ్ విజేత టైటిల్ కూడా ఎగరేసుకుపోతుందని చర్చ నడుస్తుంది. అయితే ఈ సెంటిమెంట్ రిపీటైతే భారత్‌కు ప్రతికూల ఫలితం వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఎందుకుంటే, గత రెండు ఎడిషన్లలో గెలుపు చేతులు మారింది. 2022 ఎడిషన్‌లో ఇంగ్లండ్ భారత్‌ను ఓడిస్తే.. 2024 ఎడిషన్‌లో భారత్ ఇంగ్లండ్‌ను ఓడించింది. ఈ లెక్కన రొటేషన్ పద్ధతిలో ఈసారి ఇంగ్లండ్ గెలుస్తుందని సెంటిమెంట్లు ఫాలో అయ్యే వారు విశ్వసిస్తున్నారు. అయితే క్రికెట్ లాంటి క్రీడల్లో సెంటిమెంట్లకు విశ్వసనీయత లేదని గతంలో చాలా సందర్భాల్లో రుజువైంది. కాబట్టి ఆ రోజు ఏ జట్టు అత్యుత్తమంగా రాణిస్తుందో ఆ జట్టుకే విజయం దక్కే అవకాశాలు అధికంగా ఉంటాయి. అలాగనీ సెంటిమెంట్లను తీసి వేయడానికి కూడా వీల్లేదు. కొన్ని సందర్భాల్లో అవి కూడా వర్కౌటవుతాయి. సెంటిమెంట్ల విషయాన్ని పక్కన పెడితే.. ప్రస్తుత ఎడిషన్‌లో భారత్, ఇంగ్లండ్ జట్లు పటిష్టంగా ఉన్నాయి. లోతుగా పరిశీలిస్తే..ఇంగ్లండ్ కంటే టీమిండియానే క్రాస మెరుగ్గా ఉంది. ఈసారి హాట్ ఫేవరెట్ కూడా ఇండియానే. అలాగనీ ఇంగ్లండ్‌ను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. వారిదైన రోజున వారు అద్భుతాలు చేస్తారు. ప్రస్తుతం వారి జట్టు బ్యాటింగ్ టాపార్డర్ కాస్త బలహీనంగా ఉంది. ఓపెనర్లు సాల్ట్, బట్లర్ సహా జేకబ్ బేతెల్ తరుచూ విఫలమవుతున్నారు. కెప్టెన్ హ్యారీ బ్రూక్, మిడిలార్డర్ బ్యాటర్ల సాయంతోనే ఆ జట్టు ఈ ఎడిషన్‌లో విజయాలు సాధించింది. బ్యాటింగ్‌తో పోలిస్తే.. ఆ జట్టు బౌలింగ్ విభాగంలో కాస్త మెరుగ్గా ఉంది. అయితే ఈ రెండు విభాగాల్లో ఇంగ్లండ్ కంటే భారత్ ఇంకాస్త మెరుగ్గా ఉంది. ఫీల్డింగ్ మినహా భారత్ అన్ని విషయాల్లో ఇంగ్లండ్‌పై పైచేయి సాధించే అవకాశం ఉంది. సెమీస్‌కు ముందు టీమిండియాను ఫీల్డింగ్ విషయం చాలా కలవరపెడుతుంది. తాజాగా విండీస్‌తో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో భారత ఫీల్డర్లు ఏకంగా 3 క్యాచ్‌లు నేలపాలు చేశారు. సూపర్-8కి చేరిన జట్లలో అత్యంత చెత్త ఫీల్డింగ్ ప్రదర్శన టీమిండియాదే. ఫీల్డింగ్ మినహా మిగతా అన్ని విభాగాల్లో భారత్‌దే పైచేయిగా ఉంది. మ్యాచ్‌కు ముందు ప్రదర్శనలు ఎలా ఉన్నా, ఆ రోజు మ్యాచ్‌లో ఎవరు రాణిస్తే వారికే అంతిమ విజయం దక్కుతుంది.

# సామ్సన్ ఆట... సెమీస్ బాట...

- టి20 వరల్డ్‌కప్ సెమీఫైనల్లో భారత్
- వెస్టిండీస్‌పై 5 వికెట్లతో ఘన విజయం
- సామ్సన్ 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్
- గురువారం ముంబైలో ఇంగ్లండ్‌తో సెమీస్ పోరు

సెమీస్ చేరాలంటే వెస్టిండీస్‌పై తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ విజయలక్ష్యం 196 పరుగులు... పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నా... ఆరంభం చూస్తే కాస్త సందేహం. హిట్టర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ తొందరగా వెనుదిరగ్గా, సూర్యకుమార్ కూడా ప్రభావం చూపించలేదు. కానీ ఒకే ఒక్కడు నిలబడ్డాడు. చాలా కాలంగా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడని సంజు సామ్సన్ అసలు సమయంలో సత్తా చాటాడు. ప్రత్యర్థి బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ ఎక్కడా తడబాటు లేకుండా ఈడెన్ గార్డెన్స్‌లో జట్టును గెలుపుతీరం చేర్చాడు. అంతకు ముందు విండీస్ మరింత పెద్ద స్కోరు చేయకుండా నిలువరించడంలో మన బౌలర్లు సఫలమయ్యారు. తాజా ఫలితంతో 2024 తరహాలోనే ఈసారి కూడా రెండో సెమీఫైనల్లోనే ఇంగ్లండ్‌ను ఎదుర్కొనేందుకు టీమిండియా సిద్ధమైంది. మరో రెండు నాకౌట్ పంచ్‌లతో భారత్ చరిత్ర సృష్టించడమే మిగిలింది.

కోల్‌కతా: డిఫెండింగ్ చాంపియన్ భారత్ టి20 ప్రపంచకప్‌లో ఆరోసారి సెమీఫైనల్లోకి ప్రవేశించింది. వెస్టిండీస్‌తో చివరి 'సూపర్--8' మ్యాచ్‌లో కాస్త పోటీ ఎదురైనట్లు కనిపించినా, చివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందంజ వేసింది. ఆదివారం జరిగిన పోరులో భారత్ 5 వికెట్ల తేడాతో విండీస్‌ను ఓడించింది. టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్ (25 బంతుల్లో 40; 5 ఫోర్లు, 1 సిక్స్), జేసన్ హోల్డర్ (22 బంతుల్లో 37 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్సులు), రావ్‌మన్ పావెల్ (19 బంతుల్లో 34 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్సులు), షై హోప్ (33 బంతుల్లో 32; 3 ఫోర్లు, 1 సిక్స్) భారీ స్కోరులో తలా ఓ చేయి వేశారు. బుమ్రాకు 2 వికెట్లు దక్కాయి. అనంతరం భారత్ 19.2 ఓవర్లలో 5 వికెట్లకు 199 పరుగులు చేసి విజయాన్నందుకుంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సంజు సామ్సన్ (50 బంతుల్లో 97 నాటౌట్; 12 ఫోర్లు, 4 సిక్సులు) ఒంటి చేత్తో ఛేదనను సులువుగా మార్చేశాడు. గురువారం వాంఖడే మైదానంలో జరిగే రెండో సెమీఫైనల్లో ఇంగ్లండ్‌తో భారత్ తలపడుతుంది.

### సమష్టి ప్రదర్శన...

తొలిసారి అంతర్జాతీయ టి20ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఛేజ్ మెరుగ్గానే ఆడినా... మరో ఎండ్‌లో కెపట?టన్ హోప్ నెమ్మదైన ఇన్నింగ్స్ వెస్టిండీస్‌కు నష్టాన్ని కలిగించింది. వరుణ్ ఏమరుపాటుగా ఉండడంతో వ్యక్తిగత స్కోరు '1' వద్ద రనౌట్ కాకుండా తప్పించుకున్న ఛేజ్... 14 పరుగుల వద్ద అభిషేక్ సునాయాస క్యాచ్ వదిలేయడంతో బతికిపోయాడు. పవర్‌ప్లేలో విండీస్ 45 పరుగులు చేయగలిగింది. వరుణ్ తన తొలి ఓవర్లోనే హోప్‌ను బౌల్డ్ చేయడంతో తొలి వికెట్ భాగస్వామ్యానికి తెర పడింది. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లంతా క్రీజ్‌లో ఉన్నంతసేపు దూకుడు కనబర్చడంతో జట్టు మెరుగైన స్కోరు సాధించగలిగింది. వరుణ్ ఓవర్లో సిక్స్ ఫోర్ కొట్టిన హెట్‌మైర్‌తో పాటు ఛేజ్‌ను బుమ్రా ఒకే ఓవర్లో వెనక్కి పంపాడు. '1' వద్ద తిలక్ క్యాచ్ వదిలేయడంతో రూథర్‌ఫర్డ్ (14) కొన్ని పరుగులు జోడించగలిగాడు. 15 ఓవర్లలో జట్టు స్కోరు 125/4 వద్ద నిలిచింది. ఆఖరి 5 ఓవర్లలో విండీస్ 70 పరుగులు రాబట్టింది. 16వ ఓవర్ వేసిన అర్ష్ దీప్24 పరుగులు ఇచి?చనా... తన తర్వాతి ఓవర్లో అతను 6 పరుగులే ఇచ్చాడు. బుమ్రా 2 ఓవర్లలో విండీస్ 26 పరుగులు స్కోరు చేయగలిగింది. పావెల్, హోల్డర్ ఐదో వికెట్‌కు 35 బంతుల్లో అభేద్యంగా 76 పరుగులు జోడించారు.

### రాణించిన తిలక్...

ఛేదనలో భారత్‌కు మరోసారి సరైన ఆరంభం లభించలేదు. తడబడుతూనే ఆడిన అభిషేక్ శర్మ (10)తో పాటు ఇషాన్ కిషన్ (10) కూడా ఎక్కువసేపు నిలవలేదు. అయితే సామ్సన్ పదునైన బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను నడిపించడంతో భారత్‌కు ఇబ్బంది ఎదురు కాలేదు. ముందుగా సూర్యకుమార్ (18) కొద్దిసేపు సామ్సన్‌కు సహకరించగా, ఆ తర్వాత తిలక్ వర్మ (15 బంతుల్లో 27; 4 ఫోర్లు, 1 సిక్స్) కూడా అండగా నిలిచాడు. జోసెఫ్ ఓవర్లలో వరుసగా మూడు ఫోర్లతో ఆకట్టుకున్న తిలక్ అవుటైన తర్వాత హార్దిక్ పాండ్యా (17) మరికొన్ని పరుగులు జోడించాడు. చివర్లో శివమ్ దూబే (8 నాటౌట్)తో కలిసి సామ్సన్ మ్యాచ్ ముగించాడు. 97 టి20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఛేదనలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా సామ్సన్ నిలిచాడు. గతంలో కోహ్లి రెండుసార్లు 82 నాటౌట్ (ఆస్ట్రేలియా, పాక్‌లపై)గా నిలిచాడు.

### స్కోరు వివరాలు

వెస్టిండీస్ ఇన్నింగ్స్: హోప్ (బి) వరుణ్ 32; ఛేజ్ (సి) సూర్యకుమార్ (బి) బుమ్రా 40; హెట్‌మైర్ (సి) సామ్సన్ (బి) బుమ్రా 27; రూథర్‌ఫర్డ్ (సి) సామ్సన్ (బి) పాండ్యా 14; పావెల్ (నాటౌట్) 34; హోల్డర్ (నాటౌట్) 37; ఎక్స్‌ట్రాలు 11; మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 195. వికెట్ల పతనం: 1-68, 2-102, 3-103, 4-119. బౌలింగ్: అర్ష్ దీప్4-0-43-0, పాండ్యా 4-0-40-1, అక్షర్ 4-0-35-0, బుమ్రా 4-0-36-2, వరుణ్ 4-0-40-1.

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) హెట్‌మైర్ (బి) హొసీన్ 10; సామ్సన్ (నాటౌట్) 97; ఇషాన్ కిషన్ (సి) హెట్‌మైర్ (బి) హోల్డర్ 10; సూర్యకుమార్ (సి) రూథర్‌ఫర్డ్ (బి) జోసెఫ్ 18; తిలక్ (సి) హెట్‌మైర్ (బి) హోల్డర్ 27; పాండ్యా (సి) హోల్డర్ (బి) జోసెఫ్ 17; దూబే (నాటౌట్) 8; ఎక్స్‌ట్రాలు 12; మొత్తం (19.2 ఓవర్లలో 5 వికెట్లకు) 199. వికెట్ల పతనం: 1-29, 2-41, 3-99, 4-141, 5-179. బౌలింగ్: హొసీన్ 2-0-22-1, ఫోర్డ్ 3-0-22-0, హోల్డర్ 4-0-38-2, మోతీ 2-0-18-0, షెఫర్డ్ 2.2-0-34-0, జోసెఫ్ 4-0-42-2, ఛేజ్ 2-0-18-0.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620